## పరిచయం

# యేసు కృప మినిస్ట్రీస్ సంగీత పరిచర్య

మహోన్నతుడును, మహా ఘనుడును, మన రక్షకుడైన యేసు క్రీస్తు నామములో విశ్వాసులందరికీ యేసు కృప మినిస్ట్రీస్ తరుపున నా హృదయపూర్వక వందనములు తెలిజేయుచున్నాను.

క్రీస్తు నందు ప్రియులారా! నన్ను పిలిచిన నా ప్రభువు పాదముల చెంత నేను ప్రార్థించుచుండగా పరిశుద్ధాత్మ దేవుడు నన్ను ఆవరించి నా జీవిత అనుభవాలను గుర్తు చేసినప్పుడు మహోన్నతమైన ఆయన శక్తిని గూర్చియు నాకు చూపిన ఆయన కృపను గూర్చియు కీర్తించి పాడుకొనుటకు నన్ను ప్రేరేపించి ఈ మధుర గీతములు వ్రాయించెను. **"అప్పుడు తనకు స్తోత్రరూపమగు క్రొత్త గీతమును మన దేవుడు నానోట ఉంచెను. అనేకులు దాని విని భయభక్తులు కలిగి యెహోవా యందు నమ్మిక యుంచెదరు." -కీర్తన 40:3.** ఈ పాటలు సర్వజనుల ఆధ్యాత్మిక ఎదుగుదలకు కృంగిన వారిని బలపరచుటకును అంత మాత్రమే గాక పాపికి రక్షణ, రోగికి స్వస్థత, విశ్వాసికి నిరీక్షణ కలుగజేయుటకును క్రైస్తవ సంఘములను ఉజ్జీవింపజేయుటకును అధముడనైన నా చేత పరిశుద్ధాత్ముడు వ్రాయించెను.

ఇందులో పొందుపరచిన పాటలు పుస్తక రూపముగాను ఆడియో, వీడియో మరియు డి.వి.డిలు మరియు పెన్‌డ్రైవ్, మెమోరి కార్డ్స్ రూపముగాను మీకు ప్రేమతో అందజేయుచున్నాము.

ఈ మధురగీతములు పాడుకొనుట ద్వారా మీరు మీ జీవితములోను, కుటుంబములోను, సంఘములోను ఆశీర్వాదకరముగా ఉందురు గాక! ఆమేన్!!

ప్రభువు సేవలో...
మీ సహోదరుడు
**బ్రదర్ అందనం సుధాకర్**

# యేసు కృప సంఘ పరిచర్య వివరములు

★ ప్రతి రోజు ఉ.. 5 గం.లకు స్తుతి ప్రార్థన జరుగును.

★ ప్రతి గురువారము ఉ.. 10 గం.లకు స్వస్థత కూటము జరుగును.

★ ప్రతి శుక్రవారము ఉ.. 11 గం.లకు స్త్రీల ప్రార్థన కూటము జరుగును.

★ ప్రతి శనివారము సా.. 6-30 ని.లకు యూత్ ప్రేయర్ మీటింగ్ జరుగును.

★ ప్రతి నెల రెండవ శుక్రవారము ఉపవాస విజ్ఞాపన ప్రార్థన జరుగును.

అనంతరం దైవజనులు బాప్తీస్మము ఇచ్చెదరు.

★ ప్రతి నెల మొదటి సోమవారము ఉ..10 గం.లకు సేవకుల సదస్సు జరుగును.

★ ప్రతి ఆదివారము నంద్యాలలోని యేసు కృప ప్రార్థనా మందిరము

ఉదయం 7 గం.లకు సండే స్కూల్ జరుగును.

ఉదయం 5:30 గం.ల నుండి మొదటి ఆరాధన జరుగును.

ఉదయం 10:00 గం.ల నుండి రెండవ ఆరాధన జరుగును.

సాయంత్రం 6:30 గం.ల నుండి మూడవ ఆరాధన జరుగును.

**వివరములకు సంప్రదించండి :**

**ఫోన్ : 9866989153,**

**9032033153,**

**9949221601.**

# అకారాదిపట్టిక


| పాట పేరు | పాటనెం. | పాట పేరు | పాటనెం. |
|---|---|---|---|
| **అ** | | | |
| అనుకూల సమయములో | 1 | ఎంత జాలియేసయ్యా | 100 |
| అతి శ్రేష్టుడు | 68 | ఎన్నాళ్ళు ఈ కన్నీళ్లని | 152 |
| అది కల్వరి పురము | 187 | ఎడబాయదు యేసయ్యా | 170 |
| అద్వితీయుడు | 73 | ఎందుకయ్యా నీకు | 171 |
| అపారమైన నీ కృప | 165 | ఎందుకో ఎందుకో నాపై | 127 |
| అనుదినం నీ కృప | 108 | ఎన్నిస్తోత్రాలు | 137 |
| అనురాగమే యేసయ్యా | 123 | ఎవరున్నారు | 160 |
| అభిషేకించును నాదేవుడు | 202 | ఎవరేమి అనుకున్నా | 52 |
| అర్పించితిన్ | 82 | ఎక్కడున్నావు సోదరా | 16 |
| అల్పకాల భోగములన్ | 148 | ఎనలేని ప్రేమ | 27 |
| **ఆ** | | ఎదురు గాలికి నా నావా | 182 |
| ఆధారమా | 5 | ఎందుకో నీకు | 186 |
| ఆదరణ కర్త | 193 | **ఏ** | |
| ఆశ్రయమా | 26 | ఏ గీతం నే పాడనూ దేవా | 7 |
| ఆశ్రయుడా | 134 | ఏడవకూ | 112 |
| ఆశ్చర్యకరుడా... | 196 | ఏ పాపమెరుగని | 69 |
| **ఇ** | | ఏమని పాడెదను | 106 |
| ఇదియే సమయం | 156 | ఏనాటి సంకల్పమో | 131 |
| ఇంతమంచి జీవితం | 141 | ఏగాలి తాకి రాలిపోవునో | 132 |
| ఇశ్రాయేలు దేవుడు | 169 | ఏలనయ్యా యేసయ్యా | 122 |
| **ఈ** | | ఏమికోరి కన్నావయా | 50 |
| ఈ నిరీక్షణ | 6 | ఏమిటో నీ దివ్య సంకల్పం | 74 |
| **ఉ** | | ఏమివ్వగలనయ్యా | 13 |
| ఉన్నవాడవు యేసయ్యా | 44 | ఏ స్థితిలోనైనా | 19 |
| ఉన్నావులే యేసయ్యా | 153 | **ఒ** | |
| **ఎ** | | ఒక దినము నీ సన్నిధిలో | 183 |

### ఓ

ఓ క్రైస్తవ సంఘమా 87
ఓదార్చెనే నీ కృప నన్ను 166

### క

కలువరి గిరిలో 189
కాచెనే నీ కృప 116
కలవర పడకుము 120
కన్నీళ్ళు ఏలనమ్మా 60
కీర్తనీయుడా 39
కుమ్మరించుఆత్మాభిషేకము 188
కృంగిపోనివ్వదు 36
కృతజ్ఞతా స్తుతులు 105
కృపామృతుడు 49
కృపామయుడా 59
కృపలేనిదే బ్రతుకలేను 64
కృప వెంబడి కృపను 157
కృపతో 66
కృప చాలును 200
కృప సింహాసనాసీనుడా 70
క్రీస్తు ప్రేమ 61
కోరుకున్నాడు 34
కొండలలో - కోనలలో 180

### గ

గడచిన కాలమంత 14
గతకాలమంతా 80
గతమును తలంచకు 40

### జ

జీవనదాత 62

### త

తీరెను నా ఆశలన్నీ 145
తీరి పోదయ్యా 115
తేజోమయుడు 33

### ద

దీపానికి నూనె 76
దాచవా యేసయ్యా 175
ధ్యానించెదా 53
దీర్ఘశాంతుడు 57

### న

నను పిలిచిన నీ స్వరము 184
నను నీవలె మార్చినది 37
నా కాపరి మంచి 159
నా కాపరి యేసయ్యా 167
నా గుండె నాలో 83
నా ఘోర పాపానికై 163
నా జ్ఞాపకాలలో 85
నా చేయి విడువకు 54
నా జీవిత నావలో 143
నా జీవితమంతా 110
నా దాగుచోటు నీవే 31
నా బ్రతుకు దినము 144
నా ప్రాణమా నా ప్రాణమా 104
నా ప్రాణమా నాలో నీవు 45
నా ప్రియ యేసయ్యా 138
నా మట్టుకైతే 93
నా యేసు రాజా 91
నాలో నిన్ను.... 135
నా హృదయం... 98
నా స్తుతి సింహాసనం 97
నా సహాయకుడు 41

నీ ఆశ భంగము కానేరదు 8
నీ ఆశ్చర్య కార్యములన్ 25
నీ నామమెంతో మధురం 146
నీతిసూర్యుడా 42
నీ పాద సన్నిధిలో 56
నీవే నా ఆశ్రయము 35
నీ సాక్షిగా బ్రతకాలని 51
నీ సాక్షిగా 67
నీవే నా జీవిత రథసారథి 161
నీవే లేకపోతే 72
నీవే నాకు ఆధారం 75
నిత్యుడవగు తండ్రి 77
నీవలె నన్ను ప్రేమించువారు 84
నీ రూపం 88
నీ జీవితం ఎలా 92
నీవే యేసు నీవే 94
నూతన యెరూషలేమ్ 95
నీదు కృపా 111
నేను మరచి పోయినా 117
నిన్నే కొనియాడనా 125
నేనెట్లు నిన్ను 126
నీ చేతి నీడలో 128
నా ప్రభువా నా ప్రభువా 190
నీవాడనే యేసయ్యా 191
నా ప్రభువా యేసయ్యా 192
నా శరీరం నా ఆత్మ నీకే 203
నా పూర్ణ హృదయముతో 195
నన్ను నింపుమయా 197
నన్ను నీవలె మార్చితివి 199
నీ ప్రేమనుండి 130
నీ కృపలో నిరతము 32
నిన్నే స్తుతియించెదన్ 29
నీతోనే నా పయనము 21
నీ సన్నిధిలో నేను 24
నీ ఊట చోటున 181
నన్ను నీలో బ్రతుకనీ 158
నీవు నాతో ఉన్నావయ్యా 12
నీ స్వరము వినిపించు దేవా 10

ప

పొందితి దేవా 2
పరలోకమందున్న 47
పరమును విడిచి 30
పరమ వైద్యుడా 78
పరమ కుమ్మరి 102
పడనీయకు 114
పరికించుమా నీవు 140
పరిశుద్ధుడా నా యేసయ్యా 9
పరిశుద్ధ రక్తముతో 58
ప్రభువా నా ఆరాధ్య... 155

భ

భూలోకమా ఆకాశమా 198

మ

మరువలేను యేసయ్యా 149
మహిమ ఘనత ప్రభావ... 164
మానవా ఎక్కడికో 172
మరుచునా ఎన్నడైన 179
మానవా బ్రతుకు నీది 55
మనసా యెహోవ మీదనే 46

# మధురగీతములు


మనసా యేసుని మరణం 43
మహాఘనుడు 89
మహోన్నతుడు 113
మరచిపోకురా ఓరన్నా 28
మరణించితివా 20
మారిపోయెనే 23

**య**

యేసయ్యా ఆ.. ఆ.. 194
యేసయ్యా నా మంచి 96
యేసయ్యా నీ కృపతో 101
యేసయ్యా నా జీవితం 139
యేసయ్యా నీతోనే 71
యేసయ్యా నీ ప్రేమలో 136
యేసు రక్తములో 107
యేసురాజు నిన్ను పిలిచెను 11
యెహోవా మహాబలమా 119
యెహోవా నా స్వాస్థ్యమా 18
యేసయ్యా నీవు నాతో 142
యేసయ్యా నీకృప బాహు 147
యేసయ్యా తోడుండగా 168
యేసయ్యా నీ కృపలన్ 173
యేసయ్యా నీ ప్రేమ 154
యేసయ్యా ఓ యేసయ్యా 176
యేసు నీ కృప 177
యేసుకృప ఎంతో మధు 204
యేసయ్యా నా ప్రాణ నా 201
యెహోవాను స్తుతి 162
యేసయ్యా నాజీవితనావకు 185
యెహోవా నా కాపరి 151

**వ**

విడిపించిన నా దేవుడు 90
విధిరాత కాదిది 124
వేకువనే 109
వేనోళ్ల స్తుతియించినా 133
వెలుగైన యేసయ్యా 65

**శ**

శాశ్వతమైన నీ ప్రేమతో 118
శిల్పకారుడా 86

**ష**

షారోను పూవై 3
షాలేము రాజా 150

**స**

సోత్రము చెల్లింతునయ్యా 178
స్తుతియించుమా 174
సంఘమనే నీ తోటలో 48
సమర్ధవంతుడు 81
సర్వాధికారి 121
సర్వసంపన్నుడు 129
సాగిపోయెదా 103
సాగుచున్నది నా ఓడ 38
స్తుతులందుకో యేసయ్యా 63
స్తుతి యాగము 79
స్తుతియించినా 99
స్తుతియు నీకే ప్రభూ 15
సాత్వికుడు 17
స్తుతి గీతమా 22
స్తుతిలేని నాదు బ్రతుకు 4

# 1. నా రక్షకుడు

23 vol

ప. అనుకూల సమయములో - నా మొర ఆలకించితివి
ప్రతికూల సమయములో - నా ప్రక్కలో నిలిచితివి
యేసయ్యా నా రక్షకుడా
నా అక్కరలన్నీ తీర్చుచున్నావయ్యా

1. ఏ వేళ ప్రార్థించినా - ఏ చోట మొరపెట్టినా
సమయముకాని సమయములో-నా మొర ఆలకించితివి
నీ కృపను నీ దయను
మానక నాయెడ చూపుచున్న యేసయ్యా
॥అనుకూల॥

2. పగిలిన హృదయముతో - కృంగిన మనస్సుతో
ప్రార్థించుటకు శక్తిలేక - నీ పాదములపై పడితినయ్యా
నీ కరుణ నీ జాలి
మానక నాయెడ చూపుచున్న ప్రాణేశ్వర
॥అనుకూల॥

3. చెరసాల సంకెళ్లలో - పాడి ప్రార్థించగా
మధ్యరాత్రి సమయములో - అద్భుతము చేసితివయ్యా
నీ రక్షణ నీ విడుదల
తక్షణమే జరిగించిన నా రక్షకుడా
॥అనుకూల॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 2. పొందితి దేవా

23 vol

ప. పొందితి దేవా - నీ దివ్య ప్రేమను
మోడుబారిన జీవితాన
ఫలభరితమైతిని
నీ రక్తధారలతోనే

1. చేజారిన వేళలో మారలేదే
నీ ప్రేమ నాపైన
శాశ్వత ప్రేమతో నను చేరదీసి
ఉన్నత కృపలో నను నిలిపితివే ॥పొందితి॥

2. పాపుల సంఖ్యలో చేరిన నాకై
పరిశుద్ధుడవు బలియైనావే
పరిశుద్ధులలో నను చేర్చితివే
నిత్యత్వముకై నను దాచితివే ॥పొందితి॥

3. మరణపు అంచున నిలిచిన నాకై
మరణించితివే సిలువపైన
జీవమునిచ్చి బ్రతికించితివే
జీవదాతా వందనం ॥పొందితి॥

రచన, స్వరపద కల్పన:
**సిస్టర్ అందనం మేరీ సామ్య**

# 3. షారోను పూవై

23 vol

ప. షారోను పూవై విరబూయుమా
సంతోష గీతం పాడుమా
శ్రీయేసు ప్రేమ నీలో నింప
నీకేమి కొదువింక నా హృదయమా

1. బీటలుబారిన బీడుభూమిని
పాపపు ముళ్లున్న పాడు భూమిని
దున్నేవాడు నాటేవాడు
మిన్ననుండి దిగి వచ్చాడులే ॥షారోను॥

2. ప్రభురక్తము మందుగా ఇచ్చాడు
మాన్పించాడు నీ గాయాలను
నీ కన్నీటి ధారలు తుడిచే
నీలోన యేసు ఉన్నాడులే ॥షారోను॥

3. సువార్త సత్యము చాటించు నిత్యము
సౌభాగ్య జీవిత సంతోషము
నీ శోకము తీర్చిన శ్రీయేసుని
దిశదిశల ప్రకటించు దైవాత్మతో
॥షారోను॥

# 4. స్తుతిలేని నాదు బ్రతుకు

23 vol

ప. స్తుతిలేని నాదు బ్రతుకు శూన్యమే దేవా
మృతులెవ్వరు నిను స్తుతియింపలేరయ్యా
స్తుతియించుచున్నాను నేడు సజీవుడనై
నా స్తుతి స్తోత్రములు నీకే నా యేసు రాజా

1. అబ్రాహాము స్తుతియింపగనే - ఆనందం నిచ్చిన దేవా
హన్నమ్మ స్తుతియింపగనే - కన్నీరు తుడిచిన దేవా
నా స్తుతి స్తోత్రములు - నీకే నా యేసురాజా
నా స్తుతుల సింహాసనము - నీకే నా క్రీస్తు రాజా
॥స్తుతి॥

2. ఇశ్రాయేలు స్తుతియింపగనే - యెరికోగోడ కూల్చిన దేవా
దావీదు స్తుతియింపగనే - సింహాసనమిచ్చిన దేవా
నా స్తుతి స్తోత్రములు - నీకే నా యేసురాజా
నా స్తుతులసింహాసనము - నీకే నా క్రీస్తు రాజా
॥స్తుతి॥

3. జక్కయ్య స్తుతియింపగనే - రక్షణను ఇచ్చిన దేవా
కుష్ఠురోగి స్తుతియింపగనే - స్వస్థతను ఇచ్చిన దేవా
నా స్తుతిస్తోత్రములు - నీకే నా యేసురాజా
నా స్తుతుల సింహాసనము - నీకే నా క్రీస్తు రాజా
॥స్తుతి॥

రచన, స్వరపద కల్పన:

**బ్రదర్ అందనం సుధాకర్**

# 5. ఆధారమా

23 vol

ప. ఆధారమా నా ఆశ్రయమా నీవే నా యేసయ్యా
నను ఎన్నడూ విడనాడని బంధమా నీవే నా యేసయ్యా
ఆరాధనా నీకే - స్తుతి ఆరాధనా నీకే

1. ఏ దిక్కుతోచని పరిస్థితిలోన
సహాయము లేని సమయమున
విశ్వాసముతో పిలిచిన క్షణమే - నా ఎదురే నిలిచావు
నాకు తోడై నీవుండి - ధైర్యముతో నన్ను నింపావు
॥ఆధారమా॥

2. భరించలేని శ్రమలెదురైనా
నా బ్రతుకే భారమై పోయినా
సొమ్మసిల్లిన హృదయముతో - నీ సిలువను చేరితిని
నీ వాక్కుతో ధైర్యపరచి - నెమ్మదితో నన్ను నింపావు
॥ఆధారమా॥

3. అడుగకమునుపే అక్కరలన్నియు
ఎరిగినవాడవు నా యేసయ్యా
ఊహించినవాటికన్నను అధికముగా చేయువాడవు
అద్భుతములెన్నో జరిగించావు - నీ సాక్షిగా నన్ను నిలిపావు
॥ఆధారమా॥

రచన, స్వరపద కల్పన:
**సిస్టర్ అందనం జెస్సీ వర్ధన్**

॥ఆధారమా॥

# 6. ఈ నిరీక్షణ

23 vol

ప. ఈ నిరీక్షణ సిగ్గుపరచదు
నీ ప్రార్థన వ్యర్థముకాదు
పిలిచినవాడు నమ్మదగిన దేవుడు
నీ కార్యములు నెరవేర్చును
సోదరా ప్రియ సోదరీ
దిగులు చెందకు - భయమొందకు

1. కోల్పోయిన వాటిగూర్చి విడిచిపెట్టుము
కలుగబోవు వాటికై ఎదురుచూడుము
వస్తాడు ఇస్తాడు - కరుణగల యేసయ్య నీ కోసమే
విడిచిపెట్టకు ఈ నిరీక్షణ
భయమొందకు ధైర్యముగుండు ॥ఈ నిరీక్షణ ॥

2. హృదయమంత వేదనతో నలిగిపోతున్నావా
సహాయము కొరకు ఎదురుచూస్తున్నావా
చూచుచున్న దేవుడు నీకై వచ్చాడు
తన చేతులు చాచినిన్ను పిలుచుచున్నాడు
విడిచిపెట్టకు ఈ నిరీక్షణ
భయమొందకు ధైర్యముగుండు ॥ఈ నిరీక్షణ ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం శాంతవర్ధన్**

# 7. ఏ గీతం నే పాడనూ దేవా

23 vol

ప. ఏ గీతం నే పాడనూ దేవా - ఏ రాగం సమకుర్చనూ
నీ ఉదయం మధురమైన క్రిస్మస్ వేళకై
మరియమ్మ కౌగిలిలో ఊయలకై ॥ఏగీతం॥

1. నరప్రేమతో రచియించినా సరిపోదు నీ గీతమూ
నరస్వరముతో ధ్యానించినా సరికాదు ఏ రాగము
పండు వెన్నెలవలె నిండు హృదయముతోను
పరలోపు సమూహముతో
పాడాలి నీ గీతమూ ॥ఏగీతం॥

2. వజ్రాలలో వుంచినా వర్ణించదు నీ గీతమూ
రత్నాలతో రచియించినా రమ్యము కూర్చదు రాగము
వేల దూతలతోను ఎగిసే రెక్కలతోను
వేడాలి నీ నామము పాడాలి నీ గీతము ॥ఏగీతం॥

3. పుష్పాలతో నింపినా శృతికాదు నీ గీతమూ
సూర్య చంద్రులు కూర్చిన సరికాదు ఏరాగమూ
ప్రభువు ప్రార్థనతోను పది ఆజ్ఞలతోను
కూర్చాలి క్రిస్మస్ రాగంపాడలి క్రిస్మస్ గీతం ॥ఏగీతం॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 8. నీ ఆశ భంగము కానేరదు

23 vol

ప. నీ ఆశ భంగము కానేరదు
నిరాశ చెందకు నా ప్రాణమా
నీ ప్రార్థనలన్నీ ఫలియించును
విశ్వసించుము నా హృదయమా
ఆశగొనిన ప్రాణాలను తృప్తిపరచును యేసయ్యా

1. నిరాశల నిస్పృహలో - నిలిచిపోకు నా ప్రాణమా
సమస్యల అలజడిలో - సడలిపోకు నా హృదయమా
ఆవగింజంత విశ్వాసము నీకు ఉంటే చాలును
ఫలియింతువు నూరంతలుగా
వికసింతువు ప్రభువు సాక్షిగా ॥నీ ఆశ॥

2. దు:ఖము నిట్టూర్పును ఎగిరిపోవును నా ప్రాణమా
ఆనంద సంతోషము కలుగజేయును యేసయ్యా
యేసయ్యమీద విశ్వాసము నీకు ఉంటే చాలును
చిగురింతువు కృపావర్షముతో
వర్ధిల్లెదవు ఆత్మఫలములతో ॥నీ ఆశ॥

3. బలహీన సమయములో - బలము నిచ్చును ఆయనే
నూతన బలమును కలుగజేయును ఆయనే
యేసయ్య మీద నమ్మకము నీకుఉంటే చాలును
అలయక పరుగెత్తెదవు
సొమ్మసిల్లక సాగిపోయెదవు ॥నీ ఆశ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 9. పరిశుద్ధుడా నా యేసయ్యా

22 vol

పల్లవి: పరిశుద్ధుడా నా యేసయ్యా
పరమ వైద్యుడా నా యేసయ్యా ॥2॥
స్తోత్రముల్ స్తోత్రముల్
మీకే మా స్తుతి స్తోత్రముల్ ॥2॥ ॥పరిశుద్ధుడా॥

1. ఎటుబోయిన ఎడారులే
ఎటుచూసిన ఎండమావులే ॥2॥
నీ జీవజలములతో నా దాహము తీర్చితివి ॥2॥
నీ చల్లని నీడలో అనందభరితనైతిని ॥2॥ ॥పరిశుద్ధుడా॥

2. ఎటుబోయిన శ్రమలే కల్గిగెను
ఎటుచూసిన వ్యాధి భాధలే ॥2॥
నీ వాక్య ఔషధము నాకు నెమ్మది కలిగించేను ॥2॥
నీ పర్ణశాలలో నన్ను దాచి ఉంచావయ్య ॥2॥
॥పరిశుద్ధుడా॥

3. ఎటుతోచని సమయాలలో
ఏమి చేయాలో తెలియని వేళలో ॥2॥
నీ కృపగల కనుదృష్టి నా మీద ఉంచితివి ॥2॥
నీ ఆలోచన చేతనే
నన్ను నడిపించుచున్నావయ్యా ॥2॥ ॥పరిశుద్ధుడా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 10. నీ స్వరము వినిపించు దేవా

22 vol

పల్లవి: నీ స్వరము వినిపించు దేవా
నీలాగే జీవించుటకు
నీ ముఖము కనిపింపనిమ్మయా
నా జీవితం ధన్యమగుటకు ॥2॥
దాచకుమా నీ ముఖమును
మౌనము దాల్చకుమా ॥2॥ ॥నీ స్వరము॥

1. నీ చిత్తమును నెరవేర్చుటకు
నీ మార్గములో నడుచుకొనుటకు ॥2॥
నింపుమా నన్ను నీ ఆత్మతో
స్థిరపరచుమా నీ ప్రేమలో ॥నీ స్వరము॥

2. నీవు నాతో లేని క్షణము
నీతో నన్ను కొనిపోవుమా ॥2॥
నీవు లేని క్షణమైనను
బ్రతుకుట నాకిలా సాధ్యమా ॥2॥ ॥నీ స్వరము॥

రచన, స్వరపద కల్పన:
**సిస్టర్ అందనం మేరీ సౌమ్య**

# 11. యేసురాజు నిన్ను పిలిచెను

22
vol

పల్లవి: యేసురాజు నిన్ను పిలిచెను
ప్రేమతోడ నిన్ను కోరెను
కాలయాపనేల క్రైస్తవా
క్రీస్తుకొరకు పంట కూర్చవా ॥2॥ ॥యేసురాజు॥

1. నిర్విచార రీతి నెట్లు నేల నిలుతువు
నిన్ను పిలుచు క్రీస్తు స్వరము నాలకించవా ॥2॥
క్రీస్తునాధుని తోటి కార్మికుండవై ॥2॥
కలసి నడచుటెంత ఘనతరా ॥2॥ ॥యేసురాజు॥

2. యేసు నెరుగనట్టి తోటి యువకులెందరో
వ్యర్థమైన పంటగా నశించు చుండగా ॥2॥
చూచుచుందువా నీదు సాక్ష్యమియ్యవా ॥2॥
భార రహితమేల క్రైస్తవా ॥2॥ ॥యేసురాజు॥

3. కన్నులెత్తి పొలము నీవు పారచూడరా
తెల్లవారి కోతకొరకు సిద్ధమాయెను ॥2॥
విత్తువాడును కోత కోయువాడును ॥2॥
సంతోషించు తరుణమాయెరా ॥2॥ ॥యేసురాజు॥

# 12. నీవు నాతో ఉన్నావయ్యా

22 vol

పల్లవి: యేసయ్యా యేసయ్యా
యేసయ్యా ఆ... ఆ...

నీవు నాలో ఉన్నా వయ్యా

1. నా బ్రతుకు నావలో నిశ్చయముగా ఉన్నావయ్యా
నా జీవిత పయనంలో నిరంతరం ఉన్నావయ్యా ॥2॥
అలలెన్నో చెలరేగినా అణచి నిమ్మళపరిచావయ్యా ॥2॥
నా పయనం నీ కృపతో
సాగించుచున్న నా ప్రియ యేసయ్యా ॥2॥ ॥యేసయ్యా॥

2. నాతో నీవుండగా ఏపాపము నన్నంటదు
నాలో నీవుండగా ఏ తెగులు సమీపించదు ॥2॥
శోధనలెన్నో ఎదురొచ్చినా పడకుండ ప్రార్థన నేర్పావయ్యా
నా జీవం నీ కృపలో
దాచియుంచిన దయగల యేసయ్యా! ॥2॥ ॥యేసయ్యా॥

3. నీ కృప నాకుండగా ఆగిపోదు నా పయనము
నీ దయ నాకుండగా అద్దరికి నేను చేరెదను. ॥2॥
ఏ గురిలేని నా బ్రతుకును-కృపలో నీదరికి చేర్చావయ్యా॥2॥
నాగురియు నాగమ్యం
నీ కృపయేగా నా ప్రియ యేసయ్యా. ॥2॥ ॥యేసయ్యా॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 13. ఏమివ్వగలనయ్యా

22 vol

పల్లవి: ఏమివ్వగలనయ్యా నా యేసయ్యా
నీవు చేసిన మేలులకు
ఏరీతిగ వర్ణింతును నా యేసయ్యా
నీవు చూపిన ఈ ప్రేమను
అర్పింతును నా జీవితం నీ సేవకే నా యేసయ్యా ॥2॥

1. బలహీనమైన నా జీవితాన్ని - కృపతో బలపరచితివి
ఏ యోగ్యతలేని ఈ దీనురాలిని - పేరు పెట్టి పిలిచితివి ॥2॥
బలపరచితివయ్యా - నీ ప్రేమతో
స్థిరపరచితివయ్యా - నీ సేవలో ॥2॥ ॥అర్పింతును॥

2. పాపాల ఊబిలో పడియున్న నన్ను - చేయి పట్టి లేపితివి
పరిశుద్ధ రక్తముతో నా పాపము కడిగి
నీ సొత్తుగ మార్చితివి ॥2॥
ఎవరు చూపగలరయ్యా - ఈ ప్రేమను
ఎవరు చేయ గలరయ్యా - ఈ త్యాగము ॥2॥ ॥అర్పింతు॥

3. కన్నీటి బాధలలో నే కృంగియుండగా - నన్నాదరించితివి
నను చేరదీసి నా కన్నీరు తుడచి - నీ కృప చూపితివి ॥2॥
మరువలేను యేసయ్యా - నీ ఆదరణ
విడువలేను యేసయ్యా - నీ సన్నిధి ॥2॥ ॥అర్పింతును॥

రచన, స్వరపద కల్పన :
సిస్టర్ జెస్సీ వర్ధన్

# 14. గడచిన కాలమంత

22 vol

పల్లవి: గడచిన కాలమంత కాపాడినది
రాబోవు కాలమంత ఆశీర్వదించునది ॥2॥
నీ కృపయే దేవా - నీ కృపయే ప్రభువా ॥2॥
వందనం - వందనం - వందనం నీకే వందనం
స్తోత్రముల్ - స్తోత్రముల్ - స్తోత్రముల్- నీకే స్తోత్రముల్
॥గడచిన॥

1. నా కష్టకాలములో - నా వ్యాధి బాధలలో
ఎటు తోచనీ స్థితిలో - నను ధైర్యపరచినది ॥2॥
నీ కృపయే దేవా - నీ కృపయే ప్రభువా ॥2॥ ॥వందనం॥

2. గాడాంధకాముతో - నే సంచరించిననూ
నా చేయి పట్టి నన్ను - లేవనెత్తినది ॥2॥
నీ ప్రేమయే దేవా - నీ ప్రేమయే ప్రభువా ॥2॥ ॥వందనం॥

3. కృంగిన వేలలో - నలిగిన సమయములో
నా అండగా నిలిచి - నన్ను బలపరచినది ॥2॥
నీ కృపయే దేవా - నీ కృపయే ప్రభువా ॥2॥ ॥వందనం॥

రచన, స్వరపద కల్పన:

**బ్రదర్ అందనం శాంతివర్ధన్**

# 15. స్తుతియు నీకే ప్రభు

22 vol

పల్లవి: స్తుతియు నీకే ప్రభూ మహిమ నీకే ప్రభూ
ఘనత నీకే ప్రభూ - ప్రభావముల్ నీకే ప్రభూ ॥2॥
ఆరాధన ఆరాధన ॥2॥
మీకే మీకే యేసయ్యా
మీకే మీకే మెస్సీయా ॥2॥ ॥స్తుతియు॥

1. మా సృష్టికర్తా ఆరాధన
మా రక్షణకర్తా ఆరాధన ॥2॥
ఆదరణకర్తా ఆరాధన
ఆలోచనకర్తా ఆరాధన ॥స్తుతియు॥

2. మా మంచి కాపరి ఆరాధన
మా మంచి వైద్యుడా ఆరాధన ॥2॥
మా పూజ్యనీయుడా ఆరాధన
పునరుత్థానుడా ఆరాధన ॥స్తుతియు॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 16. ఎక్కడున్నావు సోదరా

22 vol

పల్లవి: ఎక్కడున్నావు సోదరా - ఎలా ఉన్నావు సోదరీ
దిక్కు తోచని స్థితిలో కుమిలిపోవుచున్నావా
శ్రమల సుడిగుండాలలో నలిగిపోవుచున్నావా
రమ్ము యేసయ్య చెంతకు నీ బాధలన్నీ తీరిపోవును
రారమ్ము యేసయ్య చెంతకు నీ వేదనంత తొలిగిపోవును
ఆలోచించకు ఆలస్యం చేయకు
నేడే నీకు శుభ దినం - ఈ నాడే నీకు శుభోదయం

1. శక్తికి మించిన శ్రమలలో విసిగిపోవుచున్నావా
పగిలిపోయిన హృదయంతో నిరాశలో ఉన్నావా ॥2॥
నిరాశ చెందకు నిరీక్షణ వీడకు
రమ్ము యేసయ్య చెంతకు నీ బాధలన్నీ తీరిపోవును
॥ఆలోచించకు॥

2. ఎంతగా ప్రార్థించిన ఫలితమేమి లేదని
ఎంతగా మొఱపెట్టిన ప్రయోజనం లేదని ॥2॥
ప్రార్థించుట మానకు ప్రభు పాదము వీడకు
నమ్ము యేసయ్య మాటలు దేవుని మహిమ నీవు చూతువు
॥ఆలోచించకు॥

3. అవమానము తలంచకుము ఘనత నీకు నిచ్చును
నిందలకు భయపడకుము ఖ్యాతి నీకు నిచ్చును ॥2॥
కలకాలం ఉండవు ఈ కష్టాలు నీకు సోదరా
ప్రార్థించు ప్రభు పాద సన్నిధిలో నీ భారమంత తీరిపోవును
॥ఆలోచించకు॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 17. సాత్వికుడు

21 vol

పల్లవి : ఎన్నో మేలులు చేసితివే – ఇన్నేళ్ళుగా నా జీవితములో
ఎంతో కృపను చూపితివే – ఇంతగా నా బ్రతుకులో
యేసయ్యా – నీ పాదాల చెంతనే
నిశ్చింతగా బ్రతుకుటకు – కృపను చూపితివే ॥ఎన్నో॥

1. నీవు చూపిన దివ్య కృపను
నా కన్నులలో దాచుకున్నయ్యా
నీవు చూపిన శాశ్వత కృపను
నా గుండెలో చేర్చుకున్నానయ్యా
సాత్వికుడా యేసయ్యా – రాబోవు తరములకు,
నీ కృపను ప్రకటింతునయ్యా ॥ఎన్నో॥

2. రత్నాల రాశికి మించిన కృపను
నాపై కురిపించినావు
సిరిసంపదలకు మించిన కృపను
నాకు దయచేసినావు
శ్రీమంతుడా యేసయ్యా – స్థిరమైన నీ కృపను
ఈ దీనులకు దయచేసినావు ॥ఎన్నో॥

3. సమయోచితమైన నీ కృపయే
నీ సేవ నాకు నేర్పించెను.
సాత్వీకమైన నీ కృపయే నీ సేవలో నన్ను స్థిరపరచెను
పరిపూర్ణుడా యేసయ్యా – సంపూర్ణ నీ కృపను
యుగయుగములకు వివరింతునయ్యా ॥ఎన్నో॥

**రచన, స్వరపద కల్పన :**

**బ్రదర్ అందనం సుధాకర్**

# 18. యెహోవా నా స్వాస్థ్యమా

పల్లవి : యెహోవా నా స్వాస్థ్యమా
యేసయ్యా నా దైవమా
నీకేమి చెల్లింతును
నీ కొరకే జీవింతును. ॥ యెహోవా ॥

1. నా శోధన కాలములో
పడకుండ నిలబెట్టినావు
ప్రధాన పాపిని నాపై
నీ అపార కృప జూపినావు ॥ యెహోవా ॥

2. నా మతి చెడి నడిచిన వేళ
విడువక నన్ను ప్రేమించినావు
నీ మంచితనమే యేసు
నను నీకై నిలబెట్టెను ॥ యెహోవా ॥

3. నే అలసిన వేళలో
నా ఆధారమై నిలిచినావు
నీ కంటి పాపగా
నను నీవు కాపాడినావు ॥ యెహోవా ॥

రచన, స్వరపద కల్పన :
**సిస్టర్ అందనం మేరీ సౌమ్య**

# 19. ఏ స్థితిలోనైనా

21 vol

పల్లవి : ఏ స్థితిలోనైనా – ఏ పరిస్థితిలోనైనా
నన్ను వీడక నాతో ఉన్న యేసయ్యా
నన్నెడబాయక కృపలో దాచిన యేసయ్యా
యేసయ్యా స్తోత్రముల్ – యేసయ్యా స్తోత్రముల్ ॥ఏ స్థితిలోనైన ॥

1. ఏమి జరిగినా – నా మంచికోసమే
ఏది కలిగినా – నా మేలుకోసమే
సమస్తము సమకూర్చి జరిగించుచున్నావు
నీ చిత్తముతో నా క్షేమము కోరి ॥ యేసయ్య ॥

2. నీ చిత్తము లేనిదే తలవెంట్రుకలలో
ఒక్కటైనను నేలరాలదు
నీ ఉద్దేశములన్నీ నా మేలు కొరకే
నీ సంకల్పముతో నా దీవెన కోరి ॥ యేసయ్య ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 20. మరణించితివా

21 vol

పల్లవి : మరణించితివా – నా యేసయ్యా
ఈ పాపి కొరకు – సిలువలో
యేసయ్యా – యేసయ్యా
యేసయ్యా – యేసయ్యా ఆ... ఆ...

1. పాపము చేసినది నేనయ్యా
శిక్షను భరియించినది నీవయ్యా
అయిననూ నాలో మార్పులేదయ్యా
మారుమనస్సు నాకు దయచేయుమయా ॥మరణించితివా॥

2. ఏ నేరమెరుగని నీ దేహముపై
కొరడా దెబ్బలను భరియించినావు
నీ రుధిర ధారలే ఈ ఘోరపాపిని
పరిశుద్ధులలో నిలిపెనయాయ్య ॥మరణించితివా॥

3. అపరాధము చేసినది నేనయ్యా
అవమానం పొందినది నీవయ్యా
విరిగినా మనస్సుతో నీదరిచేరితి
నీ కరములు చాచి చేర్చుకొంటివే ॥మరణించితివా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం శాంతవర్ధన్**

# 21. నీతోనే నా పయనము

21 vol

పల్లవి : నీతోనే నా పయనము - నీతోనే నా జీవితం
నీతోనే నా స్నేహం - ఎంత మాధుర్యము
యేసయ్యా ఆ. ఆ. - ఎంత మధురము

1. దుష్టుల సహవాసము - దూరము చేయుము
శ్రేష్టుల సహవాసము నాకు దయచేయుము
నీకిష్టమైన మార్గములో - నన్ను నడుపుమయా
శ్రేష్టమైన నీ స్నేహములో నన్ను నడిపించుము ॥నీతోనే॥

2. యౌవన కాలములో నీ కాడి మోయుటకు
నా చేయి పట్టుకొని నడకను నేర్పుమయా
తొట్రిల్లకుండగా నా జీవితమును
తోడుగ నాతో నీవుండి నడిపించుము యేసయ్యా ॥నీతోనే॥

3. తరాలు మారినా మారదు నీ స్నేహము
యుగాలు గడిచినా వీడదు నీ స్నేహము
నీ స్నేహ బంధములో నన్ను స్థిరపరచుము
మన స్నేహ బంధము పరలోక ఆనందమే ॥నీతోనే॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 22. స్తుతి గీతమా

21 vol

పల్లవి : స్తుతి గీతమా – స్తుతి గీతమా
నా రక్షణ శృంగమా – నా ఆత్మ శైలమా ॥స్తుతి॥

1. ప్రార్థన చేయుట నేర్పిన తండ్రీ – ఆలించితివి ప్రార్థనను
ప్రాణమునే దానము చేసి పరదైసులో నను చేర్చితివి
నా రారాజువు రానైయున్నవాడవు
రక్షణ గీతమే పాడెద ఆ... ఆ... ॥స్తుతి॥

2. పాపులలో ప్రథముడనయ్యా –
అందరిలో అధముడనయ్యా
పావనుడా నా ప్రియుడా – పరిశుద్ధునిగా చేసితివి
నా రారాజువు రానైయున్నవాడవు
రక్షణ గీతమే పాడెద ఆ... ఆ... ॥స్తుతి॥

3. పనికిరానిపాత్రనయ్యా – పగిలిపోయిన కుండనయ్యా
పరమ కుమ్మరి పారవేయక – నూతన పాత్రగా చేసితివి
నా రారాజువు రానైయున్న వాడవు
రక్షణ గీతమే పాడెద ఆ... ఆ... ॥స్తుతి॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం సుధాకర్

# 23. మారిపోయెనే

పల్లవి : మారిపోయెనే – నా పాపపు మనస్సు
సిలువలో నిన్ను చూడ
కరిగిపోయెనే – నా కఠిన హృధయం
కలువరిలో నిన్ను చేర
యేసయ్యా – యేసయ్యా నీ ప్రేమ నాకు చాలయా ॥ మారి ॥

21 vol

1. సొగసైన నీ మోము – ఉమ్ములతో నిండిపోయెనా
దుర్మార్గపు కొరడాలు – నీ వీపుపై నాట్యమాడెనా
పరిశుద్ధ దేహం – మాంసపు ముద్దాయెనా
విసుకలేదయా నాకై విసికిపోలేదయా
ఎందుకింత ప్రేమ నాపైన యేసయ్యా
ఎందుకింత త్యాగం నా కొరకు యేసయ్యా ॥ మారి ॥

2. ఘనమైన నీ శిరస్సు – ముండ్లతో గ్రుచ్ఛబడెనా
కఠినమైన మేకులు – కరములపై దిగిపోయెనా
మనోహర ముఖము – రూపమునే కోల్పోయెనా
సహించినావయ్యా – నాకై వహించినావయా
ఎందుకింత ప్రేమ నాపైన యేసయ్యా
ఎందుకింత త్యాగం నా కొరకు యేసయ్యా ॥ మారి ॥

3. యెరూషలేం పురవీధులు – రక్తముతో తడిసిపోయేనా
స్వచ్ఛమైన నీ రూపం – సిలువలో నలిగిపోయేనా
యూదా కొదమ సింహం – గొర్రెలా మౌనియాయేనా
తెరువలేదయా నీవు నోరు మెదపలేదయా
ఎందుకింత ప్రేమ నాపైన యేసయ్యా
ఎందుకింత త్యాగం నా కొరకు యేసయ్యా ॥ మారి ॥

రచన, స్వరపద కల్పన :
**సిస్టర్ అందనం మేరీ సౌమ్య**

# 24. నీ సన్నిధిలో నేను

21 vol

పల్లవి : నీ సన్నిధిలో నేను స్థిరముగా నుండుటకు
నీ సహవాసములో సాక్షిగా బ్రతుకుటకు
నీ ఆత్మతో నన్ను అభిషేకించుమయా (2)
యేసయ్యా – యేసయ్యా
యేసయ్యా – నా యేసయ్యా ॥ నీ ॥

1. బుద్ధిమాలి ఎన్ని మారులో హద్దు మీరితిని
నీ వాక్యముతో చక్కదిద్ది బుద్ధి నేర్పుమయా
పరిశుద్ధముగా అనుకూలముగా
నీ సన్నిధిలో బ్రతుకనేర్పుమయా
యేసయ్యా – బ్రతుకనేర్పుమయా ॥ నీ ॥

2. బుద్ధిలేని కన్యకల వలె – సోమరిగా నుండక
బుద్ధి కలిగిన కన్యకలవలె – నుండ నేర్పుమయా
పరిశుద్ధమైన ప్రేమ విందులో
నీతో నుండుటకు కృపను చూపుమయ్యా
యేసయ్యా – కృపను చూపుమయ్యా ॥ నీ ॥

3. బుద్ధికలిగి నీతో బ్రతుక నాకు నేర్పుమయా
శ్రద్ధ కలిగి నీ సేవ చేయ నాకు నేర్పుమయా
అభిషేకముతో – అత్యాసక్తితో
నిను ప్రార్థించుట నాకు నేర్పుమయా
యేసయ్యా – నాకు నేర్పుమయా ॥ నీ ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 25. ఆశ్చర్యకరుడా

20 vol

పల్లవి : నీ ఆశ్చర్యకార్యములన్
నేను ప్రకటించుట కొరకే
ఆశ్చర్యకరుడా నా ఆయుష్కాలము
సంపూర్ణముగను నాకు దయచేసినావు ॥నీ॥

1. లోకములోని మహామహులు
రాలిపోయిరి మరణ భయముతో
ఆశ్చర్యకరుడా నీకృప చూపి
నేటి వరకు బ్రతికించుచున్నావయ్యా ॥నీ॥

2. ఊహకందని మహాకార్యముల్
ఎన్నో చేసిన మహారాజా
అద్భుతకరుడా నీ కార్యములన్
విశ్వమంతయు వివరింతునయ్యా ॥నీ॥

3. పరిశుద్ధులతో నిను స్తుతియింపగ
ధన్యత నాకు దయచేసినావు
నా యేసయ్యా నీ ముఖము చూచుచూ
పరిశుద్ధాత్మతో పాడెదనయ్యా ॥నీ॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం సుధాకర్

# 26. ఆశ్రయమా

20 vol

పల్లవి : ఆశ్రయమా నా దుర్గమా
శృంగమా నా శైలమా
నా సర్వం నీవే యేసయ్యా
నా సర్వం నీకే యేసయ్యా ॥ ఆశ్రయమా ॥

1. దుష్టుని నుండి విడిపించితివి
శ్రేష్ట మార్గములో నను నడిపితివి
నీకిష్టమైన పాత్రగా మలిచి
నీ ప్రియ సాక్షిగా ఇలలో నిలిపితివి ॥ ఆశ్రయమా ॥

2. వ్యాధులనన్నీ తొలగించితివి
బాధల నుండి విడిపించితివి
శ్రమలన్నిటిలో తోడుగ నిలిచి
జయము నిచ్చి నీతో నిలిపితివి ॥ ఆశ్రయమా ॥

3. నీయర చేతిలో నను చెక్కితివి
నీ ప్రక్కలో నను చేర్చితివి
నా జీవమును నీలో దాచి
నీ ఆత్మతో నను ముద్రించితివి ॥ ఆశ్రయమా ॥

రచన, స్వరపద కల్పన :

**సిస్టర్ అందనం మేరీ సౌమ్య**

# 27. ఎనలేని ప్రేమ

పల్లవి : ఎనలేని ప్రేమ నాపైన చూపి
భారమైన సిలువన్ – నా కొరకు మోసి
ప్రేమించినావు రక్షించినావు
నీ వారసునిగా నను చేసినావు
నీ ప్రేమ కౌగిలిలో నను చేర్చినావు ॥ ఎన ॥

1. నాఅనువారే వెలివేసినా
నా బంధుమిత్రువులే విడనాడినా
ఏ దారి కానరాని నా దరికి చేరినావు
నీ సిలువ మార్గములో నను నడుపుచున్నావు ॥ ఎన ॥

2. నాఆత్మీయులే నన్ను అపహసించినా
ఎందరో నను అవమానించినా
నీ ప్రేమ చూపి – నను హత్తుకొన్నావు
నీ కృపతో నన్ను హెచ్చించుచున్నావు ॥ ఎన ॥

3. ఈ లోక ప్రేమలన్నీ – వ్యర్థమేనని
నీ సిలువ ప్రేమ చూచి తెలుసుకొంటిని
నీ మధుర ప్రేమకు సాటిరారు ఎవ్వరూ
మరణమ్మునే గెలిచినది యేసయ్య నీ ప్రేమ ॥ ఎన ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం శాంతవర్ధన్**

# 28. మరచిపోకురా ఓరన్నా

20 vol

పల్లవి : మరచిపోకురా ఓరన్నా
యేసన్నా రాకడ సోదరా
యేసన్నా రాకడ సోదరీ
యేసన్నా రాకడ ॥ మరచి ॥

1. కులమని తలచి తొలగిపోకు
మతమని ఎంచి మరచిపోకు
కులము మతము మతచవైపోవును
శాశ్వతమైనది యేసుని మార్గం ॥ మరచి ॥

2. బలమును చూచి భ్రమసిపోకు
ధనమును చూచి గర్వపడకు
ధనబలగములు దహించిపోవును
నిత్యమైనది యేసుని రాజ్యము ॥ మరచి ॥

3. లోకం నీదని మోసపోకు
దేహం స్థిరమని పాపం చేయకు
లోకము దేహము క్షయమై పోవును
అక్షయమైనది పరలోక రాజ్యము ॥ మరచి ॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం సుధాకర్

# 29. నిన్నే స్తుతియించెదన్

20 vol

పల్లవి : నిన్నే స్తుతియించెదన్ – దేవా నిన్నే కీర్తించెదన్
రాజుల యెదుట – ప్రధానుల యెదుట
నిన్నే ఘనపరచెదన్ ఆ...ఆ... ॥ నిన్నే ॥

1. కంటి పాపగా గాచి–నీ కౌగిట నిలిపిన ప్రభువా
నా కోటయును నీవే
నా కేడెమును నీవే
నీవే నీవే దేవా ॥ నిన్నే ॥

2. అక్షయుడా యేసు – నిరీక్షణ శృంగము నీవే
నా రక్షకుడవు నీవే
నా రథసారగధి నీవే
నీవే నీవే దేవా ॥ నిన్నే ॥

3. శ్రీమంతుడా యేసు – దాక్షిణ్యమూర్తివి నీవే
నా కృపానిధివినీవే
నా సమృద్ధియు నీవే
నీవే నీవే దేవా ॥ నిన్నే ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 30. పరమును విడిచి

20 vol

పల్లవి : పరమును విడిచి పశువుల పాకలో
జన్మించె శ్రీ యేసుడు
పరిశుద్ధుడు మహా పరిశుద్ధుడు
ఆహా పరిశుద్ధుడు జన్మించే నా కోసమే
క్రిస్మస్ ఆనందమే క్రిస్మస్ సంతోషమే
నా హృదిలో నా ఎదలో
నా మదిలో నా ఉదరములో ॥పరమును॥

1. ఇమ్మానుయేలుగా ఇలలో జన్మించెను
రాజుల రాజుగా నాకై ఉదయించెను
నిత్యము తోడుగా నాతో నిలిచెనూ
జీవపు వెలుగులో నన్ను నిలిపెనూ
హల్లెలూయా ఆనందమే హల్లెలూయా సంతోషమే ॥పరమును॥

2. పరలోక దూతలూ పాటలు పాడిరి
గొల్లలు జ్ఞానులూ ప్రభువును పూజించిరి
రండీ మన ప్రభువునూ ఆరాధింతమూ
రారండి మన రాజునూ స్తుతియించి పాడనూ
హల్లెలూయా ఆనందమే హల్లెలూయా సంతోషమే ॥పరమును॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 31. నా దాగుచోటు నీవే

పల్లవి : నా దాగుచోటు నీవే
నా నీటి ఊట నీవే
నా కోట కొండ నీవే
నా ప్రియుడా యేసయ్యా ॥ నా ॥

1. ఎంతకాలమో బలహీనమైతిని
పాపాల ఊబిలో పెనుగులాడుచుంటిని
కరుణగల రుధిరముతో కడిగి శుద్ధిచేసినావు
క్రీస్తనే బండపైన నన్ను నిలిపి స్థిరపరిచావు
నా ప్రాణనాధుడా – నా యేసునాధా
నా హృదయ నాధుడా – నా దివ్య తేజా ॥ నా ॥

2. ఎన్ని మారులో మాట వినకపోతిని
నీ గొప్ప ప్రేమతో – నన్ను క్షమియించితివే
అనుదినము నీ వాత్సల్యం – నాపైన చూపినావు
నీరక్తబంధముతో – నన్ను నిలిపి స్థిరపరిచావు
నా సహనశీలుడా – నాయేసునాథా
నా సుగుణశీలుడా – నా దివ్యతేజా ॥ నా ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 32. నీ కృపలో నిరతము

20 vol

పల్లవి : నీ కృపలో నిరతము నడిపించు యేసువా
నా ప్రాణం ఉన్నంత వరకు నీ రాకడ వేళవరకు
॥ నీ కృపలో॥

1. నోవహును నీతిగా నడిపించే నీకృప్రయే
హనోకును నీ అడుగులలో నడిపించే నీ కృపయే
నూరేళ్ళ జీవితం నడిపించు నీ కృపలో
నీనిత్య పాలనలో నీ కృపతో చేర్చుము ॥ నీ కృపలో॥

2. యోసేపును నీతిలో నడిపించే నీ కృపయే
పేతురును నీళ్లపై నడిపించే నీ కృపయే
నా జీవిత కాలమంతా నడిపించు నీ కృపలో
యేసు కృపకు సాక్షిగా నడిపించు నా దేవా ॥ నీ కృపలో॥

3. పరలోకపు నాతండ్రి – నడిపించు నీ కృపలో
పరిశుద్ధాత్ముడా నడిపించు నీ కృపలో
నా యేసయ్యా నడిపించు నీ కృపలో
త్రియేక దేవా నడిపించు నీ కృపలో ॥ నీ కృపలో॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం సుధాకర్

# 33. తేజోమయుడు

పల్లవి : తేజోమయుడా నా యేసయ్యా
స్తుతులు నీకేనయ్యా - మహిమ నీకేనయ్యా
యేసయ్యా - నా ప్రియ యేసయ్యా
యేసయ్యా - నా ప్రియ యేసయ్యా ॥ తేజోమయుడా॥

1. తేజో మహిమతో నిండియున్నవాడా
తేజోమహిమలో వసియించువాడా
తేజోవాసుల స్వాస్థ్యముకై
నన్ను పిలిచిన తేజోమయుడా ॥ తేజోమయుడా॥

2. తేజో మహిమతో దిగివచ్చినావు
తేజోమహిమలో నను దాచినావు
తేజో సంఘ సహవాసములో
నన్ను చేర్చిన జ్యోతిర్మయుడా ॥ తేజోమయుడా॥

3. సమీపించరాని అమరత్వములో
ప్రకాశించుచున్న నా యేసయ్యా
తేజో మహిమ నిలుచు స్థలములో
నన్ను నిలిపిన మహిమాన్వితుడా ॥ తేజోమయుడా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 34. కోరుకున్నాడు

పల్లవి : కోరుకున్నాడు నిన్ను మహాదేవుడు
ఎన్నుకున్నాడు నిన్ను నీ యేసుడు
క్రీస్తేసు రాజవంశం నీవేకదా
పరలోక వారసత్వం నీదేకదా

19 vol

భయమెందుకయ్యా నీకు ఓ సోదరా
కన్నీరెందుకమ్మా నీకు నా సోదరీ ॥కోరుకున్నాడు॥

1. శ్రమలలో నీ మొరను ఆలకించెగా
తన మహిమకై నిన్ను విడిపించెగా
సిలువలో తన ప్రాణం అర్పించెను
తన స్వాస్థ్యమంతా నీవేయనెను ॥కోరుకున్నాడు॥

2. ఈ సృష్టి అంతటిలో తన రూపము
నీలోనే చూసి మురిసే ఆ దేవుడు
ముదిమవచ్చు వరకు నిన్ను ఎత్తుకొందునన్నాడు
తలవెంట్రుకలు శనెరయువరకు కాపాడుతాడు ॥కోరుకున్నాడు॥

3. లోకములో నుండి నిన్ను ప్రత్యేకించెను
తన సొత్తుగా నిన్ను ప్రతిష్టించెను
నీ కొరకే రాజ్యమును సిద్ధపరచెను
తన విందుశాలలో నిన్ను చేర్చును ॥కోరుకున్నాడు॥

రచన, స్వరపద కల్పన :

**సిస్టర్ అందనం మేరీ సౌమ్య**

# 35. నీవే నా ఆశ్రయము

19 vol

పల్లవి : నీవే నా ఆశ్రయము యేసయ్యా
నీవే నా ఆదరణ యేసయ్యా
నీవుగాక ఇలలో నాకు ఎవ్వరూ లేరయ్యా
నాకిలలో నీవే యేసయ్యా ॥నీవే॥

1. భయపడకుము నేను నీకు తోడైయున్నానని
అభయమిచ్చిన ఆరాధ్యుడవు నీవే యేసయ్యా
నా తోడు నీవయ్యా – నా నీడ నీవయ్యా
నా అండ నీవయ్యా – నా కొండ నీవయ్యా ॥నీవే॥

2. శత్రుబలమును ఛేదించుటకు తోడైయున్నానని
అధికారమిచ్చిన సర్వాధికారి నీవే యేసయ్యా
నా కేడెము నీవయ్యా – నా ధైర్యము నీవయ్యా
నా జయము నీవయ్యా – నా విజయము నీవయ్యా ॥నీవే॥

3. దిగులుపడకుము నీ దేవుడను నేనేనని
ధైర్యపరచిన దయగల రక్షక నీవే యేసయ్యా
నా మార్గము నీవయ్యా – నా సత్యము నీవయ్యా
నా జీవం నీవయ్యా – నా సర్వం నీవయ్యా ॥నీవే॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 36. కృంగిపోనివ్వదు

19 vol

పల్లవి : కృంగిపోనివ్వదు – నన్ను నీ కృప
కుమిలిపోనివ్వదు – నన్ను నీ కృప
యేసయ్యా ఆ...ఆ...దయాసాగరా ॥కృంగి॥

1. తల్లిగా లాలించి తండ్రిగా ప్రేమించే
నన్ను నీ కృప
ఎన్నడు వీడనిదీ – ఎన్నడు మరువనిదీ
నీ కృప యేసయ్యా – నీ కృప యేసయ్యా ॥కృంగి॥

2. శాపము తొలగించి – దీవెన కురిపించె
నాకు నీ కృప
నలిగిన చోటనే – నన్ను వెలిగించెనూ
నీ కృప యేసయ్యా – నీ కృప యేసయ్యా ॥కృంగి॥

3. శిక్షను తొలగించి – రక్షణ కలిగించె
నాకు నీ కృప
నిత్యజీవములో – నన్ను చేర్చినది
నీ కృప యేసయ్యా – నీ కృప యేసయ్యా ॥కృంగి॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం సుధాకర్

# 37. నన్ను నీవలె

19 vol

పల్లవి : నన్ను నీవలె మార్చినది
నన్ను నీలో నిలిపినది
నీకృపా–నీ కృపా
నీ కృప యేసు నీ కృపా ॥ నన్ను ॥

1. ఎర్ర సంద్రము ఎదురొచ్చినా
ఫరో సైన్యము నను తరిమిన
నడిపినది నీ కృపదరి చేర్చినది నీ కృప
ననుదరి చేర్చినది నీ కృప ॥ నన్ను ॥

2. ఎరికో గోడలు అడ్డొచ్చిన
యోర్దాను నదులే నన్నాపిన
నడిపినది నీ కృపదరి చేర్చినది నీ కృప
నను దరి చేర్చినది నీ కృప ॥ నన్ను ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం శాంతవర్ధన్**

# 38. సాగుచున్నది నా ఓడ

19 vol

పల్లవి : సాగుచున్నది నా ఓడ పయనం
సీయోను పరిశుద్ధ పట్టణానికి ॥ సాగు ॥

1. భీకర పెనుతుఫాను సుడిగాలులు
సుడిగుండాలే చెలరేగినా
ఆపలేవు నా ఆత్మీయయాత్రను
నా యేసు నా నావనుండగా ॥ సాగు ॥

2. పర్వత శిఖరాలు ఎదురు వచ్చినా
పంచభూతాలే కంపించినా
ఆపలేవు నా విశ్వాసయాత్రను
నా యేసు నా నావనుండగా ॥ సాగు ॥

3. కరుణామయుని రుధిరం కట్టెను ఈ ఓడను
పరలోక పట్టణము చేర్చుట కొరకై
పరిశుద్ధాత్ముడే నడిపించును
పరమ తండ్రినే చేరుకొందును ॥ సాగు ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 39. కీర్తనీయుడా

పల్లవి : కీర్తనీయుడా నా షాలేము రాజా
నా స్తుతి సోత్రం నీకే యేసయ్యా
నజరేయుడా నా రక్షణ శృంగమా
నా స్తుతి గీతం నీకే యేసయ్యా ॥కీర్త ॥

1. నాకు కల్గిన శ్రమలలో నాకు తోడైయుంటివా
నాకు కల్గిన వేదనలో నను ఓదార్చుచుంటివా
నా చెయ్యి విడువకా నన్నునాధి చేయక
నీ కృపతో నన్ను బలపరచితివి ॥కీర్త ॥

2. నీ వాగ్ధానములన్నియు నాలో నెరవేర్చుచుంటివా
నీ నిత్య నిబంధనములతో నన్ను నడిపించుచుంటివా
నీ సేవ చేయుటకై నన్ను పిలిచితివా
నీ ఆత్మ చేత నను నింపితివా ॥కీర్త ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ పాల్ కృపానిధి**

# 40. గతమును తలంచుకు

19 vol

పల్లవి : గతమును తలంచకు – గతకాలము గతించెను
కీస్తులో సమస్తము క్రొత్తవి ఆయెను (2 సార్లు) ॥గతమును॥

1. ప్రాచీన స్వభావము పారవేయుము
నవీన స్వభాము ధరించుకొనుము
పాత రోత జీవితము చింపి పారవేయుము
కొత్తగా జన్మించిన – శిశువును బోలి బ్రతుకుము ॥గతమును॥

2. పావుల మార్గములో నిలిచియుండకుము
పరిశుద్ధ మార్గములో సాగి వెళ్ళుము
సీయోను మార్గములో సంతసించి సాగుము
నూతన మార్గములో యేసయ్యతో పయనించుము ॥గతమును॥

3. గతములో కలిగిన బాధలన్నియు
గతించిపోయెను ఈనాటితో
క్రీస్తురుధిరధారలలో నూతన జీవితమొందుము
నూతన దీవెనలు అనుభవించి హర్షించుము ॥గతమును॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 41. నా సహాయకుడు

ప. ఆపత్కాలములో - నమ్మదగిన సహాయకుడా
నా ఆపత్కాలములో - నమ్మదగిన సహాయకుడా
నలుదిక్కుల నాకు - నెమ్మదినిచ్చి
నిమ్మళపరచిన యేసయ్యా

18 vol

అ.ప॥ ఆరాధనా నీకే - స్తుతి ఆరాధనా నీకే
ఆరాధనా నీకే - స్తుతి ఆరాధనా నీకే
॥ఆపత్కాలములో ॥

1. సంద్రములన్ని ఉప్పొంగినా - నేను కలవరపడను
జలరాశులన్నీ ఘోషించినా - నేను కలత చెందను
అన్ని కాలాలలో నా సహాయకుడా
అన్ని సమయాలలో నా మంచి స్నేహితుడా ॥ఆరాధనా॥

2. నిను నమ్మిన నీ జనులను -సిగ్గుపడనీయవు
నిన్నాశ్రయించిన నీ ప్రజలను - ఎన్నడు విడనాడవు
సదాకాలము - నీవు నాకుండగా
నాకు భయమెందుకు - నాకు దిగులెందుకు ॥ఆరాధనా॥

3. అంధకారమే దారిమూసినా - నేను వెనుదిరుగను
అభ్యంతరములు ఎన్నైననూ - అణచి వేసెదవు
నా ప్రతిఅడుగులో - నీవు నాకుండగా
నీ కృపచేతనే - నన్ను నడిపింతువు ॥ఆరాధనా॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 42. నీతిసూర్యుడా

ప. నీతిసూర్యుడా - నిజమైన రక్షకుడా
అద్వితీయుడా - ఆదిసంభూతుడా
నీకుసాటి లేరెవ్వరూ
నీకుసాటి రారెవ్వరూ

అ.ప॥ యేసయ్యా నీవే - నిజమైన దేవుడవు
యేసయ్యా నీవే - పూజకర్హుడవు

1. శూన్యములోనుండి సృష్టిని
కలుగజేసిన సృష్టికర్తా
శూన్యమైన నా బ్రతుకును
నూతన సృష్టిగా మార్చితివి ॥యేసయ్యా॥

2. మారా నీటిని మధురముగా
మార్చిన మహోన్నతుడా
అందరికీ చేదైన బ్రతుకును
బహు మధురముగా మార్చితివి ॥యేసయ్యా॥

3 పాపములోనుండి మనిషిని
విడుదలచేసిన రక్షకుడా
నిరతము నీతో జీవించుటకు
నిత్యత్వమునకు చేర్చితివి ॥యేసయ్యా॥

రచన, స్వరపద కల్పన :
**సిస్టర్ అందనం మేరి సౌమ్య**

# 43. మనసా...యేసుని

18 vol

ప. మనసా యేసుని మరణం తెలుసా
క్రీస్తేసుని మరణం తెలుసా
ఏ పాపం యెరుగని దేవుడు
నీ కోసం బలియాయెను (2) ॥మనసా॥

1. గుండె చెదరిన వారలకెల్లా
అండగ తానే నిలుచుట కొరకు
మండుటెండలో కలువరిగిరిపై
నీకై రుధిరం చిందించె ఇలలో ॥మనసా॥

2. మార్గం తెలియక తిరిగె మనసా
మోక్షమార్గము తెలియని మనసా
యేసే మార్గం యేసే సత్యం
యేసే జీవం యెరుగుము మనసా ॥మనసా॥

రచన, స్వరపద కల్పన:
**బ్రదర్ అందనం సుధాకర్**

# 44. ఉన్నవాడవు యేసయ్యా

18 vol

ప. ఉన్నవాడవు యేసయ్యా
మాతో ఉన్నవాడవు యేసయ్యా
మా కన్న తండ్రివి నీవేనయ్యా
మాకున్న తండ్రివి నీవేనయ్యా
మా పరమ తండ్రివి నీవేనయ్యా
పరిశుద్ధుడా మా యేసయ్యా

1. మా ప్రతికూల సమయాలలో
ప్రతిక్షణము మాతో వున్నావయ్యా
ప్రతికూల పరిస్థితులన్నీ
అనుకూలపరచిన యేసయ్యా ॥ ఉన్నవాడవు॥

2. ఏ దిక్కుతోచని సమయాలలో
మా దిక్కు నీవై నిలిచావయ్యా
దిక్కులేని మా దీన ప్రార్తన
ఆలకించినావు యేసయ్యా ॥ ఉన్నవాడవు॥

3. అనుదినము మా భారము
భరియించుచున్న మా యేసయ్యా
మా రక్షణ ఆనందము
నీకృపపయేగా యేసయ్యా ॥ ఉన్నవాడవు॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 45. నా ప్రాణమా నాలో నీవు

18 vol

ప. నా ప్రాణమా నాలో నీవు
ఎందుకిలా కృంగుచున్నావు
నా యేసు చేసిన మేలులను
ఎన్నడూ మరువకుమా
ఎన్నడూ నీవు మరువకుమా
అ.వి: దిగులుపడకుము నా ప్రాణమా
ధైర్యమునిడువకు నా హృదయమా

1. దుప్పినీటి వాగుల కొరకు - ఆశపడునట్లు ఆశపడితిని
జీవజలమై దప్పిక తీర్చెను
ఎందుకే నీకు వేదన
ఎందుకే నీకు ఈ దిగులు ॥దిగులు॥

2. కృంగిన నా జీవితములో - ఆదరణ కొరకు ఆశించితిని
పరిశుద్ధాత్ముడే ఆదరించెను
ఎందుకే నీకు వేదన
ఎందుకే నీకు కలవరము ॥దిగులు॥

3. చీకటి లోకములో దారితెలియక - వెలుగునకైనే వెదకితిని
తేజోమయుడే వెలుగునిచ్చెను
ఎందుకే నీకు వేదన
ఆనందించుము అనుక్షణము ॥దిగులు॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం శాంతవర్ధన్

# 46. మనసా యెహోవా మీదనే

18
vol

ప. మనసా యెహోవ మీదనే ఆనుకొనుము
మనసా యేసయ్యనే వేడుకొనుము
మనుష్యుల మీద మనస్సునుంచకుము
మహిమ గల యేసయ్య నీ ఆశలన్నీ తీర్చును

1. మనుష్యులెందరో మాటనిచ్చి - మాట తప్పెదరు
మాట తప్పని మహారాజు నా యేసు ఒక్కడే
నా ప్రాణనాధుడే ॥మనసా॥

2. నేరముమోపే మనస్సు కలిగిన - మనుష్యులెందరో
నేరములెంచక కృపను చూపే యేసు ఒక్కడే
నా క్రీస్తు ఒక్కడే ॥మనసా॥

3. మనుజుల నమ్మిన మనుష్యులెందరో - మోసపోయారు
యేసుని నమ్మిన మనుష్యులెందరో ధన్యులయ్యారు
బహు ధన్యులయ్యారు ॥మనసా॥

రచన, స్వరపద కల్పన:
బ్రదర్ అందనం సుధాకర్

# 47. పరలోకమందున్న

18 vol

ప. పరలోకమందున్న మా గొప్ప తండ్రీ
నీ రాజ్యం మాకు వచ్చును గాక
నీ చిత్తమును ఇహపరమునందున
నెరవేర్చుచున్న మా యేసయ్యా
॥పరలోక॥

1. పరలోక మందున పరిశుద్ధదూతల్
పరిశుద్ధుడు పరిశుద్ధుడుయని పాడిరయ్యా
కోట్లాది దూతల ఘనములతోనా
కొనియాడబడుతున్న మా యేసయ్యా
॥పరలోక॥

2. అపరంజి పాదములు గల మా యేసయ్యా
అగ్నివంటి నేత్రములు గల మా యేసయ్యా
అతికాంక్షనీయుడా ధవళవర్ణుడా
ఆరాధింతుము మా యేసయ్యా ॥పరలోక॥

3. కోటిసూర్యుల కన్న వెలుగైన యేసయ్యా
చంద్ర తారలకన్న అందమైన నా రాజా
నా ప్రాణ ప్రియుడా రత్నవర్ణుడా
సీయోను రాజా మా యేసయ్యా ॥పరలోక॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 48. సంఘమనే నీ తోటలో

18 vol

ప. యేసయ్యా ఆ..ఆ..ఆ
సంఘమనే నీ తోటలో
నీ పనివాడుగా వుంటాను
నీ పరిచర్యనే చేస్తాను ॥ యేసయ్యా ॥

1. నీ మాట వింటాను నా దేవా
నీవు చెప్పినట్లు చేస్తాను ప్రభువా
నా తుది శ్వాసవరకు నీకు నమ్మకముగా
నేను నీకొరకే జీవిస్తాను ॥ యేసయ్యా ॥

2. నీ కాడి మోస్తాను దేవా
నా యజమాని నీవే ప్రభువా
నీ సంఘ సహవాస సరిహద్దులలో
నీ సాక్షిగా జీవిస్తాను ॥ యేసయ్యా ॥

3. నా చేయిపట్టుకొనుము దేవా
నీ పరిచర్య నేర్పించు ప్రభువా
నీప్రేమ తోటలో పరిమళ పుష్పముగా
నీకొరకే వికసిస్తాను ॥ యేసయ్యా ॥

రచన, స్వరపద కల్పన:

**బ్రదర్ అందనం సుధాకర్**

# 49. కృపామృతుడు

17 vol

ప. అమృతుడా - కృపామృతుడా
నీ దయగల కనుచూపుతో
నన్ను చూచిన దయాళుడా
అమృతుడా ఆ...ఆ...ఆ...

॥ అమృతుడా ॥

1. నీ కృపామృతధారలు నాపై కురిపించిన యేసయ్యా
నా మరణపు ముళ్ళనూ - విరిచివేసిన యేసయ్యా
నా మృత్యుంజయుడవూ - నీవే నా యేసయ్యా

॥ అమృతుడా ॥

2. నీ అమృత హస్తాలతో నను - ఎత్తుకొన్న యేసయ్యా
నీ అమృత కౌగిలిలో నను - హత్తుకొన్న యేసయ్యా
నీ అమృత ప్రేమతో నను - ముద్దాడినా యేసయ్యా

॥ అమృతుడా ॥

3. నీ పరిశుద్ధ కన్యకగా నను - సిద్ధపరచిన యేసయ్యా
నీ పరలోక ద్వారములు నాకై - తెరిచిన యేసయ్యా
నీ సువర్ణ వీధులలో నను - నడిపించే యేసయ్యా

॥ అమృతుడా ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 50. ఏమికోరి కన్నావయ్యా



ప. ఏమికోరి కన్నావయా నన్ను
ఏమికోరి కొన్నావయా
నీవాశించినది నాలో ఏముందయా
నీ కృపతో నన్ను కోరుకున్నావు ॥ ఏమి కోరి ॥

1. నీతిని ప్రేమించువాడవు
న్యాయమును కోరువాడవు
నీతి న్యాయములు నాలో లేకున్ననూ
అమూల్య రక్తముతో నన్నెందుకు కొన్నావయ్యా ॥ ఏమి కోరి ॥

2. పరిశుద్ధత నీకిష్టము
విధేయత నీ కనుకూలము
పరిశుద్ధత విధేయత లేకున్ననూ
అమూల్య రక్తముతో నన్నెందుకు కొన్నావయ్యా ॥ ఏమి కోరి ॥

3. నాపై నీకున్న కోరిక
నెరవేర్చుటకు కృపజూపుము
నీ చిత్తానుసారముగా జీవించుటకు
నీ దయతో నాకు నేర్పించుము ॥ ఏమి కోరి ॥

రచన, స్వరపద కల్పన :
**సిస్టర్ అందనం మేరి సామ్య**

# 51. నీ సాక్షిగా బ్రతకాలని

17 vol

ప. నీ సాక్షిగా బ్రతకాలని
నీ సువార్తనే ప్రకటించాలని
నీ కోసమే నా జీవితం
నీ కోసమే పునరంకితం ॥ నీ సాక్షిగా ॥

1. నా పరుగంత నీ కోసమే
నా అభిలాష నీవేనయా
నా మార్గం నీవేనయా
నీ గమ్యం చేరాలయా ॥ నీ సాక్షిగా ॥

2. నా పోరాటం నీ కోసమే
నా ఆరాటం నీవేనయా
నా ఆనందం నీవేనయా
నీ బహుమానం పొందాలయా ॥ నీ సాక్షిగా ॥

3 నా పరిచర్య నీ కోసమే
నా ఆదర్శం నీవేనయా
నా పౌరత్వం పరలోకమే
నా నివాసం నీయందునే ॥ నీ సాక్షిగా ॥

రచన, స్వరపద కల్పన :
**సిస్టర్ అందనం జెస్సీ మనోహర్**

# 52. ఎవరేమి అనుకున్నా

17 vol

ప. ఎవరేమి అనుకున్నా - ఏమి మనకు లేకున్నా
యేసు మనకు ఉన్నాడురన్నా -
క్రీస్తు తోడు ఉన్నాడురన్నా
యేసు మనకు ఉన్నాడు చెల్లీ -
క్రీస్తు తోడు ఉన్నాడు తల్లీ
మన క్రీస్తు తోడు ఉన్నాడు తల్లీ ॥ఎవరేమి॥

1. పర్వతములు తొలగినా - మెట్టలు కదలిన
నా యేసు కృప నిన్ను ఎన్నడూ విడువదు
తల్లిదండ్రులే నిన్ను మరచినా
నీ వెంట నా యేసు వుంటాడమ్మా ॥ఎవరేమి॥

2. నాటనుండి నేటి వరకు కాపాడిన దేవుడు
నీ తోడు నీడగా ఉన్నాడని తెలుసుకో
సూర్య చంద్రులే చీకటి కమ్మినా
నిత్యము వెలిగించును నా యేసునిన్ను ॥ఎవరేమి॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 53. ధ్యానించెదా

17 vol

ప. ధ్యానించెదా నీ వాక్యమును
పాటించెదా నీ ఆజ్ఞలను
యేసయ్యా ఆశీర్వదించుము నన్నూ
నీ దీవెనలతో నను నింపుము ॥ ధ్యానించెదా ॥

1. శ్రమలందు నిన్ను కీర్తించుటకై
బాధలలో నిన్ను స్తుతియించుటకై
నా మనసులో నీ వాక్యము నాటుకొందును
ఎల్లవేళలా నిన్ను కొనియాడెదను ॥ ధ్యానించెదా ॥

2. నా పూర్ణహృదయముతో నా పూర్ణ ఆత్మతో
నా పూర్ణ శక్తితో ప్రేమించెదను
నాకు ఆజ్ఞాపించిన నీ మాటలను
నా హృదయముతో గైకొందును ॥ ధ్యానించెదా ॥

3. నీ ధర్మశాస్త్రమందు ఆనందించుచు
దివారాత్రము ధ్యానించెదను
నీ ప్రేమ వాక్కులను అనుసరించుచు
నిర్దోషముగా నడుచుకొందును ॥ ధ్యానించెదా ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం శాంతవర్ధన్**

# 54. నా చేయి విడవకు

ప. నా చేయి విడువకు నా యేసయ్యా
కడవరకు నీ రాకడ వరకు
నజరేయుడా నా యేసయ్యా
నా ప్రాణ ప్రియుడా షాలేము రాజా ||నా||

17 vol

1. తల్లి గర్భమందున రూపించినావయ్యా
పిండమునైయుండగా కాపాడినావయ్యా
కడవరకు నీ కౌగిలిలో - కాపాడుమో యేసయ్యా
కాపాడుమో యేసయ్యా ||నా||

2. వ్యాధి బాధలనుండి విడిపించినావయ్యా
శ్రమలలో తోడుండి చేరదీసినావయ్యా
నా నిరీక్షణధారమా నా రక్షణ శృంగమా
నా రక్షణ శృంగమా ||నా||

3. వృద్ధాప్యమందున నన్ను విడనాడకయ్యా
నా బలము క్షీణించిన నన్ను యెడబాయకయ్యా
శాశ్వత నీ కృపలో నను దాయుమో యేసయ్యా
నను దాయుమో యేసయ్యా ||నా||

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 55. మానవా బ్రతుకు నీది కాదురా

ప. మానవా బ్రతుకు నీది కాదురా

17 vol

బ్రతుకుట నీ చేతిలో లేదురా
బ్రతుకిచ్చిన వారు ఎవరని
నిలిచి తెలుసుకో ఒక నిమిషం
నీ జీవదాత యేసుక్రీస్తుని
నిజము తెలుసుకో మానవా

॥మానవా॥

1. బ్రతకాలని ఆశవుంటే చాలునా
నిన్ను బ్రతికించు దేవుడు కావాలి
నిన్ను బ్రతికించుట కోసమే
సిలువలో బలియాయెను నా యేసయ్యా
నిన్ను బ్రతికించుట కోసమే
మరణించి మరలా బ్రతికి లేచెను ॥మానవా॥

2. వెండి బంగారములు నిన్ను బ్రతికించునా
యోచించు ఒకసారి సాటిమానవా
లోకమంతా నీ సొంతమైననూ
నిన్నెవ్వరు బ్రతికింతురు ఓ మానవా
నిన్ను బ్రతికించువాడు నా యేసయ్యా
నిశ్చయముగా తెలుసుకో ఓ మానవా

॥మానవా॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 56. నీ పాద సన్నిధిలో

17 vol

ప. నీ పాద సన్నిధిలో
నిత్య సుఖశాంతులు కలవు యేసయ్యా
ప్రాణేశ్వరా -నా ప్రాణేశ్వరా
నా ప్రాణప్రియుడా యేసయ్యా
నిత్యము నిన్నే స్తుతియింతును
॥ నీ పాద ॥

1. పడిపోయిన నా గుడారమున్
పైకిలేపి నిలిపిన ప్రభువా
చెడిన నా జీవితాన్ని
చెయ్యిపట్టుకొని - కృపలో నిలిపిన యేసయ్యా
॥ నీ పాద ॥

2. ఎడారిలాంటి నా జీవితాన్ని
సెలయేరులుగా మార్చిన దేవా
చెరగని విశ్వాస యాత్రలో
చెయ్యిపట్టుకొని - నడుపుచున్న యేసయ్యా
॥ నీ పాద ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 57. దీర్ఘ శాంతుడు

16 vol

ప. దీర్ఘశాంతుడా - కృపాతిశయము గల దేవుడా
నా దీర్ఘశాంతుడా - కృపాతిశయము గల దేవుడా
నా పాపములన్నిటినీ - పరిహరించిన పరిశుద్ధుడా
నా దోషములన్నిటినీ - తుడిచివేసిన కమనీయుడా

1. నీ సాత్వీకమే నను - గొప్ప చేసెను యేసయ్యా
నీ సహనమే నను - సేవలో నిలిపెను యేసయ్యా
నీ కృపాకనికరములు నాలో వుంచిన యేసయ్యా
॥ దీర్ఘ ॥

2. నీ దర్శనమే నను దరిచేర్చినది యేసయ్యా
నీ దయగల మాటలే నను ధైర్యపరిచెను యేసయ్యా
నీ దయాదాక్షిణ్యము నాతోడుగా నుంచిన యేసయ్యా
॥ దీర్ఘ ॥

3. నీ వాగ్ధానమే నను - స్థిరపరచినది యేసయ్యా
నీ కల్వరి ప్రేమయే - విలువనిచ్చెను యేసయ్యా
నీ కృపాసనం యెదుటనే - నన్ను చేర్చిన యేసయ్యా
॥ దీర్ఘ ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 58. పరిశుద్ధ రక్తముతో

ప. పరిశద్ధ రక్తముతో - నను కడుగుము యేసయ్యా
పావన రక్తముతో - శుద్ధీకరించుమయా

16 vol

1 నా జన్మనే ఇలలో - పాపపు జన్మయ్యా
నా బ్రతుకంతా ఇలలో - పాపపు బ్రతుకయ్యా
నీ పరిశుద్ధ రక్తముతో - నను కడుగుము యేసయ్యా
నీ పరిశుద్ధాత్మతో నను - నింపుము యేసయ్యా
॥ పరిశుద్ధ ॥

2. నిలకడలేని నా మనస్సున్ - ఎరిగిన యేసయ్యా
నీచమైన నా హృదయమును - నిర్మలపరచుమయా
స్థిరమైన నీ మనస్సు - నాకు నివ్వుము యేసయ్యా
నీ శుద్ధ హృదయమును - నాకు నొసగుము యేసయ్యా
॥ పరిశుద్ధ ॥

3. నీ పాద సాక్షిగా ఇలలో - నిలుపుమయా
నీ పాదసేవలో - నిత్యము నడుపుమయా
నీ ఆత్మ ఫలములతో - నను ఫలియింపచేయుమయా
నీ కృపా వరములతో - నను నింపుము యేసయ్యా
॥ పరిశుద్ధ ॥

రచన, స్వరపద కల్పన:

**బ్రదర్ అందనం సుధాకర్**

# 59. కృపామయుడా

16 vol

ప. కృపామయుడా
నీ కృప నాపై కురిపించుము
నీ కృప నాపై కురిపించుము
నీ కృపలో వెలగాలని - నీ కృపలో గెలవాలని
నీ కృపలో ఫలించాలని - నీ కృపలో తరించాలని

1. కృప వెంబడి కృపను - నాపై కురిపించినావు
నీ కృప నన్ను బలపరిచెను - నీ కృప నన్ను బ్రతికించెను
॥ కృపామయుడా ॥

2. కృప వెంబడి కృపలో - నన్ను వెలిగించినావు
నీ కృప నన్ను ఘనపరిచెను - నీ కృప నన్ను నడిపించెను
॥ కృపామయుడా ॥

3. కృప వెంబడి కృపతో - నన్ను అభిషేకించావు
నీ కృప నన్ను దర్శించెను - నీ కృప నన్ను వరించెను
॥ కృపామయుడా ॥

4. కృప వెంబడి కృపలో - నన్ను నిర్మించినావు
నీ కృప నన్ను హెచ్చించెను - నీ కృప నన్ను కరుణించెను
॥ కృపామయుడా ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం మనోహర్**

# 60. కన్నీళ్ళు ఏలనమ్మా

16 vol

ప. కనీళ్ళు ఏలనమ్మా - ఇమ్మానుయేలు మనకుండగా
కన్నీళ్ళు ఏలనయ్యా - ఇమ్మానుయేలు మనకుండగా
సందేహించకు - సంశయించకు
సజీవుడైన యేసయ్య మనకు - తోడుగా ఉన్నాడమ్మా

1. నీ కన్నీటి ప్రార్థనలన్నీ - కానకుండునా కరుణామయుడు
నీ ఉపవాస ప్రార్థనలన్నీ - త్రోసివేయునా ప్రేమామయుడు
నీ ప్రార్థనలన్నియూ - ఫలియింపజేయును పరమతండ్రి
నీ వేదనలన్నీ - త్వరగా తీర్చును న్యాయవంతుడు
॥ కన్నీళ్ళు ॥

2. విశ్వాస నీ జీవితాన్ని - వ్యర్థపరచడు నా యేసయ్యా
నిరీక్షణ నీ జీవితాన్ని - సిగ్గుపరచడు నా యేసయ్యా
నీ విశ్వాసమునకు - విజయమిచ్చును జయవీరుడు
నీ కోరికలన్నీ - త్వరగా తీర్చును నీతిమంతుడు
॥ కన్నీళ్ళు ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 61. క్రీస్తు ప్రేమ

16 vol

ప. క్రీస్తు ప్రేమ - ప్రజ్వలించు ప్రేమ
క్రీస్తు ప్రేమ - పరిమళించు ప్రేమ
కలువరిలోన - సిలువపైన
రక్తమునే చిందించినా ప్రేమ

1. కారుమబ్బులు కమ్మిన వేళ
కాంతి కిరణమై వెలిగిన ప్రేమ
ఆరిపోనిది క్రీస్తు ప్రేమ
ఆశా జ్యోతియై నిలిచిన ప్రేమ ॥ క్రీస్తు ప్రేమ ॥

2. క్రీస్తు ప్రేమ - నిర్మలమైనది
క్రీస్తు ప్రేమ - నిర్దోషమైనది
భేదమేమియు చూపని ప్రేమ
మహిమలో నన్ను నిలిపిన ప్రేమ ॥ క్రీస్తు ప్రేమ ॥

3. క్రీస్తు ప్రేమ - సత్యమైనది
క్రీస్తు ప్రేమ - స్వచ్ఛమైనది
ఆశ్రయ దుర్గమై - నిలిచియున్నది
నిత్యము నన్ను - నడిపించునది ॥ క్రీస్తు ప్రేమ ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం శాంతవర్ధన్**

# 62. జీవనదాత

16 vol

ప. జీవనదాత - నా యేసయ్యా
సమృద్ధి జీవం - నీవేనయ్యా
సంఘ ప్రతిరూపము నీవై
సర్వసత్యములో నడిపించుచున్నావు

అ.పి : నీ సేవే నాకు మేలాయెను
నీ కృపయే నాకు చాలును

1. నా చీకటిలో నీవే వెలుగువై
నా దు:ఖములో నీవే ఆనందమై
నా మరణములో నీవే జీవమై
నను బ్రతికించినా యేసయ్యా
నను బ్రతికించినా యేసయ్యా ॥ జీవనదాత ॥

2. నీ ప్రేమను పంచే పత్రికనై
నా సేవకు నీవే చిరునామావై
నీ పూజకు నే నైవేద్యమై
ఉండాలని కోరిక - బ్రతకాలని ఆశ
నేనుండాలని కోరిక - నే బ్రతకాలని ఆశ
॥ జీవనదాత ॥

3. నా పాటలో నీవే మధురమై
నా ప్రార్థనలో నీవే మహిమవై
నా ఆరాధనలో అభిషేకమై
ఉన్నావులే యేసయ్యా నాలో ఉన్నావులే యేసయ్యా
॥ జీవనదాత ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం ఏసన్న**

# 63. స్తుతులందుకో

16 vol

ప. స్తుతులందుకో యేసయ్యా
నా స్తుతలందుకో మెస్సీయా
నా ప్రాణం నా హృదయం నీవేనయ్యా
నా అంతరంగములో వసియించుమా ॥ స్తుతు ॥

1. ఏమిలేని నాపై - ఎందుకింత ప్రేమయా
ఏమి చూచి నన్ను - ప్రేమించినావయా
ఇంతగా ప్రేమించిన - నీ ప్రేమకు
ఏమిచ్చి నీ ఋణం నే తీర్చగలను ॥ స్తుతు ॥

2. నా దీన స్వరము - ఆలకించినావయా
నీ దివ్వ కృపలో - తలదాచుకొందును
నా కోసం నీవు భువిపై కేతించి
నా కోసం ప్రాణమునే అర్పించితివే ॥ స్తుతు ॥

3. గురిలేని జీవితం - దరి చేర్చినావయా
నా సర్వమంతా - నీకే యేసయ్యా
నా కన్నీళ్ళు నాట్యముగా మార్చినా
నా స్తుతిగీతం నీకే యేసయ్యా ॥ స్తుతు ॥

రచన, స్వరపద కల్పన :
**సిస్టర్ అందనం జెస్సి మనోహర్**

# 64. కృపలేనిదే బ్రతుకలేను

16 vol

ప. కృపలేనిదే బ్రతుకలేను
నీ కృపలేనిదే బ్రతుకలేను
కృపామయుడా - నా యేసయ్యా
నీ కృపలేనిదే బ్రతుకలేను - నీ కృపలేనిదే బ్రతుకలేను

1. నీ కృప నా అమృతమాయెను
నీ కృప నా అభిషేకమాయెను
నీ కృప నా ఆధారమాయెను
నీ కృప నా ఆనందమాయెను ॥ కృప ॥

2. నీ కృప నా ప్రాణమాయెను
నీ కృప నా ధ్యానమాయెను
నీ కృప నా జీవమాయెను
నీ కృప నా జీవనమాయెను ॥ కృప ॥

3. నీ కృప నా ఆశ్రయమాయెను
నీ కృప నా ఐశ్వర్యమాయెను
నీ కృప నా క్షేమమాయెను
నీ కృప నా పరిచర్య ఆయెను ॥ కృప ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 65. వెలుగైన యేసయ్యా

15 vol

ప. వెలుగైన యేసయ్యా నా ప్రాణ నాధుడా
నా యింటి దీపం వెలిగించినావే

1. నిరుపేద ఇంటిలోన నూనెలేని దీపంలా
అంధకారమందున పడియుంటినయ్యా
ఈ చీకటి జీవితం ఏమౌనో అనుకున్నా
నీ కృపా బాహుళ్యముతో వెలిగించినావే
॥వెలుగైన॥

2. చాటులేని ఇంటిలోన నిలువలేని దీపంలా
ఆరిపోవు చుంటిని జాలిలేని గాలికి
నా చాటు ఎవ్వరాయని ఎదురు చూచుచుంటినీ
యేసుకృప చాటునా వెలిగించి నావే
॥వెలుగైన॥

3. విడిచినా ఇంటిలోనా దిక్కులేని దీపంలా
చీకటి సంకెళ్ళే బంధించెనయ్యా
నా దీపం వెలిగించి నా చీకటి తొలగించి
నిత్యము నీ కృపలో వెలిగించుచున్నావే
॥వెలుగైన॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 66. కృపతో

15 vol

ప. కృపతో పిలిచిన ప్రభువా
నాతో నిలిచిన దేవా
ప్రాణేశ్వరా నా యేసయ్యా - ప్రాణేశ్వరా

1. అమ్మా అని పిలిపించుకొనుటకు
యోగ్యతేలేని పాపపు స్త్రీని
నిండు మనస్సుతో అమ్మా అని పిలిచి
శిక్షనుండి తప్పించితివి - గొప్ప రక్షణ నొసగితివి
ఎవరున్నారు నీ ప్రేమకు సాటి
ఎక్కడుంది నీలాంటి పిలుపు ॥కృపతో॥

2. చిన్న వయస్సులో అందరి ప్రేమకు
దూరమై నేను విలపించితిని
నిజమైన ప్రేమతో ప్రేమామయుడా
నన్ను పిలిచి ఆదరించితివి - అందరి యెదుట ఘనపరచితివి
ఎవరున్నారు నీ ప్రేమకు సాటి - ఎక్కడుంది నీలాంటి పిలుపు
॥కృపతో॥

3. అయినవారే అవమానించి - శ్రమలలో వీడి వెళ్లిపోయిరి
బ్రతుకలేనని నేననుకొనగా
జీవముగల దేవా బ్రతికించితివి - జీవ కవిలెలో చేర్చితివి
ఎవరున్నారు నీ ప్రేమకు సాటి - ఎక్కడుంది నీలాంటి పిలుపు
॥కృపతో॥

రచన, స్వరపద కల్పన :

**సిస్టర్ అందనం మేరీ సౌమ్య**

# 67. నీ సాక్షిగా

15 vol

ప. నీ సాక్షిగా నన్ను బ్రతికించుము
నీ సేవలో నన్ను నడిపించుము
ఇదే నా కోరిక - ఇదే నా ఆశయం
ఇదే నా ఆకాంక్ష

1. యేసయ్యా దర్శించగా - నా జీవితం మారెను
యేసయ్యా దీవించగా - నా జీవితం ఫలించెను
ప్రార్థింతును - ప్రకటింతును
నీలో ఒదిగి - విహరింతును ॥నీ సాక్షిగా॥

2. యేసయ్యా విడిపించగా - నా హృదయం హర్షించెను
యేసయ్యా నడిపించగా - నా మనస్సు వికసించెను
పాడెదను పొగిడెదను
నీలో ఒదిగి స్తుతియింతును ॥నీ సాక్షిగా॥

3. యేసయ్యా వెలిగించగా - నా చరితం వెలిగెను
యేసయ్యా వరమివ్వగా - నా సాక్ష్యం విరబూసెను
కీర్తింతును - ఘనపరతును
నీలో ఒదిగి - వెలిగెదను ॥నీ సాక్షిగా॥

రచన, స్వరపద కల్పన:
**బ్రదర్ అందనం మనోహర్**

# 68. అతి శ్రేష్టుడు

15 vol

ప. అతి శ్రేష్టుడా - అందుకో నా ఆరాధన
అది కాంక్షనీయుడా అందుకో నా స్తోత్రార్పణ
నీవు చేసిన ఉపకారములకు
నేనేమి చెల్లింతు మహానీయుడా

1. గాయపడిన హస్తముతో నన్ను స్వస్థపరిచావు
నీ అభయ హస్తముతో నన్ను విమోచించావు
అగ్నివంటి శ్రమలు ఆవరించినా
యెహోవా నిస్సీవై నన్ను బలపరిచావు ॥ అతి ॥

2. విశ్వాస యాత్రలో సాగిపోవుచుండగా
విసిరెను అపవాది అగ్నిబాణముల్
అపవాది నెదిరింప అండగా నిలిచావు
యెహోషాపాతువై నాకు జయమిచ్చావు ॥ అతి ॥

3. సమస్యలు ఎన్నైనా - గొప్పవి కావులే
ఇంతగొప్ప దేవుడవు నీవు నాకుండగా
సమస్యల సంకెళ్ళు తెంపివేసినావయ్యా
ఎబినేజరువై నాకు ముందు నడిచినావయ్యా ॥అతి॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 69. ఏ పాపమెరుగని

15 vol

ప. ఏ పాపమెరుగని యో పావనామూర్తి
నా పాపశాపములను భరియించినావే
ఎందుకింత ప్రేమ నాపై యేసయ్యా
ఎందుకింత త్యాగం నా కొరకు నా ప్రభువా
యేసయ్యా... యేసయ్యా... యేసయ్యా... కరుణామయా
॥ఏ పాపం॥

1. పలుమారులు నిను హింసించితిని
కొరడా దెబ్బలకు అప్పగించితిని (2)
అయిననూ నన్నూ ప్రేమించినావే
నీ ప్రేమను నాకు చూపించినావే (2)
యేసయ్యా... యేసయ్యా... యేసయ్యా... కరుణామయా
॥ఏ పాపం॥

2. విలువైన రక్తం ధారపోసినావే
సౌందర్య రూపం చెదిరిపోయెనే (2)
పాపినైన నన్ను రక్షించినావే
పరిశుద్ధుల సంఘములో నన్ను చేర్చినావే (2)
యేసయ్యా... యేసయ్యా... యేసయ్యా... కరుణామయా
॥ఏ పాపం॥

3. ఆ ఘోరమైన సిలువలో వ్రేలాడితివే
నా కొరకు ప్రాణమునే అర్పించితివే (2)
మరణమునే జయించిన మృత్యుంజయుడవు
యుగయుగములకు సజీవుడవయ్యా (2)
యేసయ్యా... యేసయ్యా... యేసయ్యా... కరుణామయా
॥ఏ పాపం॥

రచన, స్వరపద కల్పన : **బ్రదర్ అందనం శాంతవర్ధన్**

# 70. కృప సింహాసనాసీనుడా

15 vol

ప. కృప సింహాసనాసీనుడా -
నా ఆరాధనీయుడా
నీ కృపాసనం యెదుటనే -
కృప వెంబడి కృప పొందితిని
నీ కృప చాలును యేసయ్యా
నీ కృప నాకు చాలునయ్యా

1. పాతాళ ద్వారమే నాకై వేచినా
మరణపు ఉరులే ఆవరించినా
సాత్వీకమును నాకు నేర్పితివి
ఉన్నత కృపలో నిలిపితివి ॥కృప॥

2. సుడిగాలిలా శ్రమలు చెలరేగినా
ఉరుములావలె నిందలే కమ్మినా
కన్నీరు నా కంట రానీయక
శాశ్వత కృపలో నిలిపితివి ॥కృప॥

3. శత్రుసైన్యములు నన్ను చుట్టినను
సాతాను శోధనలు నన్ను బెదిరించినా
జయజీవితమును ఇచ్చితివి
యేసు కృపలో నిపితివి ॥కృప॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం ఏసన్న**

# 71. యేసయ్యా నీతోనే

15 vol

ప. యేసయ్యా - నీతోనే పయనం
నీతోనే నా జీవితం
॥యేసయ్యా॥

1. ఎండమావులెన్నో ఎదురైనా
నా అండగా నీవుంటివే
నా కన్నీరే పానము కాగా
నా దరిచేరి ఆదుకొంటివే
॥యేసయ్యా॥

2. అలసియున్న వారినెల్ల తృప్తి పరచువాడవు
క్రుంగిన వారికెల్ల - కృపజూపు వాడవు
శాశ్వత ప్రేమతో నను ప్రేమించి
విడువక నాయెడ కృపజూపినావు
॥యేసయ్యా॥

3. దు:ఖమునకు ప్రతిగా - సంతోషమిచ్చావు
విచారము తీసివేసి - ఆనందము నిచ్చావు
నేను తృప్తిపొంది - నిన్ను స్తుతియించి
నా జీవిత మంతయూ - నిన్నే కీర్తించెదన్
॥యేసయ్యా॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సాలోమోన్**

# 72. నీవే లేకపోతే

15 vol

ప. నీవే లేకపోతే నా జీవితం
ఏమౌనో యేసయ్యా
నీవు నాతో ఉన్నావు గనుకే
నేను ఇన్నేళ్ళుగా బ్రతుకుచున్నానయ్యా

1. ఎందరో నా ప్రాణం విసికించినా
నీవు నా ప్రాణమును నిమ్మళపరిచావు
అందరూ నా హృదయం గాయపరిచినా
నీవు నా గాయాలు కట్టావయ్యా
నీలాంటి ప్రేమమూర్తి నాకు ఎవరూ లేరు యేసయ్యా
నీవొక్కడవే నాకు ఉంటే చాలును
జీవించగలను చల్లగా నూరేళ్ళు ॥నీవే॥

2. ఎందరో నన్ను త్రోసివేసినా
నీ చేతులు చాచి నన్ను చేర్చుకొన్నావు
అందరూ నాపై నింద మోపినా
నా చెంతచేరి నన్ను ఆదరించినావు
నీలాంటి ప్రేమమూర్తి నాకు ఎవరూ లేరు యేసయ్యా
నీవొక్కడవే నాకు ఉంటే చాలును
జీవించగలను చల్లగా నూరేళ్ళు ॥నీవే॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం సుధాకర్

# 73. అద్వితీయుడు

ప. అద్వితీయుడా - ఆతికాంక్షనీయుడా (14 vol)
అనుదినము మాపైన కృప చూపుచున్న దేవా
నీకే మా ఆరాధన - నీకే మా ఆరాధన ॥అద్వి॥

1. అబ్రాహాము ఇస్సాకు - యాకోబుల దేవా
మా ఆదిపితరులకు - కృప చూపిన యెహోవా
మా తరతరములకు - కృప చూపుట మానని
దయగల దేవుడవు నీవే మా యేసయ్యా ॥నీకే॥

2. అఖిల లోకాలకు - అద్వితీయ దేవుడవు
పరిశుద్ధ దూతలకు - మహిమ చూపినావయ్యా
అనుదినము మాపై వాత్సల్యము చూపిన
మహిమగల రాజువు నీవే మా యేసయ్యా ॥నీకే॥

3. ఆదియంత రహితుడవు - అమరలోక తేజుడవు
ఆది అపోస్తులకు కృప చూపిన యేసయ్యా
మా జీవిత కాలమంతా కృప చూపుట మానని
కృపగల దేవుడవు నీవే మా యేసయ్యా ॥నీకే॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 74. ఏమిటో నీ దివ్య సంకల్పం

14 vol

ప. ఏమిటో నీ దివ్య సంకల్పం
ఏనాటిదో ఈ అనుబంధం
ఊహకు అందలేదయా
నా జీవితానికి నీవు చాలయా ॥ఏమిటో॥

1. చాచిన చేతులను నిర్లక్ష్యము చేసి
మనస్సీడ్చిన చోటికే మళ్లుకొంటిని
తండ్రికన్న మిన్నగా ఎదురు చూచినావు
పశ్చాత్తాపము నాలో కలిగించినావు
నీ ఒడిలో నన్ను చేర్చుకొన్నావు ॥ఏమిటో॥

2. శాశ్వత ప్రేమను అలక్ష్యము చేసి
వేదించిన దారికే దరలిపోతిని
తల్లికన్న మిన్నగా ప్రేమించినావు
రక్షణానందము కలిగించినావు
నిత్యజీవమును నాకొసగినావు ॥ఏమిటో॥

3. ఆనంద పురమును నిర్లక్ష్యము చేసి
యాతన స్థలమునకు చేరువైతిని
జీవాధిపతివై బ్రతికించినావు
జీవముగల సంఘములో నన్ను చేర్చినావు
జీవజలములు నాకొసగినావు ॥ఏమిటో॥

రచన, స్వరపద కల్పన :

**సిస్టర్ అందనం మేరీ సామ్య**

# 75. నీవే నాకు ఆధారం

14
vol

ప. నీవే నాకు ఆధారం నా యేసయ్యా
నీవే నాకు ఆదరణ నా యేసయ్యా
ఆధారం నీవే ఆధారం
ఆదరణ నీవే ఆదరణ ॥నీవే॥

1. ఘోరపాపినైన నన్ను క్షమియించినావు
భారమైన జీవితాన తోడుగా నిలిచావు
నీ చెంతనే నను చేర్చుకొన్నావు
నీ కరుణలో కడతేర్చు యేసయ్యా
నన్ను కడతేర్చు యేసయ్యా ॥నీవే॥

2. ఏ దారి కానరాక తారాడుచున్నాను
దిక్కులేని పక్షినై విలపించుచున్నాను
నా ఎదుటనే నిలిచియున్నావు
నీ ప్రేమ ఒడిలో నను మోసినావు
నను మోసినావు ॥నీవే॥

3. ఈ జీవిత సమరములో పోరాడుచున్నాను
నా జీవిత యాత్రలో నిరీక్షించుచున్నాను
నా పక్షమై జయమిచ్చినావు
నీ మహిమలో నన్ను నింపినావు
నన్ను నింపినావు ॥నీవే॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం మనోహర్**

# 76. దీపానికి నూనె

14 vol

ప. దీపానికి నూనె ఎంత ముఖ్యమో
మనిషికి దేవుడు అంత ముఖ్యము
నూనెలేని దీపం ఆరిపోవును
దేవుడు లేని మనిషి చెడిపోవును
ఓ మానవా - ఈ సత్యం గ్రహియించవా
ఓ మానవా - యేసయ్యను కలిగి జీవించవా
॥దీపానికి॥

1. వెండి బంగారములు - దీపం వెలిగించునా
సిరి సంపదలు - మనిషిని బ్రతికించునా
దీపం వెలిగించుటకు - నూనె కావాలి
మనిషిని బ్రతికించుటకు - దేవుడు కావాలి ॥దీపానికి॥

2. చాటులేని చోటునా - దీపం వెలుగునా
దేవుడు లేని మనిషి - క్షేమముగా బ్రతుకునా
దీపం వెలిగించుటకు నూనె కావాలి
మనిషిని బ్రతికించుటకు - దేవుడు కావాలి ॥దీపానికి॥

3. నా జీవిత దీపం - వెలిగించిన దేవుడు
నీ జీవిత దీపం - వెలిగించక మానడు
లోకానికి వెలుగైన యేసయ్య ఉన్నాడు
యేసయ్య వెలుగులో పయనించు మానవా ॥దీపానికి॥

**రచన, స్వరపద కల్పన :**

**బ్రదర్ అందనం సుధాకర్**

# 77. నిత్యుడవగు తండ్రి

14 vol

ప. నిత్యుడవగు తండ్రి నా యేసయ్యా
సమాధాన అధిపతివి నీవేనయ్యా
భజియించెదను - కొనియాడెదను
స్తుతియించెదను - నీ నామమున్ ॥నిత్యుడవగు॥

1. పదివేల మందిలో అతి సుందరుడా
సౌందర్యవంతుడా నా యేసయ్యా
మహోనీయుడవు మహిమోన్నతుడవు
స్తుతి ఘన మహిమలు నీకేనయ్యా ॥నిత్యుడవగు॥

2. పరలోకమందు వేవేల దూతలతో
కొనియాడబడుచున్న మా యేసయ్యా
ఆరాధనీయుడా ఆరాధింతును
పరవసింతును నీలోనే ॥నిత్యుడవగు॥

3. తరతరములలో యుగయుగములకు
పూజార్హుడవు నీవేనయ్యా
పూజనీయుడా పూజకర్హుడా
పూజింతు నిన్నే నా యేసయ్యా ॥నిత్యుడవగు॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం శాంతవర్ధన్**

# 78. పరమ వైద్యుడా

14 vol

ప. పరమ వైద్యుడా - పరిశుద్ధాత్ముడా
నా స్తుతి కీర్తనకు పూజ్యనీయుడా
నిన్న నేడు ఏకరీతిగా ఉన్న యేసయ్యా
మాతో ఉన్న యేసయ్యా ॥పరమ॥

1. నీ గాయములలో స్వస్థతలు
నీ రక్తములో రక్షణయు
నీ రెక్కల నీడలో ఆరోగ్యమును
నీ కృపచేతనే కలుగుచున్నవి
మాకు కలుగుచున్నవి ॥పరమ॥

2. నీ నామములో అద్భుతము
నీ వాక్యములో నెమ్మదియు
నీ సిలువ త్యాగములో జయజీవితము
నీ ప్రేమ చేతనే కలుగుచున్నవి
మాకు కలుగుచున్నవి ॥పరమ॥

3. నీ కుడి చేతిలో దీర్ఘాయువు
నీ ఎడమ చేతిలో కీర్తి ఘనతలు
నీ కనుచూపులో మనోధైర్యము
నీ మహిమ చేతనే కలుగుచున్నవి
మాకు కలుగుచున్నవి ॥పరమ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం ఏసన్న**

# 79. స్తుతి యాగము

14 vol

ప. స్తుతి యాగము చేసెదన్
స్తోత్ర గీతాలు పాడెదన్
పదితంతుల సితారాతో
పరలోక దూతల గానముతో
పరిశుద్ధుడు - పరిశుద్ధుడు
పరిశుద్ధుడని పాడి కొనియాడెదన్

1. దహన బలులు ఇష్టము కాదు
నైవేద్యములు కోరనులేదు
విరిగిన మనస్సే బలియాగముగా
నలిగిన హృదయం నైవేద్యముగా ॥స్తుతి॥

2. వేల నదులంత తైలము కాదు
వేవేల అర్పణలు కోరనులేదు
అనుదిన స్తుతి ఆరాధనతో
జిహ్వ బలులతో కీర్తించెదా ॥స్తుతి॥

3. సజీవ యాగముగా సమర్పణ కలిగి
ఆత్మీయ సంగీత స్వరములతో
పూర్ణ హృదయముతో ఆరాధింతును
పూర్ణ మనస్సుతో స్తుతియింతును ॥స్తుతి॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సాలోమోన్**

# 80. గతకాలమంతా

14 vol

ప. గతకాలమంతా కాచినావు దేవా
సదాకాలము మమ్ము కాపాడుమయ్యా
సంవత్సరాది నుండి సంవత్సర అంతము వరకు
నీ కృపతో మమ్ముకాపాడుమయ్యా ॥గత॥

1. నీ ఆజ్ఞలన్నీ మా హృదయమందు
భద్రము చేయుటకు నీ ఆత్మనిమ్ము
దీర్ఘాయువు మాకు దయచేయుమయ్యా
సుఖజీవ సంవత్సరములు దయచేయుమయ్యా ॥గత॥

2. నీ ఆలయములో చిరకాలము మేము
జీవించునట్లు కృప చూపుమయ్యా
నీయందు మేము భయభక్తి కలిగి
వర్ధిల్లునట్లు నడిపించుమయ్యా ॥గత॥

3. నీ అభిషేకం నీ పాద సేవలో
విస్తరించునట్లు దయచూపుమయ్యా
నీ అడుగు జాడలలో నిన్ను వెంబడించుచూ
నీ సేవ చేయుటకు నేర్పించుమయ్యా ॥గత॥

రచన, స్వరపద కల్పన:

**బ్రదర్ అందనం సుధాకర్**

# 81. సమర్ధవంతుడు

13 vol

ప. నా సమర్ధవంతుడా
నా శక్తిమంతుడా
నీకసాధ్యమైనది ఏదీ లేదయ్యా
నీకు సమస్తము సాధ్యమే యేసయ్యా
హల్లెలూయా - హల్లెలూయా (4) ॥నా॥

1. ఎక్కలేనంత కొండపైకి నను ఎక్కించిన యేసయ్యా
ప్రార్ధన శిఖరముపై నను స్థిరపరచిన యేసయ్యా
రూపాంతరము పొందించి
నీ రూపముగా నను మార్చితివి
హల్లెలూయా - హల్లెలూయా (4) ॥నా॥

2. ఏడంతలుగా అగ్నిగుండం - మండుచుండినను
ఇమ్మానుయేలుగా మాకు తోడుగా నిలిచితివి
ఆశ్చర్య కార్యము జరిగించి
అనంత స్తోత్రాలు పొందితివి
హల్లెలూయా - హల్లెలూయా (4) ॥నా॥

3. ఎంతటి మనుష్యులకైనా - అన్నీ సాధ్యము కాదయ్యా
నీకసాధ్యమైనది ఏదీ లేదయ్యా
నీ ఒక్కడవే ఘనకార్యములు
చేయగలిగిన దేవుడవు
హల్లెలూయా - హల్లెలూయా (4) ॥నా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 82. అర్పించితిన్

13 vol

ప. అర్పించితిన్ నా జీవితము
నిలువెల్ల నీకే యేసయ్యా
నడుపుమా నీ బాటలో
నిలుపుమా నీ సేవలో
ఆరాధన - ఆరాధనా
ఆరాధాన - స్తుతి ఆరాధన

1. నీ పరిశుద్ధ జీవితం పాపినైన నాకై
ఆ ఘోర సిలువలో బలిచేసినావయ్యా
నేనేమి నీకు చెల్లింపగలనయ్యా
అందుకో యేసయ్యా ఈ దీన జీవితం
నా యేసయ్యా - నా యేసయ్యా ॥అర్పించితిన్॥

2. పాపశాపముల నుండి విడిపించినావు
పరిశుద్ధ జీవితం నాకిచ్చినావయ్యా
నీ ఋణము నేను తీర్చుకోలేనయ్యా
నీకై నేను జీవించెదనయ్యా
నా యేసయ్యా - నా యేసయ్యా ॥అర్పించితిన్॥

3. నమ్మదగని నన్ను నమ్మినావు యేసయ్యా
నీ గొప్ప పరిచర్యను అప్పగించినావయ్యా
కృప చూపుమా నమ్మకముగా నుండుటకు
నీ సాక్షిగా బ్రతికెదనయ్యా
నా యేసయ్యా - నా యేసయ్యా ॥అర్పించితిన్॥

రచన, స్వరపద కల్పన : **సిస్టర్ అందనం మేరీ సామ్య**

# 83. నా గుండె నాలో

13 vol

ప. నా గుండె నాలో మండుచున్నది
నా అంతరంగం క్షోభిల్లుచున్నది
నా కన్నీరే ఏరులై పారెను
నా జనుల నాశనం చూడగా ॥నా గుండె॥

1. త్రోవ తప్పిన జనులెందరో
త్రోసివేయబడిరెందరో
దరికి చేరే వారెందరు ?
యేసు దారి చెప్పేదెందరు ? ॥నా గుండె॥

2. గాయపడిన జనులెందరో
గమ్యం తెలియని ప్రజలెందరో
పరము చేరే వారెందరు ?
యేసు పేరు చెప్పేదెందరు ? ॥నా గుండె॥

3. రక్షణలేని జనులెందరో
స్వస్థత లేని ప్రజలెందరో
ప్రభువును చేరె వారెందరు ?
యేసు ప్రేమ పంచేదెందరు ? ॥నా గుండె॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం మనోహర్**

# 84. నీవలె నన్ను ప్రేమించువారు

ప. నీవలె నన్ను ప్రేమించువారు ఎవరు యేసయ్యా
నీవలె నన్ను క్షమియించు దేవుడు ఎవరూ లేరయ్యా
నీవే నా నిజ దేవుడవు
నీకు సాటి ఎవరూ రారయ్యా ॥నీవలె॥

13 vol

1. పాపిపైన రాళ్ళు విసిరి
ప్రాణము తీయును ఈ లోకము
పాపి కొరకు ప్రాణము నిచ్చిన
నీకు సాటి ఎవరు యేసయ్యా
నీకు సాటి ఎవరూ రారయ్యా ॥నీవలె॥

2. చీకటి నుండి వెలుగులోనికి
నను నడిపించిన తేజోమయుడా
పరిశుద్ధులలో నన్ను చేర్చిన
నీకు సాటి ఎవరు యేసయ్యా
నీకు సాటి ఎవరూ రారయ్యా ॥నీవలె॥

3. కామక్రోధ మధ మత్సరములు
జయించిన జయ వీరుడవు
మరణము గెలిచిన మహా వీరుడా
నీకు సాటి ఎవరు యేసయ్యా
నీకు సాటి ఎవరూ రారయ్యా ॥నీవలె॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 85. నా జ్ఞాపకాలలో

13 vol

ప. నా జ్ఞాపకాలలో
నిలిచియుండు యేసయ్యా
నా హృదయ ఆలోచనలో
వసియించు యేసయ్యా ॥నా॥

1. నిను నమ్మిన నన్ను చేయి విడువకు
నా చేయి పట్టి నన్ను నడిపించు యేసయ్యా
ఈ లోక పాపము నుండి తప్పించుము
ఈ లోక శాపము నుండి విడిపించుము ॥నా॥

2. సాతాను సహవాసములో పడనీయకయ్యా
నీ సత్య వాక్యములో నను నిలుపుమయ్యా
సాతాను కోరల నుండి తప్పించుము
శాపాల ఊబి నుండి విడిపించుము ॥నా॥

3. నా బ్రతుకు బాటలో నిన్ను చేరినాను
నా మలిన జీవితం ఇక మోయలేను
నా మంచి స్నేహితుడు నీవే నా యేసయ్యా
నీలాంటి స్నేహితుడు నాకెవరూ లేరయ్యా ॥నా॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం శాంతవర్ధన్**

# 86. శిల్పకారుడా

13 vol

ప. శిల్పకారుడా - నా యేసయ్యా
మలచితివే నన్ను నీ రూపములో
శిలనైన నన్ను నీ పోలికలో
శిల్పకారుడా నా యేసయ్యా ఆ... ఆ... ఆ...॥శిల్ప॥

1. నిషేధింపబడిన రాయినై
పారవేయబడినానయ్యా
శిల్పకారుడా నా యేసయ్యా
మూలకు తలరాయిగా నియమించినావు ॥శిల్ప॥

2. శిథిలమైన శిలవలె ఉంటిని
సిలువ రక్తముతో చిత్రించినావు
మూగబోయిన హృదయ వీణలో
మధుర గీతములు పలికించినావు ॥శిల్ప॥

3. ఏ రూపము లేని నన్ను నీవు
నీ రూపములో నిర్మించినావు
ఆత్మాభిషేకముతో అలంకరించి
పరిశుద్ధాత్మతో నడిపించుచున్నావు ॥శిల్ప॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం ఏసన్న**

# 87. ఓ క్రైస్తవ సంఘమా

13 vol

ప. ఓ క్రైస్తవ సంఘమా... ఆ... ఆ...
శ్రీ యేసుని చేరుమా
మాదిరికరముగా జీవించుమా
యేసును బోలి బ్రతుకుమా (2)
నా యేసును బోలి బ్రతుకుమా ॥ఓ క్రైస్తవ॥

1. ప్రతి ఉదయం ప్రార్థన చేయుమా
పరిశుద్ధ వాక్యం ధ్యానించుమా
శ్రీ యేసే క్రీస్తని ప్రకటించుమా
సిలువ సాక్షిగా జీవించుమా ॥ఓ క్రైస్తవ॥

2. పరిశుద్ధాత్మను పొందుమా
పరిశుద్ధ జీవితం జీవించుమా
పొరుగు వారిని ప్రేమించుమా
శత్రువు కొరకై ప్రార్థించుమా ॥ఓ క్రైస్తవ॥

3. పరిశుద్ధ దినమును పాటించుమా
పరిశుద్ధ దేవుని ఆరాధించుమా
పరిశుద్ధ సంఘము చేరుమా
పరలోక రాజ్యం పొందుమా ॥ఓ క్రైస్తవ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సొలొమోన్**

# 88. నీ రూపం

13 vol

ప. నీ రూపం నేను చూడాలని
నీతో మాటలాడాలని
నా కన్నీళ్లతో నీ పాదాలను
కడిగి నే ముద్దాడాలని
నా దీన ప్రార్థన యేసయ్యా
నా ఆశను తీర్చుమయా ॥నీ రూపం॥

1. లోకములో ఎటు చూచినా పాపమే కనబడుచున్నది
ఎవరితో మాటలాడినా స్వార్థమే వినబడుచున్నది
నీ ఒక్కడవే పరిశుద్ధుడవు నిన్ను నేను చూడాలయ్యా
నిన్ను చూచు భాగ్యము - నా కన్నులకు దయచేయుమయా
॥నీ రూపం॥

2. ఎవరు నా మనస్సు నెరిగి ప్రేమతో మాట్లాడగలరు
ఎవరు నా హృదయము నెరిగి - దయతో ఆదరించగలరు
నీ ఒక్కడవే నా మనస్సెరిగిన దేవుడవు -నీవు నాకు కావాలయ్యా
నీవు నాతో మాట్లాడుము నా జీవితమే ధన్యమగును
॥నీ రూపం॥

3. నిన్ను చూడకుండా క్షణమైనా నే ఉండలేనయా
నీతో మాట్లాడకుండా ఇలలోనే బ్రతుకలేనయా
నా కొరకై గాయపడిన నీ పాదాలనే చూడాలయ్యా
నీ పాదాల మీదనే నా ప్రాణం విడువాలయ్యా
॥నీ రూపం॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 89. మహోఘనుడు

12
vol

ప. మహో ఘనుడా - మహోన్నతుడా
నా హృదయములో వసియించువాడా
మహిమ నీకే యేసయ్యా
ఘనత నీకే యేసయ్యా ॥మహో॥

1. నా బలహీనమైన బ్రతుకును
నీ ఘనమైన పాత్రగా చేసినావు
గగన తలాలలో నేను విహరించుచూ
ఘనమైన నీ సేవను సర్వలోకాన ప్రకటింతును
ఘనుడా మహో ఘనుడా
మహిమ నీకే యేసయ్యా ఘనత నీకే యేసయ్యా ॥మహో॥

2. నా మూయబడిన ద్వారములన్
నీ కరములు చాపి తెరచినావు
రాజ వంశములో నన్ను చేర్చిన మహారాజా
యాజకత్వమును నాకు నేర్పిన యేసయ్యా
ఘనుడా మహో ఘనుడా
మహిమ నీకే యేసయ్యా ఘనత నీకే యేసయ్యా ॥మహో॥

3. నా ఊహకందని జీవితమును
నీ ఉన్నత కృపలో నిలిపినావు
ఊపిరి ఉన్నంత వరకు ఉన్నతమైన నీ సేవను
ప్రాణమున్నంత వరకు పాడి కొనియాడి ఘనపరతును
ఘనుడా మహో ఘనుడా
మహిమ నీకే యేసయ్యా ఘనత నీకే యేసయ్యా ॥మహో॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# ౨౦. విడిపించిన నా దేవుడు

12 vol

ప. విడిపించిన నా దేవుడు
నడిపించును నన్ను కడవరకు
ఎడబాయని తన దక్షిణ హస్తం
నాకు తోడుగా నుంచి నడిపించును
నన్ను నడిపించును ॥ విడిపించిన॥

1. ఆపదలెన్నైనా అలసిపోను నేను
అడుగడుగున కాపాడే నా దేవుడుండగా
కునుకడు - నిదురపోడు
నన్ను నడిపించే నా యేసుడు ॥ విడిపించిన ॥

2. నా దేవుడైన యెహోవా హస్తం
నాకు తోడుగా నుండి నడిపించును
కోరిన రేవునకే - నే కోరిన రేవునకే
నన్ను నడిపించును నా యేసుడు ॥ విడిపించిన ॥

3. నా రక్షకుడైన యేసయ్య వాక్యం
నా త్రోవకు వెలుగై నడిపించును
క్షణమైనా - ఒక దినమైనా
నన్ను విడిచిపోడు నా యేసుడు ॥ విడిపించిన ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# ౭౹. నా యేసు రాజా

12 vol

ప. నా యేసు రాజా స్తోత్రము
నా ప్రాణ ప్రియుడా స్తోత్రము
నీకే స్తోత్రము - నీకే స్తోత్రము (2)
నీకే స్తోత్రము - నీకే స్తోత్రము ॥ నా యేసు ॥

1. సర్వము సమకూర్చినావే - నీకే స్తోత్రము
అన్నియు చూచినావే - నీకే స్తోత్రము
యెహోవా యీరే స్తోత్రము
నను చూచినావే స్తోత్రము
నీకే స్తోత్రము - నీకే స్తోత్రము ॥ నా యేసు ॥

2. స్వస్థత చేకూర్చినావే - నీకే స్తోత్రము
వ్యాధులు తొలగించినావే - నీకే స్తోత్రము
యెహోవా రాఫా స్తోత్రము
బలపరచినావే స్తోత్రము
నీకే స్తోత్రము - నీకే స్తోత్రము ॥ నా యేసు ॥

3. నా జనులతో ఉంటివే - నీకే స్తోత్రము
నాతో ఉంటివే - నీకే స్తోత్రము
ఇమ్మానుయేలు స్తోత్రము
తోడైన దేవా స్తోత్రము
నీకే స్తోత్రము - నీకే స్తోత్రము ॥ నా యేసు ॥

రచన, స్వరపద కల్పన:

**బ్రదర్ అందనం మనోహర్**

# 92. నీ జీవితం ఎలా

12 vol

ప. నీ జీవితం ఎలా బ్రతుకుచున్నావు
నీ బ్రతుకులో ఏమి చేయుచున్నావు
యోచించు నీవు ఓ సోదరా
ఆలోచించు నీవు ప్రియ సోదరీ ॥ నీ జీవితం ॥

1. కాకిలాగ లోకములో బ్రతుకుచూ ఉన్నావా
అసహ్యమైన బ్రతుకులో విసికిపోవుచున్నావా
పరిశుద్ధుడైన యేసయ్యను చేరుకో
పావురములా నీ బ్రతుకు శ్రేష్టముగా మార్చుకో
॥ నీ జీవితం ॥

2. గొంగలి పురుగులా బ్రతుకుచూ ఉన్నావా
అందరికి నీ బ్రతుకు అసహ్యముగున్నదా
మహనీయుడైన యేసయ్యను చేర్చుకో
సీతాకోక చిలుకలా నీ రూపం మార్చుకో
॥ నీ జీవితం ॥

3. బ్రతుకు నీకు బరువైపోయి విసికిపోయి ఉన్నావా
బ్రతుకు మీద ఆశలు వీడి మృతిని కోరుచున్నావా
చనిపోయిన వారిని బ్రతికించిన యేసయ్యా
నూరేళ్ళు చల్లగా నిన్ను బ్రతికించును
॥ నీ జీవితం ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# ౯౩. నా మట్టుకైతే

12 vol

ప. నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే
చావైతే నాకెంతో లాభము
నే చావను సజీవుడనై
యేసయ్య ప్రేమను ప్రకటింతును
నా యేసయ్య ప్రేమను ప్రకటింతును
॥ నా మట్టుకైతే ॥

1. గొల్గోతాపై సిలువ మ్రానులో
నా కొరకు ప్రాణమిచ్చిన యేసయ్యా
ఏమిచ్చి నీ ఋణం నే తీర్చగలను
ఏ రీతిగా వర్ణింతును
ప్రభు ఏ రీతిగా వర్ణింతును ॥ నా మట్టుకైతే ॥

2. పాపులలో ప్రధాన పాపినైన
తన కృప చేత నన్ను రక్షించెను
యేసయ్య ప్రేమ నాలో వికసించెనే
యేసయ్య ప్రేమ నాలో పరిమళించెనే
నా యేసయ్య ప్రేమ నాలో పరిమళించెనే
॥ నా మట్టుకైతే ॥

3. తన కృప చేత నన్ను పిలిచి
తన సేవలో నన్ను స్థిరపరచెను
దిక్కులేని నాకు తోడై నిలిచి
నీ చెంతకు నన్ను చేర్చుకొంటివే
ప్రభు నీ చెంతకు నన్ను చేర్చుకొంటివే ॥ నా మట్టుకైతే
॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం శాంతవర్ధన్**

# 94. నీవే యేసు నీవే

12 vol

ప. నీవే యేసు నీవే నా ప్రాణ ప్రియుడవు
నీవే నా రక్షకుడవు - నీవే నా రక్షణ కోట
నీవే నీవే నా అతిశయము ॥నీవే॥

1. పర్వతములును తొలగిపోయిన
మెట్టలన్నియు తత్తరిల్లిన
నా కృప నిన్ను విడిచిపోదనీ
అభయమిచ్చిన ఆరాధ్యదైవం ॥నీవే॥

2. నీ ప్రక్కన వెయ్యిమంది పడినను
నీ కుడి ప్రక్క- వే-వేలు కూలిన
ఏ అపాయము నీకు రాదనీ
అభయమిచ్చిన ఆరాధ్యదైవం ॥నీవే॥

3. భూమ్యాకాశముల్ గతియించినను
నా మాటలలో పొల్లు పోదనీ
శాశ్వతమైనది నా మాటేయనీ
అభయమిచ్చిన ఆరాధ్యదైవం ॥నీవే॥

**రచన, స్వరపద కల్పన:**

**బ్రదర్ అందనం సుధాకర్**

# ౧౫. నూతన యెరూషలేమ్

12 vol

ప. నూతన యెరూషలేమ్
ఆ దివ్య నగరము - మహిమ గల సంఘమే
తేజోమయుల నివాస స్థలమే
నేనందులో సంచరించెదన్ ॥ నూతన ॥

1. సువర్ణ వీధులు - ముత్య పునాదులు
రత్న ప్రాకారముల్
ఆది సంభూతుడా - అల్ఫా ఓమేగా
ఆత్మ స్వరూపుడా ఆరాధించెదను ॥ నూతన ॥

2. సూర్యుడు చంద్రుడు అక్కరలేని
మహిమ గల దేశమే
ఏడుపు దు:ఖము మరణము లేని
మృత్యుంజయుల నిత్యత్వమే ॥ నూతన ॥

3. దూత గణముల్ పరిశుద్ధ సేనలు
ఆది అపొస్తలులతో
సైన్యములకధిపతి సర్వాధికారి
సాగిలపడి నిన్ను పూజించెద ॥ నూతన ॥

రచన, స్వరపద కల్పన:
**బ్రదర్ అందనం సొలోమోన్**

# 96. యేసయ్యా నా మంచి వ్యవసాయకుడా

12 vol

ప. యేసయ్యా ఆ... ఆ...
నా మంచి వ్యవసాయకుడా
కంచె గల తోటలో స్థిరపరచినావా
ఫలియించెదా నూరంతలుగా
వికసించెదా నీ కృపలో ॥ యేసయ్యా ॥

1. నిజమైన ద్రాక్షావల్లివి నీవే
నీలో ఫలియించు తీగెను నేనే
ఆకువాడక చిగురించెద
కాపు మానక ఫలియించెద ॥ యేసయ్యా ॥

2. జీవజలముల నది ఊటవు నీవే
నీ ఓరన నాటబడిన కొమ్మను నేనే
వెట్ట కలిగిన భయమొందను
వర్షింపకున్నా చింతనొందను ॥ యేసయ్యా ॥

3. జీవాధిపతివైన దేవుడ నీవే
నా నిత్యజీవమునకు దాతవు నీవే
తరతరములు నీతో జీవింతును
యుగ యుగములు నీతో ఆనందింతును
॥ యేసయ్యా ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం ఏసన్న**

# 97. నా స్తుతి సింహాసనం

11
vol

ప.	నా స్తుతి సింహాసనం
నీకే నీకే నీకే యేసయ్యా
నా స్తుతి ఆరాధన
నీకే నీకే నీకే యేసయ్యా
నా ప్రాణమా - నా గానమా
నా సర్వశక్తుడా - నా సర్వమా	॥ నా ॥

1.	అస్తమించని సూర్యుడు నీవే
క్షీణించని చంద్రుడు నీవే
నిత్యమైన వెలుగువు నీవే యెహోవా
నా రాజువు - నా రక్షకుడా
నీవే నీవే నీవే యేసయ్యా	॥ నా ॥

2.	రాజులకు రాజువు నీవే
ప్రభువులకు ప్రభుడవు నీవే
దేవాధి దేవుడవు నీవే యెహోవా
నా రాజువు - నా రక్షకుడా
నీవే నీవే నీవే యేసయ్యా	॥ నా ॥

3.	పాపులకు రక్షకుడవు నీవే
రోగులకు వైద్యుడవు నీవే
మృత్యుంజయుడవు - నీవే యేసయ్యా
నా రాజువు - నా రక్షకుడా
నీవే నీవే నీవే యేసయ్యా	॥ నా ॥

4.	ఎన్నికలేని నన్ను పిలిచావే
బలమైన జనముగా మార్చావే
సైన్యములకు అధిపతివి నీవే యెహోవా
నా రాజువు - నా రక్షకుడా
నీవే నీవే నీవే యేసయ్యా	॥ నా ॥

రచన, స్వరపద కల్పన : బ్రదర్ అందనం సుధాకర్

# 98. నా హృదయం ఉల్లసించెనే

11 vol

ప. నా హృదయం ఉల్లసించెనే
నా యేసుని మేళ్లతో
నా మనస్సు ఆనందించెనే
నా ప్రభువును చూడగా

1. విలువలేని నాకు విలువనిచ్చెనే
సిలువలో నాకై ప్రాణమర్పించెనే
యేసుతో నుండుటయే ఎంతో భాగ్యము
నా యేసుకు మాత్రమే నేను సొంతము ॥ నా ॥

2. తిరస్కరింపబడిన నన్ను దృష్టించెనే
హద్దులు లేని ప్రేమతో ఆదరించెనే
యేసుతో నుండుటయే ఎంతో భాగ్యము
నా యేసుకు మాత్రమే నేను సొంతము ॥ నా ॥

3. నా దు:ఖమంతయు ఎగిరిపోయెనే
నాధుని పాద సన్నిధి నాకు ఆశ్రయం
యేసుతో నుండుటయే ఎంతో భాగ్యము
నా యేసుకు మాత్రమే నేను సొంతము ॥ నా ॥

రచన, స్వరపద కల్పన :
**సిస్టర్ అందనం మేరి సామ్య**

# ౨౨. స్తుతియించినా

11
vol

ప. స్తుతియించినా నా ఆశ తీరదు
కీర్తించినా నీ ఋణము తీరదు
నా హృదయ ఆలయాన కొలువైన యేసయ్యా
నీకు సాటి ఎవరయ్యా ॥స్తుతి॥

1. నా కోసమే నీ మహిమ విడిచావు
ఆ మహిమలో నన్ను చేర్చినావు
ఏమి త్యాగమో యేసయ్య నాపై
వరదూతలైన వర్ణించలేరయా ॥స్తుతి॥

2. నా కోసమే నీ సిలువ మోశావు
ఆ సిలువలో నన్ను విడిపించావు
ఏమి బంధమో యేసయ్య నాపై
ధర నరులైన వివరింపలేరయా ॥స్తుతి॥

3. నా కోసమే నీ ఆత్మనిచ్చావు
ఆ ఆత్మలో నన్నాదరించావు
ఏమి చిత్తమో యేసయ్య నాపై
ఏమి చేసి కొనియాడనయ్యా ॥స్తుతి॥

4. నా కోసమే నీ ప్రేమ పంచావు
ఆ ప్రేమలో నన్ను మురిపించావు
ఏమి ఇష్టమో యేసయ్య నాపై
ఇల ఎవరైనా ప్రేమింపలేరయా ॥స్తుతి॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం మనోహర్**

# 100. ఎంత జాలి యేసయ్యా

11 vol

ప. ఎంత జాలి యేసయ్యా నీకు
ఎంత కరుణ యేసయ్యా నీకు నాపైన
ఇంతయని అంతింతయని
వర్ణింపలేను నీ ప్రేమను ॥ఎంత॥

1. విద్యలేని మొద్దునైన నన్ను
నీ చెంతజేర్చి ఇంతవాణ్ణి చేశావు
పెంటకుప్ప పైనున్న నన్ను
బహుప్రేమ చూపి పైకి లేవనెత్తావు
నీ వార్తనే చాటింపగా - సువార్తనే ప్రకటింపగా
నీ బాటలో నన్ను నడుపుచున్నావు ॥ఎంత॥

2. బంధువులే నన్ను వెలివేసినా
నా తండ్రివై నన్ను ఆదుకొన్నావు
స్నేహితులే దూరమై పోయినా
నా దుర్గమై నన్ను చేరదీశావు
నీ వార్తనే చాటింపగా - సువార్తనే ప్రకటింపగా
నీ సేవలో నన్ను నడుపుచున్నావు ॥ఎంత॥

3. పడియున్న నా స్థితి గమనించి
నా ప్రభుడవై పైకి లేవనెత్తావు
దిక్కులేని వాడనని తెలిసి
నీ ప్రక్కలో నన్ను చేర్చుకొన్నావు
నీ నామము ఎంత మధురము
నా జీవితం ఆనందమే
నీ చరణాల చెంత నేనుండగా ॥ఎంత॥

రచన, స్వరపద కల్పన : **బ్రదర్ అందనం సుధాకర్**

# 101. యేసయ్యా నీ కృపతో

ప. యేసయ్యా నీ కృపతో
నన్ను పిలిచిన యేసయ్యా
నీవు ఏర్పరచిన ఈ దినమందు
ఉత్సహించి పాడెదను
హల్లెలూయా ఆమేన్ హల్లెలూయా
హల్లెలూయా యేసయ్యకే (2)
॥ యేసయ్యా ॥

1. నా దుఃఖ దినములు సమాప్తి చేసి
సంతోష దినములు నిచ్చితివే
దివిలోని నీకృపను
భువిలో నాపై చూపితివే ॥ యేసయ్యా ॥

2. నా దుఃఖ స్వరమును ఆలకించి
ఆనంద స్వరముగా మార్చితివే
ఆశ్చర్యకరుడా నీ కృపను
అనుదినం పాడెదను ॥ యేసయ్యా ॥

3. నా దుఃఖ వస్త్రములను తీసివేసి
రక్షణ వస్త్రములను నిచ్చితివే
రక్షకుడా నీ కృపను
రాజుల యెదుట పాడెదను ॥ యేసయ్యా ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 102. పరమ కుమ్మరి

11 vol

ప. పరమ కుమ్మరీ - పరమ కుమ్మరీ ॥2॥
తండ్రి కుమార - పరిశుద్ధాత్ముడా
నా తండ్రికుమార - పరిశుద్ధాత్ముడా
నీవేనయ్యా నీవేనయ్యా
నీవేనయ్యా - నా యేసయ్యా

1. నీ సారెపై నేను జిగటమన్నయ్యా
ఎన్నోమారులు విడిపోతినయ్యా
విసుగు చెందక విసరివేయక
నీ ప్రతిరూపముగా చేసితివయ్యా ॥పరమ॥

2. నీ చేతిలో నేను కుండనయ్యా
ఎన్నోమారులు పడిపోతినయ్యా
పనికిరానని పారవేయక
నూతన పాత్రగా చేసితివయ్యా ॥పరమ॥

3. నీ చేతిలోనేను పాత్రనయ్యా
ఎన్నో వరములతో నింపితివయ్యా
ఆశ్చర్యములు అద్భుతములు
నీకొరకై నాలో చేసితివయ్యా ॥పరమ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం ఏసన్న**

# 103. సాగిపోయెదా

ప. సాగిపోయెదా ఈ ఆత్మీయ పరుగు పందెములో
సాగిపోయెదా నా ప్రియుడు యేసయ్యతో
వెనకున్న వాటిని మరచి
ముందున్న వాటికై సాగెదా ॥సాగి॥

11 vol

1. శత్రువులెందరో లేచినా
సాతాను శోధన రేగినా
అభిషిక్తుడైన యేసుతో
అంతమువరకు సాగెదా... ॥సాగి॥

2. ఆత్మీయులెందరో మరచినా
ఆప్తులు మిత్రులు దూరమైనా
ఆదరణకర్తయిన యేసుతో
అన్నివేళల సాగెదా... ॥సాగి॥

3. కష్టములెన్నో కలిగినా
నష్టములెన్నో వచ్చినా
నజరేయుడైన యేసుతో
నా జీవితాంతం సాగెదా... ॥సాగి॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సాలోమోన్**

# 104. నా ప్రాణమా నా ప్రాణమా

11 vol

ప. నా ప్రాణమా నా ప్రాణమా
ఎందుకే నీవు వేదనపడుచున్నావు
యేసయ్య నీకు తోడుగా వున్నాడు ॥నా॥

1. ఈ లోక బంధాలన్నీ గాలిపటములాంటివే
తెంచుకొనిపోవును తెలియని పెనుగాలికి
ఎన్ని పెనుగాలులైనా విడిపోని శాశ్వతబంధం
యేసయ్య కార్చినా సిలువలోని రక్త బంధం
ఎన్నియుగాలకైనా విడిపోని శాశ్వత బంధం ॥నా॥

2. పెంచుకోకు ఆశలు ఈలోక బంధాలపై
తెంచుకొని పోవును తెలియని రీతిగా
మొదటి ప్రేమలన్నీ మోడుబారి పోవును
మమతానురాగాలు మాయమైపోవును
శాశ్వతమైనది యేసయ్య రక్త బంధం ॥నా॥

3. యేసయ్య ప్రేమ బంధం ఎన్నడు విడిపోదులే
యేసయ్య ఆత్మ బంధం ఎన్నడు ఎడబాయదులే
ఏదెను తోటలో విడిపోయిన ఆ బంధం
యేసయ్య రక్తముతో మరల సమకూర్చబడెనే
తరతరాలు నిలుచునది యేసయ్య ప్రేమ బంధం
॥నా॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 105. కృతజ్ఞతా స్తుతులు

10 vol

ప. కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదా
నా ప్రాణ ప్రియుడా యేసయ్యా
నా స్తోత్రార్హుడవు నీవేగా
నా స్తుతి సింహాసన ఆసీనుడా
స్తుతి చెల్లించెదా - స్తుతి చెల్లించెదా ॥కృతజ్ఞతా॥

1. దీన దశలో నున్నప్పుడు
శాశ్వత కృపను - చూపిన యేసయ్యా
శిరము వంచి - కరములు జోడించి
స్తుతి చెల్లించెదా - స్తుతి చెల్లించెదా ॥కృతజ్ఞతా॥

2. నా చేదు జీవితమును
మధుర గీతముగా మార్చిన యేసయ్యా
మోకరించి - హృదయము అర్పించి
స్తుతి చెల్లించెదా - స్తుతి చెల్లించెదా ॥కృతజ్ఞతా॥

3. నా సంగీత సాహిత్యమా
నా స్వరపద కల్పన యేసయ్యా
తంబురతోను - సితారతోను
స్తుతి చెల్లించెదా - స్తుతి చెల్లించెదా ॥కృతజ్ఞతా॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం సుధాకర్

# 106. ఏమని పాడెదను

10 vol

ప. ఏమని పాడెదను నీ ప్రేమను
ఏమని వివరింతును
యేసయ్యా - ఏ రీతి వర్ణింతును

అ.ప. యేసయ్యా నీ ప్రేమ
వర్ణింప నా తరమా

1. ఘోర పాపినని - అసహ్యించుకొనక
ద్రోహినని నన్ను - త్రోసివేయక
నీ స్వరక్తముతో - నా పాపము కడిగి
నీ చేతులతో - ఎత్తుకొంటివే ॥ఏమని॥

2. నటన ప్రేమకు - ఆకర్షింపబడి
శాశ్వత ప్రేమకు - నే దూరమైతిని
నీ జీవవాక్యం - నాకు వినిపించి
ప్రేమతో నన్ను - చేర్చుకొంటివే ॥ఏమని॥

3. నా రక్త మంతయు - సిరాగా మార్చి
నీదు ప్రేమను - లిఖియించిననూ
తరిగిపోవును - నాదు రక్తం
మిగిలి పోవును - నీ దివ్య ప్రేమ ॥ఏమని॥

రచన, స్వరపద కల్పన :
**సిస్టర్ అందనం మేరి సామ్య**

# 107. యేసు రక్తములో

10 vol

ప. యేసు రక్తములో విడుదల
యేసు రక్తములో స్వస్థత
శుద్ధిచేయును యేసు రక్తం
బ్రతికించును యేసు రక్తం

అ.ప. యేసు రక్తమే జయం జయం
యేసు రక్తమే జయం జయం

1. ప్రతి పాపిని కడుగును
ప్రతి రోగిని బాగు చేయున్
పరమ వైద్యుడు యేసయ్యా
ప్రతి వ్యాధిని తొలగించును ॥యేసు॥

2. అపవాది పారిపోవున్
దయ్యములు కూలిపోవున్
యేసు నిన్ను విడిపించును
యేసు నిన్ను నడిపించును ॥యేసు॥

3. పాత జీవితం మారిపోవున్
క్రొత్త జీవితం ఉదయించును
నీ కన్నీళ్ళు తుడుచును
నీ కష్టాలు తీర్చును ॥యేసు॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం మనోహర్**

# 108. అనుదినం నీ కృప

10 vol

ప. అనుదినం నీ కృప నాకు తోడుగా నున్నది
అనుక్షణం నీ కృప నన్ను గాచుచున్నది
ఈ అంత్యదినములలో - ఈ అపాయ కాలములో
యేసయ్యా నీ కృప - నన్ను గాచుచున్నది

1. తల్లి తన బిడ్డలన్ రెక్కల క్రింద దాచినట్లు
పక్షులు ఎగురుచూ - తమ పిల్లలను కాచినట్లు
దేవా నీ కృప నన్ను - కాచుచున్నది ॥అను॥

2. కీడు చూడకుండ - కాచెను నీ కృప నా కన్నులను
కీడు మాట్లాడకుండ - కాచెను నీ కృప నా పెదవులను
దేవా నీ కృప నన్ను - కాచుచున్నది ॥అను॥

3. కీడుకు ప్రతి కీడును - చేయకుండ నా హృదయానికి
కీడు చేయువారికి - మేలు చేయుట నేర్పితివయ్యా
దేవా నీ కృప - ఎంతో శ్రేష్ఠమైనది ॥అను॥

రచన, స్వరపద కల్పన:
**బ్రదర్ అందనం సుధాకర్**

# ౧౦౨. వేకువనే

10 vol

ప. వేకువనే నిన్ను స్తుతింయిపగనూ
నీ బలమును నాకు దయ చేయుము
ప్రతి వేకువనే నిన్ను కొనియాడగనూ
నీ - ఆత్మతో నన్ను నింపుమయా
హల్లెలూయా - యేసయ్యా (4)

1. అరుణోదయమున నీ కృపతో
తృప్తి పొందెదనూ
ఆశ తీరా - ఆరాధింపగా
నీ - ఆత్మ నాకు దయ చేయుము

॥వేకువనే॥

2. ఈ లోక సూర్యుడు ఉదయింపకముందే
నిను ఆరాధించెదనూ
నీతి సూర్యుడా - నిర్మల హృదయుడా
నీ ముఖకాంతి దయచేయుము

॥వేకువనే॥

3. ఆత్మతో సత్యముతో
నిను ఆరాధించెదనూ
ఆత్మ స్వరూపుడా అదృశ్య దేవా
నీ మహిమ నాకు దయచేయుము

॥వేకువనే॥

రచన, స్వరపద కల్పన:

**బ్రదర్ అందనం సుధాకర్**

# ౧౧౦. నా జీవితమంతా

10 vol

ప. నా జీవితమంతా యేసయ్యా
నీ కృపలోనే జీవించాలని
నా ఆకాంక్ష - నా ఆకాంక్ష
నా ఆకాంక్ష - నా ఆకాంక్ష

1. నా దినములన్నియు
నీడవలె గతియించెను
నా జీవనమంతయు
గడ్డివలె ఎండిపోయెను
సమాధిలో నుండి విడిపించినావు
సజీవ సాక్షిగా నన్ను నిలిపినావు
నీకే నా ఆరాధన - నీకే నా ఆలాపన (3) ॥నా॥

2. నా సుఖజీవన శైలి శాపమై నిలిచిపోయెను
నా జీవితమంతయు - నీటివలె ఆవిరాయెను
పాతాళము నుండి విడిపించినావు
పరలోక రాజ్యము నాకు యిచ్చినావు
నీకే నా ఆరాధన - నీకే నా ఆలాపన (3) ॥నా॥

3. నా ఆయుష్కాలము నీ గ్రంథములో వున్నది
నా శేష జీవితము నీ ప్రేమను ప్రకటింతును
లోకాశల నుండి విడిపించినావు
జయ జీవితమే నాకు యిచ్చినావు
నీకే నా ఆరాధన - నీకే నా ఆలాపన (3) ॥నా॥

రచన, స్వరపద కల్పన:
**బ్రదర్ అందనం ఏసన్న**

# 111. నీదు కృప

10
vol

ప. నీదు కృపా బాహుళ్యమే
నను నీలోనా నిలిపినది
హల్లెలూయా - యేసయ్యా
హల్లెలూయా - యేసయ్యా

1. పాపములోన శాపములోన
పడియుంటి నేను హీనుడనై
నీదు రుధిరపు ధారలలోన
నన్ను కడిగి రక్షించితివే
హల్లెలూయా - యేసయ్యా ॥నీదు॥

2. శ్రమలలోన నిందలలోన
వేదనలోన రోదనలోన
నన్ను చేరి లేవనెత్తి
నిత్యము నీలో దాచితివే
హల్లెలూయా - యేసయ్యా ॥నీదు॥

3. లోకములోన మోసములోన
చెడియుంటి నేను అంధుడనై
నీదు కృపతో క్షమియించితివే
ఆప్యాయతను చూపితివే
హల్లెలూయా యేసయ్యా ॥నీదు॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సొలొమోన్**

# 112. ఏడవకూ

10 vol

ప. ఏడవకూ -
నీ దు:ఖ దినములు సమాప్తమగును
మంచి రోజులు నీకు వస్తాయి
మహిమ గల యేసయ్య ఇస్తాడు
మన మహిమ గల యేసయ్యా ఇస్తాడు

1. నీతి సూర్యుడు నీకు ఉదయిస్తాడు
నీ చీకటి తెరలను తొలగిస్తాడు
చెదరిన నీ హృదయాన్ని సరిచేసి
శ్రేష్టమైన కృపలో నడిపిస్తాడు ॥ఏడవకూ॥

2. నీ గుమ్మములో నెమ్మది కలిగిస్తాడు
నీ సరిహద్దులలో సమాధానమిస్తాడు
నీ దేవుడైన యేసయ్యా
షాలేము రాజుగా నీతో వుంటాడు ॥ఏడవకూ॥

3. నీ శ్రమలన్నిటిలో తోడుగా వుంటాడు
నిన్ను విడిపించి గొప్పగా చేస్తాడు
నీకు దీర్ఘాయువును దయచేసి
నిత్యము రక్షణలో నడిపిస్తాడు ॥ఏడవకూ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 113. మహోన్నతుడు

9 vol

ప. మహోన్నతుడా నీ చాటునా
నివసించుటే ధన్యము
నా ఆశ్రయమా నా అభిషేకమా
నా ఆత్మకు దీపమా

1. వేటగాని ఉరినుండి నన్ను విడిపించినావు
నాశనకరమైన తెగులు నుండి నన్ను రక్షించినావు
నీ రెక్కలపైనా నన్ను మోయుచు
నిత్యజీవం నిచ్చినావు ॥మహోన్నతుడా॥

2. రాత్రివేళ భయమునకైన నేను జడియను
పగటివేళ బాణముకైన నేను భయపడను
ఏ అపాయము రానేరాదు
నీవు నాకు తోడుండగా ॥మహోన్నతుడా॥

3. నా మార్గంలన్నిటిలో దేవదూతల నుంచిన తండ్రీ
నా పాదములకు రాళ్ళను తగులకుండ గాచిన తండ్రీ
కంటిపాపగ నన్ను గాచి
కరుణజూపిన నా తండ్రీ ॥మహోన్నతుడా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 114. పడనీయకు

9 vol

ప. పడనీయకు నన్ను ఈ లోక ఆశలలో
చెడనీయకు నన్ను ఈలోక పాపములో
నీతో నడవాలనీ - నీవలె బ్రతకాలనీ
నా ఆశ యేసయ్యా
నా హృదయాభిలాష యేసయ్యా ॥పడనీయకు॥

1. ఆదాము హవ్వలు నేత్రాశలో పడిపోయి
పాపములో పడి - నీకు దూరమైపోయిరి
నీ సన్నిధి విడిచి శ్రమల పాలైరి
అట్టి పాపములో నను పడనీయకు దేవా
॥పడనీయకు॥

2. ఆకాను ఆశించి - వెండి బంగారములు
ఆకోరు లోయలో - అగ్నికి బలియాయెను
అట్టి ఆశలలో పడనీయకు దేవా
నీ చిత్తములో నన్ను నడిపించు తండ్రి
॥పడనీయకు॥

3. ఈ లోకములో ఏమున్నది సోదరా
శరీరాశ నేత్రాశ జీవపు డంబమే
ఈ లోక ఆశలన్ని గతియించి పోవును
నీ చిత్తములో నన్ను నడిపించు తండ్రి
॥పడనీయకు॥

రచన, స్వరపద కల్పన:

**బ్రదర్ అందనం సుధాకర్**

# 115. తీరిపోదయ్యా

ప. తీరిపోదయ్యా నీ ఋణము మా యేసయ్యా
ఎన్ని యుగాలాకైనా ఎన్ని తరాలకైనా
కొనియాడినా నే పాడినా ॥తీరి॥

1. కానాను యాత్రలో కాచితివే నన్ను
యోర్దాను అలలన్నీ అణిచినావే
వాగ్దాన దేశములో నిలిపినావే
నీ వారసునిగా చేసినావే ॥తీరి॥

2. అరణ్య యాత్రలో ఆదరించితివే
ఆకలి దప్పులు తీర్చినావే
ఆత్మాభిషేకముతో నింపినావే
నీ స్వాస్థ్యముగా చేసినావే ॥తీరి॥

3. సీయోను యాత్రలో చేరదీసితివే
శోధన బాధలు బాపినావే
నిత్యత్వమునకై పిలిచినావే
నీ సొత్తుగా చేసినావే ॥తీరి॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం మనోహర్**

# 116. కాచెనే నీ కృప

9 vol

ప. కాచెనే నీ కృప కలకాలం యేసయ్యా
దాచెనే నీ కృప కమ్మని నీ ఒడిలోనే

॥కాచెనే॥

1. గుండె చెదరిన వేళలో అండగ నీ కృప నిలిచెనే
అంధకార లోయలో
ఆశ్రయపురముగా నిలిచెనే

॥కాచెనే॥

2. కలత చెందిన వేళలో కరుణతో నీ కృప కాచెనే
కలతలు బాపి కన్నీళ్ళు తుడిచి
కడకు నీ ప్రేమలో చేర్చెనే

॥కాచెనే॥

3. కారుమబ్బుల వేళలో నీ కృప నన్ను కాచెనే
చీకటి పడువేళ చిరుదీపముగా
నాకు తోడుగా నిలిచెనే

॥కాచెనే॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 117. నేను మరచి పోయినా

9 vol

ప. నేను మరచిపోయినా - నన్ను మరచిపోలేదు
యేసయ్యా నీ కృప
నేను విడిచిపోయినా - నన్ను విడిచిపోలేదు
యేసయ్యా నీ కృప
నా ప్రాణ నాథుడా - ఐశ్వర్యవంతుడా
ఆరాధ్యదైవమా - నా స్తోత్రరూపమా
॥నేను॥

1. లోబడకపోయినా - ప్రేమించుచున్నది
తిరుగుబాటు చేసినా - క్షమియించుచున్నది
ఎంత మూల్యమైనది - యేసయ్యా నీ కృప
ఎంత దివ్యమైనది - యేసయ్యా నీ కృప
॥నేను॥

2. నా శ్రమలనన్నిటిని సంగీతం చేసినది
నా వ్యాధిబాధలను - నాట్యముగా మార్చినది
ఎంత శ్రేష్ఠమైనది - యేసయ్యా నీ కృప
ఎంత మధురమైనది - యేసయ్యా నీ కృప
॥నేను॥

3. నా మనోనేత్రములన్ - వెలిగించియున్నది
నీ మహిమ వాక్యమునే - బయలుపరచియున్నది
ఎంత - అద్భుతమైనది యేసయ్యా నీ కృప
ఎంత ఆశ్చర్యము - యేసయ్యా నీ కృప ॥నేను॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 118. శాశ్వతమైన నీ ప్రేమతో

9
vol

ప. శాశ్వతమైన నీ ప్రేమతో
నన్ను విడువక ప్రేమించినావు
సర్వోన్నతమైన నీ కృపతో
నన్ను ఎడబాయక ప్రేమించినావు
సర్వోన్నతుడా నా యేసయ్యా -
సర్వోన్నతుడా నా యేసయ్యా
మరువలేను నీ ప్రేమను విడువలేను నీ సన్నిధి
॥శాశ్వత॥

1. నా తల్లి దండ్రియు మరచినా
ఆత్మీయులే నన్ను విడిచినా
నీవు మరువక యెడబాయక
శాశ్వత కృపజూపితివే
నాపై శాశ్వత కృపజూపితివే ॥శాశ్వత॥

2. నా ప్రాణ శరీరం విడిచినా
స్నేహితులే నన్ను మరచినా
నీవు విడువక యెడబాయక
నీ కృప జూపితివే - నాపై నీ కృప జూపితివే ॥శాశ్వత॥

3. ఆకాశ శక్తులే కదిలినా
ఆకాశ తారాలే రాలినా
నీవు మానక మరువక
నీ కృప జూపితివే - నాపై శాశ్వత కృపజూపితివే ॥శాశ్వత॥

రచన, స్వరపద కల్పన:
**బ్రదర్ అందనం ఏసన్న**

# 119. యెహోవా మహాబలమా

9 vol

ప. యెహోవా మహా బలమా
నా ఆశ్రయం నీవే ప్రభూ
నా దాగు చోటు నీవే ప్రభూ ॥యెహోవా॥

1. కన్నతల్లి నిన్ను మరచినా
మరువను నిన్ను ఎడబాయనంటివే
కునుకకుండా నిదురించకుండా
నీ కృపలో నను దాచితివే ॥యెహోవా॥

2. పక్షిరాజు తన పిల్లలను
మోయునట్లు మోసితివే
పరిశుద్ధమైన నీ సిలువ చెంతకు
నన్ను మరల నడిపించినావు ॥యెహోవా॥

3. ఆకాశమునందు నీవు తప్ప
నాకెవరున్నారు నా ప్రభువా
లోకము లోనివి ఆశించలేను
నీవు నాకు తోడుండగా ॥యెహోవా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సొలోమోన్**

# 120. కలవర పడకుము

9
vol

ప. కలవర పడకుము నా ప్రాణమా
కలత చెందకు నా హృదయమా
నిబ్బరము కలిగి ధైర్యముగా నుండుము
నిన్ను పిలిచిన దేవుడు - నమ్మదగిన నిజ దేవుడు
॥కలవర॥

1. అడగక మునుపే - అక్కరలన్ని
ఎరిగినవాడు మన దేవుడు
అడిగినవాటి కంటె అధికముగా
దయచేయును మన దేవుడు ॥కలవర॥

2. అరచుపిల్ల కాకులకును
ఆకలి తీర్చును మన దేవుడు
వాటికంటే శ్రేష్ఠమైన
నిను యెడబాయునా మన దేవుడు ॥కలవర॥

3. నీకు విరోధముగా రూపింపబడిన
ఆయుధమేది వర్ధిల్లదు
నీవు ఘన కార్యములను పూనుకొనుము
జయమిచ్చును మన దేవుడు ॥కలవర॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 121. సర్వాధికారి

8 vol

ప. సర్వాధికారి సత్య స్వరూపి
సర్వకృపానిధివే
నా సర్వోపకారివే ॥సర్వాధి॥

1. చెరలో నుండి విడిపించినావే
చెయ్యి పట్టి నడిపించినావే
శ్రమలలో నిందలలో...
నా ఆశ్రయదుర్గం నీవైనావే ॥సర్వాధి॥

2. ఇనుప గడియలు విరిచినావే
ఇత్తడి తలుపులే తెరిచినావే
ఇశ్రాయేలుగా నన్ను మార్చి...
ఇమ్మానుయేలై నిలిచినావే ॥సర్వాధి॥

3. జీవాహారం కురిపించినావే
జీవజలములే నిచ్చినావే
జీవజలనదియై నా యేసయ్యా
జయజీవితమే నిచ్చినావే ॥సర్వాధి॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 122. ఏలనయ్యా యేసయ్యా

8 vol

ప. ఏలనయ్యా యేసయ్యా
నీవులేని ఈ జీవితం
నా కేలనయ్యా ॥ఏల॥

1. నీరు లేని ప్రదేశమందు నీడ ఎక్కడ కలదయ్యా
నీవు లేని హృదయమందు నెమ్మది ఎక్కడ కలదయ్యా
నీవు నాలో ఉంటే చాలు అదియే నాకు పదివేలు ప్రభువా
నీ కృప చాలునూ నాకు నీ కృప చాలును
॥ఏల॥

2. నీవు లేని ఏ దినమైనా దినము కానే కాదయ్యా
నీవు లేని ఏ క్షణమైనా క్షణము కానే కాదయ్యా
నీ కృప నాలో ఉంటే చాలు - బ్రతుకగలను నీ సాక్షిగా
నీ కృప చాలునూ నాకు నీ కృప చాలును
॥ఏల॥

3. గూటిలోని గువ్వలన్నీ నీ కృపతో విహరించుచున్నవి
నీటిలోని చేపలన్నీ నీ కృపతో హర్షించుచున్నవి
నీ కృప నాలో ఉంటే చాలు ఎక్కగలను ఎత్తైన కొండ
నీ కృప చాలునూ నాకు నీ కృప చాలును
॥ఏల॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 123. అనురాగమే యేసయ్యా

8 vol

ప. అనురాగమే యేసయ్యా
నీతో వేసిన ప్రతి అడుగులు
అతిమధురమే యేసయ్యా
నీతో గడిపిన ప్రతి గడియలు

అను పల్లవి: మైమరిచెదను నీ కృపలో
మహిమపరిచెద నా శ్రమలో ॥అనురాగమే॥

1. భరింపలేని బాధలైనా
బహు నిరీక్షణతో గడిపినే యోబు
సర్వమే పోయినా శరీరమే కుళ్ళిన
మధుర అనుభవం నీ స్మరణ
॥అనురాగమే॥

2. బ్రదుక నివ్వని నిందలైనా
బహు ప్రియుడాయెను దానియేలు
సింహములైనా సంకెళ్ళైనా
మధుర అనుభవం నీ శరణం
॥అనురాగమే॥

3. సహింపలేని శ్రమ లెన్నైనా
గురి కలిగి నడిచెనే పౌలు
జీవమైనా మరణమైనా
మధుర అనుభవం నీ జ్ఞాపకాలు ॥అనురాగమే॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం మనోహర్

# 124. విధిరాత కాదిది

8 vol

ప. విధిరాత కాదిది మానవా
నీ అవిధేయతనే మానవా
ఈ కన్నీళ్ళు ఈ కష్టాలు
దేవుడు వ్రాసిన వ్రాత కాదయ్యా
దేవుడు వ్రాసిన వ్రాత కాదమ్మా ॥విధిరాత॥

1. దేవుడెంతో మంచివాడు
ఎవ్వరికి వ్రాయడు చెడు వ్రాతను
చెడిపోయిన మానవుని చేరదీయుటకొరకే
పరము విడిచి ఈ భువికి నరుడుగా వచ్చాడు
ఆ యేసయ్య ప్రేమను గ్రహియించుము
పచ్చని తోటలా నిత్యముందువు ॥విధిరాత॥

2. యేసయ్య మధుర ప్రేమను
ఎప్పుడైనా రుచి చూచినావా
చెడ్డవారి మీదను మంచి వారి మీదను
తన సూర్యుని ఉదయింపజేయుచూ వున్నాడు
ఆ యేసయ్య ప్రేమను రుచిచూడుము
సీయోను శిఖరములా నీవుందువు ॥విధిరాత॥

3.. యేసయ్యా మన కోసమే
సిలువలో ప్రాణం అర్పించెను
ప్రాణమునే ఇచ్చిన మన దేవుడు
ఏమి కొదువ చేయును ఓ మానవా
ఆ యేసయ్యా నామము స్మరియించుము
నీవు నీ ఇంటి వారు వర్ధిల్లుదురు ॥విధిరాత॥

రచన, స్వరపద కల్పన : **బ్రదర్ అందనం సుధాకర్**

# 125. నిన్నే కొనియాడనా

8 vol

ప. నిన్నే కొనియాడనా - నిన్నే కీర్తించనా
కొనియాడి కీర్తించి నే పాడనా
ముదమార నా మదిలో నా యేసయ్యా
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా
నా యేసయ్యా నా యేసయ్యా నా యేసయ్యా
॥హల్లెలూయా॥

1. కరుణా వాత్సల్యం గల నీ కృపను - నాకు నిచ్చితివే
రాజులైన యాజక సమూహములో - నన్ను నిలిపితివే
రారాజ నీ రాజ్యములో నన్ను చేర్చితివే
॥హల్లెలూయా॥

2. శ్రేష్టమైన చెరగని ఆత్మాభిషేకం - నాకు నిచ్చితివే
జ్యేష్టులైన పరిశుద్ధుల సంఘములో నన్ను చేర్చితివే
శాశ్వతమైన నీతి కిరీటం నాకు నిచ్చితివే
॥హల్లెలూయా॥

3. తరతరాలు తరగని నీ ప్రేమను నాకు నిచ్చితివే
తేజోనివాసులైన స్వాస్థ్యములో నన్ను చేర్చితివే
సమీపించరాని అమరత్వములో నన్ను నిలిపితివే
॥హల్లెలూయా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 126. నేనెట్లు నిన్ను

ప. నేనెట్లు నిన్ను మరిచిపోగలనయ్యా
నేనెట్లు నిన్ను విడిచి బ్రతుకగలనయ్యా
యేసయ్యాఆ...ఆ... యేసయ్యా...ఆ... ॥నేనెట్లు॥

8 vol

1. నా తల్లి గర్భములోనుండగా - నన్ను పిలిచినావు
నా చెయ్యిపట్టుకొని - నడకను నేర్పినావు
నీ రక్త బంధముతో నన్ను బంధించినావు
నీ ప్రేమ కౌగిలిలో నన్ను దాచినావు
యేసయ్యా ఆ...ఆ... యేసయ్యాఆ...ఆ... ॥నేనెట్లు॥

2. నా బాల్య దినములలో - నన్ను కాచినావు
నా పెదవులను ముట్టి - నీ మాటలు నేర్పినావు
నీ స్నేహబంధముతో - నన్ను బంధించినావు
నీ ప్రేమ కౌగిలిలో - నన్ను దాచినావు
యేసయ్యా ఆ...ఆ... యేసయ్యా ఆ...ఆ.. ॥నేనెట్లు॥

3. నా యౌవన కాలములో - నన్ను దర్శించినావు
నీ యౌవన రక్తముతో - నన్ను రక్షించినావు
నీ సిలువ బంధముతో - నన్ను బంధించినావు
నీ సిలువ సన్నిధిలో - మైమరచిపోయానయ్యా
యేసయ్యా ఆ...ఆ... యేసయ్యా ఆ...ఆ.... ॥నేనెట్లు॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం ఏసన్న**

# 127. ఎందుకో ఎందుకో నాపై

8 vol

ప. ఎందుకో ఎందుకో నాపై నీకింత ప్రేమ
ఎందుకో ఎందుకో నాపై నీకింత జాలి
యేసయ్యా ఆ...ఆ... నా యేసయ్యా
॥ఎందుకో॥

1. నా చేతుల పాపాలే
నీ చేతులలో గాయాలుగా
నా పాపపు ఆలోచనలే
నీ తలపై ముళ్ళ మకుటముగా
నా కోసమేనా - ఈ ప్రాణ త్యాగం
నా కోసమేనా ఈ రక్షణ పాత్ర ॥ఎందుకో॥

2. నా లోని అపరాధములే
నీ దేహముపై కొరడాలుగా
నా లోని వ్యసనాలే
అణువణువునా - హింసించెనా
నా కోసమేనా - ఈ ఘోరమరణం
నా కోసమేనా - ఈ సిలువ భారం ॥ఎందుకో॥

3. ఏ మంచి లేని - నన్ను ప్రేమించినావు
ఏ సుగుణములేని - నన్ను రక్షించినావు
అర్హుడనా ప్రభువా - నీ ప్రేమకు
యోగ్యుడనా దేవా - నీ సేవకు ॥ఎందుకో॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం ఏసన్న**

# 128. నీ చేతి నీడలో

8 vol

ప. నీ చేతి నీడలో కడవరకు నేను
బ్రతకాలనీ నా ప్రార్థన
నీ అడుగుజాడలలో నడవాలని
నీ ఒడిలో ఊపిరి విడువాలని
నా ఆశ యేసయ్యా - నా ఆశ యేసయ్యా ॥నీ॥

1. నాలోని ఊపిరి నీవే ఊదినావయ్యా
నా ఆత్మ దీపం వెలిగించినావయ్యా
నా శ్వాస నిశ్వాసలలో నీవు దాగియున్నావయ్యా
నా దాగుచోటు నీవే నా యేసయ్యా ॥నీ॥

2. నా ప్రాణ ఆధారం నీవే నా యేసయ్యా
నా కాలగతులన్నీ నీ వశము యేసయ్యా
నీ చేతితో నాకు జన్మనిచ్చినావయ్యా
నీ చేతిలోనే నా యాత్ర ముగియించు ॥నీ॥

3. నీ విచ్చిన దర్శనం మరువలేను యేసయ్యా
నా హృదయ ఆరాటం ఆత్మలకై పోరాటం
నా జయ విజయాలలో తోడుగా వున్నావయ్యా
నా భారత దేశమును రక్షించు యేసయ్యా ॥నీ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 129. సర్వసంపన్నుడు

7 vol

ప. చాలును యేసయ్యా
నీ కృప నాకు చాలును యేసయ్యా
వేవేల తరములకు చాలిన సర్వసంపన్నుడా
నా సర్వసంపన్నుడా ॥చాలును॥

1. అబ్రాహామును పిలిచిన నీ కృప
అర్హతలేని నన్ను పిలిచెను
ఆకాశము కంటే ఉన్నతమైనది
నీవు నాయెడ చూపిన నీకృప ॥చాలును॥

2. దావీదునకు చూపిన
శాశ్వత కృపను నా యేసయ్యా
నీ దాసుడనైన నాకు చూపి
ధన్యునిగా నన్ను చేసినావు ॥చాలును॥

3. బ్రతుకు మీద ఆశలు వీడి
నిరాశలలో నిలిచిన వేళ
చూపినావు నీకృప నాపై
నా ఆశ జ్యోతివే యేసయ్యా ॥చాలును॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం సుధాకర్

# 130. నీ ప్రేమనుండి

7 vol

ప. నీ ప్రేమనుండి నను వేరు చేయునది
ఈ లోకములోనిది ఏదైననూ
నాకు అక్కరలేదయ్యా - నా యేసయ్యా
నాకు అక్కర లేనేలేదయ్యా - నా యేసయ్యా
॥నీ ప్రేమ॥

1. శిథిలాలో నుండి శిఖరాలకు
నన్ను చేర్చినది నీ ప్రేమ
శిలనైన నన్ను నీవలె మార్చుటకు
సిలువలో నలిగినది నీప్రేమ
చిరకాలము నీ ప్రేమ ఒడిలో
నన్ను తలదాచుకోని యేసయ్యా ॥నీ ప్రేమ॥

2. అగాధ సంద్ర జలరాశులైనా
ఆర్పజాలవుగా నీ ప్రేమను
కరువైననూ ఖడ్గమైననూ
వేరు చేయునా నీ ప్రేమను
మరణమైననూ నీ ప్రేమనుండి
నన్ను ఎడబాపునా యేసయ్యా ॥నీ ప్రేమ॥

3. మహనీయమైన నీ ప్రేమను మరచి
అంధకారమందు జీవించితిని
మమతామూర్తివై నీ చేయి చాచి
నీ చెంతకు నన్ను చేర్చితివి
మహనీయుడా నీ ప్రేమను
నేనేల మరతును యేసయ్యా ॥నీ ప్రేమ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 131. ఏనాటి సంకల్పమో

7
vol

ప. ఏనాటి సంకల్పమో -
నీ కృప నన్ను దర్శించెను
ఇది ఏమి అనుబంధమో -
నీకృప నన్ను వరించెను
నా స్తోత్రరూపమా -
నా అక్షయ దీపమా
యేసయ్యా - నా యేసయ్యా ||ఏనాటి||

1. నాలో నివసించెనే - నీ మహిమ రూపము
నన్ను వెలిగించెనే - నీ కృపా తారగా
నీ అనాది సంకల్పమే - సేవకు ప్రతిష్ఠించెనా
||ఏనాటి||

2. నాలో వికసించెనే - నీ ఆత్మాభిషేకము
నన్ను స్థిరపరచెనే - నీ సిలువ సాక్షిగా
నీ సిలువ అనుబంధమే - కృపకు సమర్పించెనా
||ఏనాటి||

3. నాలో ప్రజ్వలించెనే - నీ కృపావరములు
నన్ను నడిపించెనే - నీ పాదదాసునిగా
నీ దయా సంకల్పమే - సేవలో నన్ను నిల్పెనా||ఏనాటి||

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం మనోహర్**

# 132. ఏగాలి తాకి రాలిపోవునో

7 vol

ప. ఏగాలి తాకి రాలిపోవునో
యేసయ్యా లేని నీ జీవితం
ఏ ధూళిలోన కలిసిపోవునో
యేసయ్య లేని నీ జీవితం
ఓ సోదరా ఓ సోదరీ
యేసయ్యా లేని నీ జీవితం
ఎప్పడేమౌనో యోచించుము ॥ఏగాలి॥

1. లోకమంతా పాపముతో - నిండియున్నది
మనుష్యులంతా శాపముతో - నలిగిపోవుచున్నారు
ఏ పాపపు గాలి నిన్ను తాకునో
ఏ దూళిలో నీవు కలిసిపోదువో
యేసయ్య లేని నీ జీవితం
ఎప్పడేమౌనో యోచించుము ॥ఏగాలి॥

2. లోకములో అక్రమం విస్తరించియున్నది
మనుష్యులలో ప్రేమ - చల్లారిపోయినది
అన్యాయపు లోకములో ఎలా నీవు జీవిస్తావు
ప్రేమలేని మనుష్యులలో ఎవరు నిన్ను ప్రేమిస్తారు?
యేసయ్య లేని నీ జీవితం ఎప్పడేమౌనో యోచించుము
॥ఏగాలి॥

3. జీవితానికర్థం యేసయ్య ఒక్కడే
ఆత్మకు పరమార్థం యేసయ్య ఒక్కడే
యేసయ్య కాకుండా దేవుడెవరు వున్నారు?
యేసయ్య లేకుండా చేరలేవు పరమునా
యేసయ్య లేని నీ జీవితం
ఎప్పడేమౌనో యోచించుము ॥ఏగాలి॥

రచన, స్వరపద కల్పన : **బ్రదర్ అందనం సుధాకర్**

# 133. వేనోళ్ళ స్తుతియించినా

7 vol

ప. వేనోళ్ళ స్తుతియించినా
ఏ భాషతో కీర్తించినా
నీ ఋణము తీరిపోదయ్యా
నమ్మదగిన నా యేసయ్యా ॥వేనోళ్ళ॥

1. నీ రూపమునే నాకిచ్చినావు
నీ ప్రాణమునే నాకొసగినావు
నీకు దూరముగా నేనుండగా
నీ కృపతోనే పిలిచినావు ॥వేనోళ్ళ॥

2. నీ రుధిరముతో నన్ను కడిగి
నీ స్వాస్థ్యముగా చేసినావు
నీ ఆత్మతోనే నన్ను నింపి
నిత్య సుఖశాంతి నిచ్చినావు ॥వేనోళ్ళ॥

3. నిత్యము నీ సాక్షిగా నిలిచి
నీ సత్యమునే ప్రకటింతునయ్యా
నీ రాజ్యమునకు పిలచువరకు
నీ కోసమే జీవింతునయ్యా ॥వేనోళ్ళ॥

4. నీవు నా తండ్రివయ్యా
నేను నీ సుతుడనయ్యా
నీ కృపలో జీవింతునయ్యా
నీ ఒడిలో నిదురింతునయ్యా ॥వేనోళ్ళ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 134. ఆశ్రయుడా

7 vol

ప. ఆశ్రయుడా నా యేసయ్యా
నాకిలలో ఎవరు లేరయ్యా
నీవే నా ఆశ్రయము
నీవే నా ఆనందము

॥ఆశ్రయుడా॥

1. ఒంటరినై కన్నీళ్ళు కార్చితిని
నా వేదనకు బంధినైతిని
నీ సిలువ నీడే నాకు తోడై
నా దు:ఖ దినములు సమాప్తి చేసెను

॥ఆశ్రయుడా॥

2. దోషినై కుమిలి పోతిని
నా దేహముకు బానిసనైతిని
నీ చేతి నీడే నాకు తోడై
నా దోషములను తుడిచి వేసెను

॥ఆశ్రయుడా॥

3. పాపినై మోసపోతిని
నా నిందలకు నిలయమైతిని
నీ ప్రేమ నీడే నాకు తోడై
నా పాపములను క్షమించి వేసెను ॥ఆశ్రయుడా॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం ఏసన్న**

# 135. నాలో నిన్ను చూచుకొనుచు

7 vol

ప. నాలో నిన్ను చూచుకొనుచూ
నేనిలలో బ్రతుకుచున్నానయ్యా
ఇలలో జీవించుచున్నది
నేను కాను యేసయ్యా
నాలో నీవు జీవించుచున్నావయ్యా ॥నాలో॥

1. ఎన్నో శ్రమలు శోధించినా
ఎన్ని బాధలు వేధించినా
నా హృదయంలో.... నా హృదయంలో....(2)
నిన్ను చూచుకొనుచూ
నే - ఇలలో బ్రతుకుచున్నానయ్యా ॥నాలో॥

2. విషబాణములెన్నో నాకు తగిలినా
విరోధులెందరో ఎదురు నిలిచినా
నా యేసయ్యా .... నా యేసయ్యా....(2)
నీ కృపచేతనే - ఇలలో బ్రతుకు చున్నానయ్యా
నే - ఇలలో బ్రతుకుచున్నానయ్యా ॥నాలో॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 136. యేసయ్యా నీ ప్రేమలో

7 vol

ప. యేసయ్యా నీ ప్రేమలో
నేనుంటాను కడవరకు
ప్రభువా నీ నీడలో
దాగివుంటాను జీవితాంతం ॥యేసయ్యా॥

1. నను చూచి ప్రేమించినావు
నను పిలిచి రక్షించినావు
శ్రమలందు తోడైయున్నావు
నన్ను కరుణించి కాపాడినావు ॥యేసయ్యా॥

2. నీ సేవ నాకిచ్చినావు
నీ మహిమ నాకొసగినావు
కష్టాలు కడతేర్చినావు
నా కన్నీళ్ళు తుడిచినావు ॥యేసయ్యా॥

3. దివినుండి దిగివచ్చినావు
క్షమభిక్ష నాకొసగినావు
ఐశ్వర్యం నాకిచ్చినావు
నీ ఆనందం నాకొసగినావు ॥యేసయ్యా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ మోజస్ పాల్**

# 137. ఎన్నిస్తోత్రాలు

6 vol

ప. ఎన్ని స్తోత్రాలు చెల్లించినా
ఎన్ని స్తుతులు పాడినా
తీరునా నీఋణం
ప్రేమామయుడా యేసయ్యా....ఆ..... ॥ఎన్ని॥

1. నాటినావు నీ ప్రేమ తోటలో - నా జీవిత వృక్షమును
వేసినావు కరుణ గల కంచె - ఏ శత్రువు రాకుండను
ఆనందముతో ఫలియించనా
ఆత్మఫలములు యేసయ్యా ॥ఎన్ని॥

2. శాంతికరమైన జలముల చెంత - నన్ను నాటితివే
శాశ్వతమైన శోభాతిశయముగ నన్ను చేసితివే
అక్షయమైన నీ కృపలో
ఆకువాడక ఫలియించనా ॥ఎన్ని॥

3. నలుదిశలకు నే వ్యాపించుటకు నీ కృప చూపితివే
కొమ్మ కొమ్మన కమ్మని ఫలములు - కాసెను నీ కృపతో
కలువరి ప్రేమతో కరుణించినావు
కరుణామయుడా యేసయ్యా ॥ఎన్ని॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 138. నా ప్రియ యేసయ్యా

6 vol

ప. నా ప్రియ యేసయ్యా నీకే వందనం
నా ప్రియ యేసయ్యా నీకే స్తోత్రముల్
వందనం వందనం - స్తోత్రముల్ స్తోత్రముల్
॥నాప్రియ॥

1. నాకు ప్రార్థన నేర్పితివయ్యా
నా ప్రార్థనంగీకరించితివయ్యా
నాకై ప్రాణము నిచ్చితివయ్యా
నన్ను రక్షించిన నా యేసయ్యా ॥నాప్రియ॥

2. నా చిన్ని ప్రార్థన విన్నావయ్యా
నాకున్న వేదన తీర్చితివయ్యా
నా తల్లిదండ్రులు మరచినను
నన్ను మరువని నా యేసయ్యా ॥నాప్రియ॥

3. నా నోట నీ మాటలు ఉంచితివయ్యా
నా మొర ఆలకించితివయ్యా
నీ దక్షిణ హస్తం చాపితివయ్యా
నీ దయ నాకు చూపితివయ్యా ॥నాప్రియ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం శాంతవర్ధన్**

# 139. యేసయ్యా నా జీవితం

6 vol

ప. యేసయ్యా నా జీవితం నీకంకితం
యేసయ్యా నా హృదయం నీ సింహాసనం
నీ కోసమే బ్రతకాలనీ - నీ కోసమే జీవించాలనీ
నీ మీది ఆశ నన్నిల బ్రతికించెను ॥యేసయ్యా॥

1. నీ పోలికలో నన్ను రూపించినావు
నీ ప్రాణమునే నాకు అర్పించినావు
నీ రక్తముతో నన్ను కడిగి
నీతిమంతునిగా నన్ను మార్చితివి ॥యేసయ్యా॥

2. నీ ప్రేమను మరచి దూరమైతి
నీ సన్నిధి విడిచి నలిగిపోతిని
నీ కృపతో నన్ను బ్రతికించి
నీ స్వాస్థ్యముగా నన్ను మార్చితివి ॥యేసయ్యా॥

3. ఈ లోకము నుండి వేరు చేసి
నా సర్వము నీవై ఆదుకొంటివే
నీ స్వరమే నాకు వరమై
రాజ వంశములో నన్ను చేర్చినది ॥యేసయ్యా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం మనోహర్**

# 140. పరికించుమా నీవు

6 vol

ప. పరికించుమా - నీవు తరికించుమా
యోచించి నీ హృదయం సరిచేయుమా (2)
ఓ సోదరా నా ప్రియ సోదరి (2)
నా ప్రియ సోదరి నా ప్రియ సోదరా

॥పరికించుమా॥

1. రాజ్య భోగములందు ఆరితేరినా
విద్యా బుద్ధులయందు వీరుడవైనా
ధనధాన్య బలగములు ఎన్ని ఉన్నా
మన్నైపోవును ఒక నాడీ దేహము

॥పరికించుమా॥

2. భార్య బిడ్డలు అనే బంధాలతో
బ్రతుకంత బానిసగ చేయుచుంటివే
సృష్టి వదలి నీవు పోయిననాడే
మట్టిలోన నిన్ను పూడ్చి మరలిచూడరు

॥పరికించుమా॥

3. నీ భారము యెహోవా ప్రభుపై యుంచి
మరణమునకు ముందే స్మరణచేయుమా
నీ ఆత్మను ప్రభు యేసు పరమందున
పరిశుద్ధ దూతలతో నడిపించును

॥పరికించుమా॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 141. ఇంతమంచి జీవితం

6 vol

ప. ఇంత మంచి జీవితం - నాకు ఇచ్చు దేవుడు
ఉన్నాడని నేను యెరుగక
ఎన్నో యేళ్ళు వ్యర్థమైపోయాను
యేసయ్య యింత మంచి దేవుడని యెరుగక
॥ఇంత॥

1. పాపినైన నన్ను ప్రేమించి
తన ప్రాణమునే సిలువలో బలిచేసెను
నా తప్పులన్నీ ప్రేమతో క్షమియించి
తన గొప్ప కృపతో నన్ను దీవించెను
పావురముగ నన్ను మార్చి ....
ప్రార్థనా పంజరములో నన్ను నిలిపెను
॥ఇంత॥

2. యెదలోని బాధలకు తాళలేక
ఎందుకు బ్రతకాలని అనుకున్నాను
నా మదిలోని మంటలకు మనలేక
ఈ మనుగడ ఏలని అనుకున్నాను
మారాను మధురముగ మార్చిన
మహనీయుడే నన్ను మధురముగా మార్చెను
॥ఇంత॥

3. ఇంత దయగల యేసయ్యను యెరుగక
ఎంత కాలమో నశియించి పోయాను
లోకమంతయు వెదకిచూచినా
ఇంత ప్రేమగల దేవుడు ఏవరున్నారు?
కరుణతో కరములను చాచి
శాశ్వత కృపలో నన్ను నిలిపెను ॥ఇంత॥

రచన, స్వరపద కల్పన:

**బ్రదర్ అందనం సుధాకర్**

# 142. యేసయ్యా నీవు నాతో

6 vol

ప. యేసయ్యా నీవు నాతో ఉన్నావనే
నేనిలలో బ్రతుకు చున్నానయ్యా
నా శేషజీవితం నీ సేవకేనయ్యా
నా నిరీక్షణ నీ రాకకేనయ్యా ॥యేసయ్యా॥

1. కారుచీకటిలో ఆరిపోతిని
కలువరి సిల్వలో వెలిగించితివే
కాంతిరేఖవై ఉదయించినావే...
నీతికిరణాల్లో నడిపించినావే ॥యేసయ్యా॥

2. శోధన బాధలో కృంగియుంటిని
నీ వాక్యముతో బ్రతికించితివే
నీతి సూర్యుడవై ఉదయించినావే
నీ రెక్కల క్రింద కాచినావే ॥యేసయ్యా॥

3. రోదన వ్యాధిలో కృశియించితిని
రుధిర ధారలతో చిగురింపజేసితివే
జ్యోతిర్మయుడవై ఉదయించినావే
నీ ముఖకాంతిలో దాచినావే ॥యేసయ్యా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం ఏసన్న**

# 143. నా జీవిత నావలో

6 vol

ప. నా జీవిత నావలో -
నా కాపరి నా యేసయ్యా
అలలపై నడిపించును - నా జీవిత నావను
హల్లెలూయా హల్లేలూయా హల్లేలూయా ఆ....మేన్ (2)
||నా||

1. తుఫానులెన్నో - చెలరేగినా
సుడుగాలులెన్నో ఎదురైననూ
ఆశ్చర్యకరుడు - నాతో నుండి
ఆపదలెన్నైనా - దరి చేర్చును
||నా||

2. కష్టాల కడలిలో - వెళ్ళవలసినా
కన్నీటి బాధలే - కృంగదీసినా
కరుణామయుడు - నాతోనుండ
కలవరపడను - కలత చెందను
||నా||

3. సాతాను శోధనలు - అధికంబైన
సహింపలేని - శ్రమలెన్నైనా
బలవంతుడగుదేవుడు నాతో నుండి
జయమిచ్చి నడిపించును - నా నావను
||నా||

4. మరణాంధకారములో వెళ్ళవలసినా
భరియింపలేని రోగమైనా
స్వస్థపరచు యెహోవా నాతో నుండ
సాక్ష్యమిచ్చి ఘనపరచెద ప్రభు నామమున్ ||నా||

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సొలోమోన్**

# 144. నా బ్రతుకు దినములన్నిటిలో

6 vol

ప. నా బ్రతుకు దినములన్నిటిలో
నీ కృపాక్షేమములే
నా వెంటనుంచిన యేసయ్యా
నా వెంట నుంచిన నా యేసయ్యా

॥నా బ్రతుకు॥

1. చెట్టుకు మంచు ఉన్నట్లుగా
నాకు తోడుగా ఉన్నావు దేవా
తామర పుష్పములు వృద్ధియగునట్లుగా
నన్ను అభివృద్ధి చేసిన నా దేవా

॥నా బ్రతుకు॥

2. షారోను పొలములో పూసిన
పుష్పముగా నను చేసిన దేవా
లెబానోను సౌందర్యం నాకు నిచ్చితివి
నన్ను పరిమళ వాసనగా చేసిన దేవా

॥నా బ్రతుకు॥

3. శ్రేష్టమైన ద్రాక్షవల్లిలో
నన్ను నిలిపిన నా దేవా
పాలు తేనెలు ప్రవహించు దేశములో
నన్ను చేర్చితివి నా దేవా

॥నా బ్రతుకు॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 145. తీరెను నా ఆశలన్నీ

5 vol

ప. తీరెను నా ఆశలన్ని -
తీయ్యని నీ ఒడిలోనే
నెరవేరెను నా కోరికలన్ని -
దివ్యమైన నీ కృపలోనే
యేసయ్యా నా నజరేయుడా
హర్షించెను నా అంతరంగము ||తీరేను||

1. నీ పాదసేవ చేయాలని
నీ వారసునిగా వుండాలని
నా గుండెల నిండ ఆశయ్యా
నెరవేరెనే నీ సంకల్పమందు ||తీరేను||

2. మరణించినా - జీవించినా
నీ పాదములకడ - వుండాలని
నా హృదయభిలాష యేసయ్యా
నెరవేరెనే నీ సంకల్పమందు ||తీరేను||

3. ఈ జన్మకైనా - మరో జన్మకైనా
నీ నామగానం - చేయాలని
కొండంత కోరిక యేసయ్యా
నెరవేరెనే నీ సంకల్పమందు ||తీరేను||

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 146. నీ నామమెంతో మధురం

5 vol

ప. నీ నామమెంతో మధురము
నీ వాక్యమే - నా - పాద దీపం
నా ప్రియుడా - నా యేసయ్యా (2) ॥నీ నామ॥

1. నీ కృపలేనిదే - నిమిషమైన
నిలువలేను - నా యేసయ్యా
నీ కృప - బాహుళ్యముతో
నీలోన నిలిపితివయ్యా ॥నీ నామ॥

2. నీ కృపయెంతో - ఉన్నతమైనది
నీ కృపయెంతో - శాశ్వతమైనది
నీ కృపయే - నా - జిహ్వకు మధురం
నీ కృపయే నాకు చాలయ్యా (2) ॥నీ నామ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 147. యేసయ్యా నీ కృప బాహువులో

5 vol

ప. యేసయ్యా నీ కృప బాహువులో
నా జీవితం చిగురించెనే
నా జీవితం ఫలియించెనే
నా ప్రియుడా నజరేయుడా
నజరేయుడా నా ప్రియుడా
హల్లెలూయా ఆహా హల్లెలూయా (2) ॥హల్లె॥

1. నా ఆశల ఊటలు నీవే
ఆశ్రయపురము నీవైతివే
నీ రక్షణయే నాకు ప్రాకారముగా
నిరీక్షణయే నాకు ఆధారముగా ॥హల్లె॥

2. నా సిరి సంపదలు నీవే
నా శాంతి సౌఖ్యములు నీవైతివే
నీ కృపయే నాకు జీవముగా
నీ వాక్యమే నాకు దీపముగా ॥హల్లె॥

3. నా బాహుబలము నీవే
నా అతిశయము నీవైతివే
నీ సిలువే నాకు శరణముగా
నీ త్యాగమే నాకు ధ్యానముగా ॥హల్లె॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం ఏసన్న**

# 148. అల్పకాల భోగములన్

5 vol

ప. అల్పకాల భోగములన్
అనుభవించుట కన్నను
యేసు కృపలో జీవించుటయే
ఎంత శ్రేష్టము ఆ... ఆ... ॥అల్ప॥

1. పదవులు హోదాలెన్నున్నా
ఫలితమే లేదన్నా
ప్రభు యేసునితో జీవితం
ప్రతి దినం మాధుర్యమే ॥అల్ప॥

2. నెమ్మది లేకుండా విస్తార ధనము
కలిగి యుండుట కన్నను
దేవుని యందు భయభక్తులతో
జీవించుటయే శ్రేష్టము ॥అల్ప॥

3. సకల జ్ఞాన సంపదలో
సంతోషం లేదన్నా
శాంతిమూర్తి యేసులోనే
నిత్య శాంతి కలదన్నా ॥అల్ప॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 149. మరువలేను యేసయ్యా

5 vol

ప. మరువలేను యేసయ్యా -
మధురమైన నీ ప్రేమను
నన్ను చేరదీసి ఆదరించిన ప్రేమను
నీ ప్రేమను - నీ ప్రేమను
నీ ప్రేమను - నీ ప్రేమను ॥మరువలేను॥

1. ఎన్నికలేని నా జీవితాన్ని
ఎన్నుకొంటివి నీ ప్రేమతో
దేవదూతలకన్నను మిన్నగా
నన్ను ప్రేమించినావు - నన్ను ప్రేమించినావు (2)
॥మరువలేను॥

2. లోకము నన్ను ద్వేషించిననూ
నీవు నన్ను ప్రేమించినావు
నీ ప్రాణముకన్నను మిన్నగా
నన్ను ప్రేమించినావు - నన్ను ప్రేమించినావు (2)
॥మరువలేను॥

3. శిథిలమైన నా జీవితాన్ని
చిగురింపజేసెను నీ ప్రేమయే
ఆ ఘోరమైన సిలువలో నలుగుచూ
నన్ను ప్రేమించినావు - నన్ను ప్రేమించినావు (2)
॥మరువలేను॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 150. షాలేము రాజా

5 vol

ప. షాలేము రాజా నా ప్రాణ ప్రియుడా
నా హృదయంలో నిలిచింది నీవే
నా మదిలోన వెలిసింది నీవే
వేరెవ్వరూ నాకు లేరయా
నీవుంటే చాలు యేసయ్యా ॥షాలేము॥

1. కలిమిలోన కన్నీటిలోన కాచినావు
వ్యాధులలోన బాధలలోన బాగు చేసినావు
నీ వాత్సల్యం నా యెడల చూపి
నీ పరిచర్యలో నిలిపినావే (2) ॥షాలేము॥

2. వేదనలోన రోదనలోన ఆదరించినావు
శోధనలోన శ్రమలలలోన చేరదీసినావు
నీ కృపాభిషేకంతో నింపి
నీ సాక్షిగా నిలిపినావే (2) ॥షాలేము॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం మనోహర్**

# 151. యెహోవా నా కాపరి

5 vol

ప. యెహోవా నా కాపరి యేసే నా ఊపిరి
ఆయనకే నా స్తోత్రము - ఆయనకే నా స్తుతి స్తోత్రము
ఆ... ఆ... ఆ... ఆయనకే నాస్తోత్రము
ఆయనకే నా స్తుతి స్తోత్రము (2) ॥యెహోవా॥

1. నా దీపమును - వెలిగించెనూ
నా చీకటిని - తొలగించెనూ
నా పాపము నుండి విడిపించెనూ
తన మార్గములో నడిపించెను ఆ... ఆ...
॥యెహోవా॥

2. తన రుధిరముతో నను కడిగెను
క్రొత్త తైలముతో అభిషేకించె
తన సేవకునిగా - నను చేసెను
శాశ్వత కృపలో నను దాచెను
॥యెహోవా॥

3. దివారాత్రులు ధ్యానింతును
దివ్యమైన - నీ వాక్యమున్
అంతము వరకు నీ సాక్షిగా
ప్రకటించెదను - ప్రతి చోటను ఆ... ఆ...
॥యెహోవా॥

4. అంతము వరకు - నీ సన్నిధిలో
నివసించెదను నీకొరకై యిలలో
నీ రాకడకై సిద్ధపడుచు
నీ స్వాస్థ్యముకై వేచియుండెద ఆ... ఆ....

రచన, స్వరపద కల్పన : **బ్రదర్ అందనం సొలోమోన్**

# 152. ఎన్నాళ్ళు ఈ కన్నీళ్ళని

5 vol

ప. ఎన్నాళ్ళు ఈ కన్నీళ్ళని - ఎన్నాళ్ళు ఈ కష్టాలని
హృదయములో కలవరపడుచున్నావా?
కన్నీటి - లోయలో వున్నావా?
ఉన్నాడు కరుణామయుడు
నీ కన్నీళ్ళు తుడుచు దేవుడు
ఆయనే నజరేయుడైన యేసుడు (4) ॥ఎన్నాళ్ళు॥

1. అమ్మా నాన్న నిన్ను విడిచిపోయినా
అనాధగా నిన్ను విడువడు యేసయ్యా
ఆదరణకర్తయైన దేవుడు
ఆదరించును నిన్ను అమితప్రేమతో
సదాకాలం నీతో వుండును (2) ॥ఎన్నాళ్ళు॥

2. ఆకాశపక్షులను నీవు చూడుము
దేవుడెలా వాటిని పోషించుచున్నాడో
ఆకాశ ఫక్షులను పోషించు దేవుడు
అంతకన్న శ్రేష్టమైన నిన్ను మరుచునా?
నీ కన్నీళ్ళు తుడవక మరిచిపోవునా (2) ॥ఎన్నాళ్ళు॥

3. అడవిలోని పువ్వులను నీ చూడుము
దేవుడెలా వాటిని - అలంకరించెనో
అడవి పువ్వులను మరువని దేవుడు
అంతకన్న శ్రేష్టమైన నిన్ను మరుచున్నా?
నీ కష్టాలు తీర్చక మరిచిపోవునా (2) ॥ఎన్నాళ్ళు॥

రచన, స్వరపద కల్పన:

**బ్రదర్ అందనం సుధాకర్**

# 153. ఉన్నావులే యేసయ్యా

4 vol

ప. ఉన్నావులే యేసయ్యా
నా మనస్సు నిండ జ్యోతిర్మయుడవై
ఉదయించినావులే యేసయ్యా
నా హృదయంలో నీతిసూర్యుడవై ॥ఉన్నావులే॥

1. నా కంటిలో వెలుగువు నీవై
నా యింటిలో దీపము నీవై
వెలిగించుచున్నావు ఎల్లవేళల
నీ చల్లనైన రెక్కల నీడలలో ॥ఉన్నావులే॥

2. నా ఆలోచన కర్తవు నీవై
నా ఆకలి దాహము నీవై
పోషించుచున్నావు అన్ని వేళల
నీ అపురూపమైన కృప చేతనే ॥ఉన్నావులే॥

3. నా రక్షణ దుర్గము నీవై
నా నిరీక్షణ ఆస్పదము నీవై
ఆదరించుచున్నావు అన్ని వేళల
నీ అరచేతిలో నన్ను చెక్కుకున్నావు ॥ఉన్నావులే॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 154. యేసయ్యా నీ ప్రేమ

4
vol

ప. యేసయ్యా నీ ప్రేమ ఎంత మధురం
యేసయ్యా నీ ప్రేమ ఎంత శ్రేష్టము
నా తల్లి కన్నను నా తండ్రి కన్నను
మధురాతి మధురం యేసయ్యా నీ ప్రేమ
॥యేసయ్యా॥

1. నీ ప్రేమలో సహనమున్నది
నీ ప్రేమలో శాంతియున్నది
నీ ప్రేమ నాకై సిలువలో నలిగినది
నీ ప్రేమ నన్ను నీవలె మార్చినది
॥యేసయ్యా॥

2. నీ ప్రేమలో దయ యున్నది
నీ ప్రేమలో దాక్షిణ్యమున్నది
నీ ప్రేమ నా దోషములను కప్పినది
నీ ప్రేమ నాకు చిరజీవము నిచ్చినది
॥యేసయ్యా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 155. ప్రభువా నా ఆరాధ్య

4 vol

ప. ప్రభువా నా ఆరాధ్య దైవమా
నన్ను నడిపించే దీపమా
నాలో వసియించే ప్రాణమా ॥ప్రభువా॥

1. ఒంటరిగా - నేనుంటిని
కంటిపాపలా - కాచితివే
వేదనలో - నే కుములుచుంటిని
ఎబినేజరువై - బ్రోచితివే ॥ప్రభువా॥

2. దీనుడనై - నేనుంటినీ
దిక్కునీవై - నిలిచితివే
శ్రమలలో - నే కృంగి యుండగా
ఇమ్మానుయేలై - నిలిచితివే ॥ప్రభువా॥

3. పాపములో - పడియుంటిని
పరిశుద్ధుడవై - లేపితివే
అపరాధములలో నేనుండగా
నిరపరాధివై - కాచితివే ॥ప్రభువా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సొలొమోన్**

# 156. ఇదియే సమయం

4 vol

ప. ఇదియే సమయం - రక్షణ దినము
ఇదియే తరుణం కృపాకాలము
సమయమున్నదని నీవు మోసపోకుమా
నీ జీవం ఏపాటిదో నిలిచి తెలుసుకో ॥ఇదియే॥

1. నిన్నటి వాడవే నీకేమి తెలియును
రేపేమి జరుగునో నీవు ఎరుగకుందువు
నేడను సమయము నీకుండగానే
యేసయ్య ఎవరో ఎరిగి తెలుసుకో ॥ఇదియే॥

2. ప్రేమించకు ఈ లోకాన్ని నీవు
శరీరాశ నేత్రాశ జీవపుడంబమే
లోకములో ఉన్నది ఏది నీది కాదులే
నీ దేహమునే విడిచి పోతావు ॥ఇదియే॥

3. సిలువలో యేసయ్యా నిలిచి యున్నాడు
నీ పాపం విడిచి రమ్మనుచున్నాడు
యేసయ్యా మాటలు ఎందుకు వినకున్నావు
వ్యర్థమైన లోకాన్ని ఏల చూస్తున్నావు ॥ఇదియే॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 157. కృప వెంబడి కృపను

4 vol

ప. కృప వెంబడి కృపను - నాపై కురిపించినావు
నీ కృపలో - నీ కృపలో - యేసయ్యా - నీ కృపలో
నీ కృపలో నన్ను మురిపించు చున్నావు
నన్ను వెలిగించు చున్నావు - నన్ను నడిపించుచున్నావు
॥కృప॥

1. మునుపటి కంటె అధికముగా
నీ కృప నాపై - కురిపించినావు
నా సరిహద్దులన్నియూ - విశాలము చేసినావు
శాశ్వతమైన నీ కృపతో ॥కృప॥

2. ముప్పది అరువది నూరంతలుగా
నీ కృప నాపై - కురిపించినావు
నా మార్గములన్నిటినీ - సరాళము చేసినావు
అమూల్యమైన నీ కృపతో ॥కృప॥

3. నా ఊహల కన్నా - అమితముగా
నీ కృప నాపై కురిపించినావు
నా ప్రార్థనలన్నిటినీ - సఫలము చేసినావు
ఉన్నతమైన నీ కృపతో ॥కృప॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 158. నన్ను నీలో బ్రతుకనీ

4 vol

ప. నన్ను నీలో నిత్యము బ్రతుకనీ ప్రభువా
నా ఇంటి దీపం యేసు కృపలో వెలుగనీ దేవా
॥నన్ను॥

1. నీ సన్నిధిలో నుండి త్రోసివేయకూ
నీ ఆత్మను నాలోనుండి తీసివేయకూ
నీవులేని ఒక్క క్షణము బ్రతుకలేను యేసయ్యా
॥నన్ను॥

2. నీ రూపము నా కన్నులలో కదలనీ యేసయ్యా
నీ నామం నా హృదయంలో మెదలనీ యేసయ్యా
ఆకలైన దాహమైన నీవు ఉంటే చాలయ్యా
॥నన్ను॥

3. నీవుగాక నాకిలలో ఎవరు ఉన్నారేసయ్యా
నీవు నాకు ఉండగా ఏది అక్కరలేదయ్యా
నీవు లేని ఒక్క క్షణము బ్రతకలేను యేసయ్యా
॥నన్ను॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం సుధాకర్

# 159. నా కాపరి మంచి

4 vol

ప. నా కాపరి మంచి కాపరి
నా కొరకు ప్రాణమిచ్చిన నా కాపరి
యేసు నా కాపరి - మంచి నా కాపరి
॥నా కాపరి॥

1. కొండలలో కోనలలో నన్ను గాచెను
అడవులలో ఎడారులలో నన్ను బ్రోచెను
పచ్చికగల చోట్ల నన్ను చేర్చెను
శాంతి జలములతో సేద దీర్చెను
॥నా కాపరి॥

2. కలిమిలో లేమిలో కరుణ జూపెను
వ్యాధులలో బాధలలో బాగు చేసెను
నూనెతో నా తలను అభిషేకించెను
శాశ్వత కృపలో నన్ను జేర్చెను
॥నా కాపరి॥

3. పగటిలో రాత్రిలో నాతో నుండెను
సుడిగాలిలో జడివానలో తన ఒడిలో దాచెను
నాకు ముందుగా నా తండ్రీ నడిచెను
తన అడుగులలో నన్ను నడిపించెను
॥నా కాపరి॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం ఏసన్న**

# 160. ఎవరున్నారు

4 vol

ప. ఎవరున్నారు యేసయ్యా నన్ను ప్రేమించువారు
ఎవరులేరు యేసయ్యా నీవలె ప్రేమించువారు
నీవే నా ప్రాణదాతవు - నీవే నా ప్రేమమూర్తివి
॥ఎవరు॥

1. పుట్టినాడే మట్టిమీద పారవేయబడితినయ్యా
రక్తములోన పొర్లుచుంటి జాలి చూపిన వారేలేరు
ఆ రక్తములో పొర్లుచున్న నన్ను ప్రేమించి బ్రతికించినావే
॥ఎవరు॥

2. దారి తెలియక తిరుగుచుంటి దారి చూపిన వారేలేరు
దిక్కుతోచక కుములుచుంటి దయను చూపినవారేలేరు
దారి తెలియక తిరుగుచున్న నన్ను వెదికి రక్షించినావే
॥ఎవరు॥

3. నన్ను ప్రేమింపగా నీ ప్రాణమునే దానముగా చేసినావు
ఇంతగా నన్ను ప్రేమించుటకు కారణమేమో తెలియదు దేవా
అధముడనైన నన్ను నీవు ప్రథమునిగా చేసినావే
॥ఎవరు॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 161. నీవే నా జీవిత రథసారథి

3 vol

ప. నీవే నా జీవిత రథసారథి
నీవే నా జీవన ఆధారము
ఇమ్మానుయేలువు నీవే ఇమ్మానుయేలువు నీవే
ఇమ్మానుయేలువు నీవే - నా ఇమ్మానుయేలువు నీవే(2)
॥నీవే॥

1. అగ్ని కెరటాలలో
నేను నడచినను
జ్వాలలే నన్ను కాల్చజాలవు
నీవు నాకు - తోడుండగా ॥నీవే॥

2. నా చేతి పనులన్నిటిలో
నాకు తోడైతివే
నీ చేతినీడలో
నన్ను దాచి కాచితివే ॥నీవే॥

3. నా ఆపదలన్నిటిలో
నన్ను ఆదుకొంటివే
నా ఆశ్రయ దుర్గమై
నా ఆశలన్నియు తీర్చితివే ॥నీవే॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 162. యెహోవాను స్తుతియించుడి

3 vol

ప. యెహోవాను స్తుతియించుడి
నీవున్న చోటున నేనుంటాననినా
మన ప్రభువును కీర్తించుడి
ఆహా... హహా... ఆహా... హహా... హల్లెలూయా
హల్లెలూయా... హల్లెలూయా... హల్లెలూయా...
॥యెహోవాను॥

1. నీ మోకాళ్లూంచి ప్రార్థించుము
యేసయ్య సన్నిధిలో
అడుగుడి మీకు ఇవ్వబడును
వెదకుడి మీకు దొరకబడును ॥యెహోవాను॥

2. దేవా నా హృదయం నిబ్బరముగా నున్నది
కొనియాడి పాడి స్తుతియించెదనయ్యా
ఓ యేసయ్యా నా హృదయమందు
నివసించు నిరతం నా రక్షకా ॥యెహోవాను॥

3. వెలుగైన యేసుతో నీ జీవితం
కలకాలము నివసింపుము
కష్టాల నుండి కన్నీళ్లనుండి
విడిపించి నిన్ను నడిపించును ॥యెహోవాను॥

రచన : బ్రదర్ అందనం శాంతవర్ధన్
స్వరపద కల్పన : బ్రదర్ అందనం సుధాకర్

# 163. నా ఘోర పాపానికై

ప. నా ఘోర పాపానికై ఏ నేరము ఎరుగనీ
యేసయ్యాకే మరణమా - యేసయ్యకే మరణమా
నా యేసయ్యకే మరణమా

3 vol

॥నా ఘోర॥

1. అరికాలు మొదలు తలవరకు
పాపాల గాయాలే నాలోనా
కల్లకపట మెరుగనీ యేసయ్యకు
ముళ్ళమకుటమే న్యాయమా

॥నా ఘోర॥

2. నా దోష శిక్షను భరియించుచూ
నలిగితివా సిలువలో గొర్రియపిల్లగా
నీ మోముపైన ఉమ్మివేయగా
నా రక్షణకై నోర్చితివా

॥నా ఘోర॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 164. మహిమ ఘనత ప్రభావముల్

3 vol

ప. మహిమ ఘనత ప్రభావముల్
మహిలో నీకే కల్గును గాక
మహిమ రాజా మా యేసు ప్రభువా
యుగయుగములకు - నీకే స్తోత్రం
తరతరములకు - నీకే స్తోత్రం ॥మహిమ॥

1. పరమునందు పరిశుద్ధ గణముల్
పుడమియందు - నరులెల్లరును
ఆకాశవాసుల్ - ఆయన దూతల్ ఆ... ఆ... ఆ...
ఆయనకే స్తుతి గానము చేయును ॥మహిమ॥

2. సూర్య చంద్రుల్ - నక్షత్రములన్నీ
ఆవిరి హిమము - అగ్ని తుఫాను
పంచ భూతముల్ - పర్వత శిఖరముల్ ఆ... ఆ... ఆ...
ఆయనకే స్తుతి గానము చేయును ॥మహిమ॥

3. తూర్పు నుండియు - పడమట నుండియు
ఉత్తర దక్షిణ దిశలనుండి
సర్వజీవుల్ - సకల ప్రాణుల్ ఆ... ఆ... ఆ...
ఆయనకే స్తుతి గానము చేయును ॥మహిమ॥

4. భూరాజులారా - సర్వాధిపతులారా
యౌవ్వనులారా - కన్యకలారా
జ్ఞానులారా - పరిశుద్ధులారా ఆ... ఆ... ఆ...
ఆయనకే స్తుతి గానము చేయుడి ॥మహిమ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సొలోమోన్**

# 165. అపారమైన నీ కృప

3
vol

ప. అపారమైన నీ కృపలో నన్ను దాయుము యేసయ్యా
అనురాగమైన నీ ప్రేమతో నన్ను కాయుము యేసయ్యా
ఈ కడవరి కాలములో - నే చెడిపోకుండగనూ
కరుణగల నీ కరములలో నన్ను దాయుము యేసయ్యా
॥అపారమైన॥

1. శోధనలో పడనీయకు
కీడునుండి తప్పించుము
అపరాధములను - క్షమియించుము
నీ కృపలో - నను స్థిరపరచుము ॥అపారమైన॥

2. నీ గుడిలోని - దీపములా
కల కాలము - వెలిగించుము
నీ ఒడిలోని - పసిపాపలా
లాలించి నన్ను - పాలించుము ॥అపారమైన॥

3. నాలోన - నీవుండుము
నీలోన - నను దాయుము
అడుగడుగున - నీ కనుపాపలా
కాపాడి - నన్ను - నడిపించుము ॥అపారమైన॥

రచన, స్వరపద కల్పన:
**బ్రదర్ అందనం సుధాకర్**

# 166. ఓదార్చెనే నీ కృప నన్ను

3 vol

ప. ఓదార్చెనే నీ కృప నన్ను
నా కన్నీళ్ళు కారుచున్న వేళలో
ఆదరించెనే నీ కృప నన్ను
నా హృదయం కృంగిన వేళలో
ఆదరించెనే - యేసయ్యా
నీ కృప నన్ను - నీ కృప నన్ను ॥ఓదార్చెనే॥

1. గాలి వాన చేతనే కొట్టబడితిని
ఆదరించెనే నీ కృప నన్ను
గుండె చెదరి కన్నీళ్ళు కారగా
ఓదార్చెనే నీ కృప నన్ను
నీలాంజనములతో నీ కృప నన్ను
నిర్మించి నీలో నిలిపెనే ॥ఓదార్చెనే॥

2. గాయాల చేతనే కృంగియుంటిని
స్వస్థపరచెనే నీ కృప నన్ను
గాఢాంధకారములో పడియుంటిని
వెలిగించెనే నీ కృప నన్ను
సూర్యకాంతములతో నీ కృప నన్ను
వెలిగించి నీలో నిలిపెనే ॥ఓదార్చెనే॥

3. రత్నాలతోనే నీ కృపయే
సరిహద్దులే నాకేర్పరచెనే
మాణిక్య మణులతో నీ కృపయే
నా కోట కొమ్ములనే స్థిరపరచెనే
సర్వోన్నతమైన నీ కృప వరములతో
సకల సమృద్ధితో నింపెనే ॥ఓదార్చెనే॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 167. నా కాపరి యేసయ్యా

3 vol

ప. నా కాపరి - యేసయ్యా
నా ఊపిరి - నీవయ్యా
నీవేనయ్యా - నీవేనయ్యా
నీవేనయ్యా - నీవేనయ్యా

॥నా కాపరి॥

1. నీ కనుపాపలా - కాచినావు
నీ కనుచూపులో దాచినావు
కునుకకుండా - నిదురించకుండా
నీ కృపలో - నడిపించినావు

॥నా కాపరి॥

2. నీ స్వరమే నాకు - వినిపించినావు
నీ కౌగిలిలో - చేర్చుకొన్నావు
విడువకుండా - ఎడబాయకుండా
నీ కృపతో - బ్రతికించినావు

॥నా కాపరి॥

రచన, స్వరపద కల్పన:
బ్రదర్ అందనం ఏసన్న

# 168. యేసయ్య తోడుండగా

3 vol

ప. యేసయ్య తోడుండగా
నాకేమి కొదువుండదు
కలవరపడను - కలత చెందను
కరుణామయుడే - నాకుండగా ॥యేసయ్య॥

1. కానాపురములో - కళ్యాణమందు
నీళ్లను ద్రాక్షా - రసముగ మార్చిన
అద్భుతకరుడు - నా యేసుడు
నాకు తోడైయుండగా ॥యేసయ్య॥

2. ఐదు రొట్టెలు - రెండు చేపలు
ఐదువేల మందికి పంచిన
ఆశ్చర్యకరుడు - నా యేసుడు
నాకు తోడై యుండగా ॥యేసయ్య॥

3. బేతనియలో - మరణమొందిన
లాజరునే- బ్రతికించె ప్రభువు
మహిమ రూపుడు - నా యేసుడు
నాకు తోడై యుండగా ॥యేసయ్య॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 169. ఇశ్రాయేలు దేవుడు

2 vol

ప. ఇశ్రాయేలు దేవుడు నన్ను పాలించువాడు
కునుకడు నిదురపోడు
నన్ను కాపాడువాడూ
నిన్న నేడు ఒకటిగా నున్నవాడు ఆ... ఆ...
॥ఇశ్రాయేలు॥

1. నా ప్రాణమును గాచినవాడు
నా పయణమును బ్రోచినవాడూ
నాకై ప్రాణము నిచ్చినవాడూ
నిన్న నేడు ఒకటిగా నున్నవాడు ఆ... ఆ...
॥ఇశ్రాయేలు॥

2. నా పాదమును నిలిపినవాడు
నా పక్షముగ నిలచినవాడు
నా కన్నీటిని తుడిచినవాడూ
నిన్న నేడు ఒకటిగా నున్నవాడు ఆ... ఆ...
॥ఇశ్రాయేలు॥

3. నా హృదయమును యెరిగినవాడు
నాకై రుధిరం కార్చినవాడు
నన్ను పిలచిన నా ప్రియుడూ
నిన్న నేడు ఒకటిగా నున్నవాడు ఆ... ఆ...
॥ఇశ్రాయేలు॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 170. ఎడబాయదు యేసయ్యా

2 vol

ప. ఎడబాయదు యేసయ్యా
నీ కృపయే నను ఏనాడూ
కుడి ఎడమలుగ నాకు తోడై
నన్ను నడిపించును
నన్ను నడిపించును ॥ఎడ॥

1. నమ్మిన వారె - నన్ను విడచిన
నా అనువారే - నన్ను మరచిన
యేసు కృప నన్ను ఎడబాయదులే
ఏ క్షణమైనా - ఏ దినమైనా ॥ఎడ॥

2. అవమానాలే - ఆవరించిన
ఆత్మీయులే నన్ను - అపహసించినా
యేసు కృప నన్ను ఎడబాయదులే
ఏ క్షణమైనా - ఏ దినమైనా ॥ఎడ॥

3. అగ్ని గుండములో నను వేసిననూ
సింహపు బోనులో నను త్రోసినను
యేసు కృప నన్ను ఎడబాయదులే
ఏ క్షణమైనా - ఏ దినమైనా ॥ఎడ॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం సుధాకర్

# 171. ఎందుకయ్యా నీకు

2 vol

ప. ఎందుకయ్యా నీకు ఇంత ప్రేమ నాపై
యేసయ్యా నా యేసయ్యా
బలియైతివే నాకై బలిపశువులా
॥ఎందు॥

1. కరుణా వాత్సల్యం కలిగిన నీ కృపను
కఠినాత్ముడనై కడద్రోయగా
కలుషితమైన నా పాపాలకై
కలువరి సిలువలో బలియైతివా ॥ఎందు॥

2. ప్రేమతో పంచిన నీ రుధిరంబును
ద్వేషముతోనే త్రోసి వేయగా
భరియింపరాని బాధలలోనా
బలియైతివే నాకై బలిపశువులా ॥ఎందు॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సొలోమోన్**

# 172. మానవా ఎక్కడికో

2
vol

ప. మానవా.....
ఎక్కడికో నీ పయనం
ఎందాక యేసును ఎరుగకుందువో
అందాక హృదయములో వేదన పడుచుందువు
॥మానవా॥

1. నీటి మీద బుడగలా కదలాడుచున్నావు
ఎపుడు ఆరిపోదువో ఎరుగకనే యున్నావు
దీపముండగానే ఇల్లు చక్క బెట్టుకో
ప్రాణముండగానే ప్రభుయేసుని నమ్ముకో ॥మానవా॥

2. ధనవంతుడవగుటకు ఆతుర పడుచున్నావు
ధనాపేక్ష సకలా కీడునకు మూలము
ఎవనికి చేజిక్కునో యెరుగకనే యున్నావు
ఎటుల వచ్చితివో నీవు అటులనే వెళ్లెదవు ॥మానవా॥

3. నీ అందమంతయు గడ్డిపూవ్వు లాంటిది
వాడిపోయి రాలును ఒక క్షణమందే
ఆత్మయే జీవింప జేయుచు వున్నది
ఆరాధించు ఆత్మతో ఆత్మయైనా దేవుని ॥మానవా॥

4. యేసయ్య సువార్త ఎన్ని సార్లు విన్నావు
మారుమనుస్సు పొందుటకు వాయిదా వేస్తున్నావు
మరణమెప్పుడు వచ్చునో ఎవనికి తెలియదులే
మరణము రాకమునుపె రక్షణ పొందుము ॥మానవా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 173. యేసయ్యా నీ కృపలన్

2 vol

ప. యేసయ్యా నీ కృపలన్ - ఏమని వర్ణింతునయ్యా
శాశ్వత ప్రేమతో - నన్ను ప్రేమించినావే
విడువక నాయెడ - నీదు కృప చూపినావే
॥యేసయ్యా॥

1. చీకటి బ్రతుకులలో
ఆకలి మంటలలో
నలిగెనే జీవితం
వెలిగించినది నీ కృపయే ॥యేసయ్యా॥

2. మరణపు ఛాయలలో
హృదయపు వేదనలో
కృంగినా - మనస్సునే
బలపరచినది - నీ కృపయే ॥యేసయ్యా॥

3. ఒంటరి వేళలో
కన్నీటి ధారలలో
చెదిరెనే - నా హృదయం
చేరదీసెనే - నీ కృపయే ॥యేసయ్యా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 174. స్తుతియించుమా

2 vol

ప. స్తుతియించుమా నా ప్రాణమా
కీర్తించుమా నా హృదయమా
యేసు చేసిన ఉపకారములన్
ఎన్నడూ మరువకుమా ॥స్తుతి॥

1. మట్టితోనే నిను రూపించి
తన పోలికగా నిర్మించెను
మహిమాత్మతోనే నిన్ను నింపి
మహిమ కిరీటం నీకిచ్చెను ॥స్తుతి॥

2. నీ దోషములన్నిటిని
క్షమియించెనుగా నా యేసుడు
నీ సంకటములన్నియు దీర్చి
సేదదీర్చెను నా యేసుడూ ॥స్తుతి॥

3. తల్లి గర్భములోన
రూపములేని నాడే
నిన్ను నేను యెరిగితిననియు
తన సేవకునిగా నిను జేసెను ॥స్తుతి॥

4. మహిమలోకం విడిచి
మానవునిగా జన్మించెను
మానవాళి రక్షణ కొరకై
మరణము గెలిచి మరి లేచెను ॥స్తుతి॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 175. దాచవా యేసయ్యా

2 vol

ప. దాచవా యేసయ్యా నీ కృపలో
అంతము వరకు నా జీవితాంతము వరకు
దాచవా యేసయ్యా నీ కృపలోనే దాచవా ॥దాచవా॥

1. అపవాది తంత్రములో అంధకారములో
నా దీపమే ఆరిపోకుండగనూ
అమర్త్యమైన ఆ కృపలో నన్ను దాచవా ॥దాచవా॥

2. అంత్య దినములలో అపాయ కాలములో
నా బ్రతుకే - శిథిలమై పోకుండగనూ
అక్షయమైన ఆ కృపలో నన్ను దాచవా ॥దాచవా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ పాల్ కృపానిధి**

# 176. యేసయ్యా ఓ యేసయ్యా

2 vol

ప. యేసయ్యా........ ఓ యేసయ్యా
నీవే నా రారాజవు
రానైయున్న మహారాజువు ॥యేసయ్యా॥

1. రాజ్యాలన్ని కూలిపోవును
రాజులందరు రాలిపోదురు
అంతములేనిది నీ రాజ్యము
శాశ్వతమైనది నీ పాలన ॥యేసయ్యా॥

2. భూమ్యాకాశము లయమై పోవును
సూర్య చంద్రులే చీకటికమ్మును
యుగయుగములకు ప్రభుడవు నీవే
తరతరములకు రాజువు నీవే ॥యేసయ్యా॥

3. నీ పాలనలో ఆవులు సింహాలు
పచ్చికమేయగా బాలుడు తోలును
లోకమంతయు యేసు కృపతో
నిండియుండును నీ పాలనలో ॥యేసయ్యా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 177. యేసు నీ కృప

1 vol

ప. యేసు నీ కృప నా జీవితం - చిగురింపజేసెను
ఆకువాడక కాపు మానక
అనుదినం ఫలియించును - 2
ఆహా... హల్లెలూయా కృపాసంపూర్ణుడా ॥యేసు॥

1. ఎండిపోతి ఏనాడో ఏదెను తోటలో
ఫలమునిచ్చె ఈనాడే కల్వరి కృపలో
నా అండగా నీవుండగా
నాకు ఆనందమే ॥యేసు॥

2. పచ్చని ఒలీవనై పరవసించి పాడెద
నిత్యము వికసించెద శాశ్వత కృపలో
సృష్టంతయు నా కొమ్మలు
నిన్నే స్తుతియించును ॥యేసు॥

3. యేసురాజా నీ కృపయే ఉన్నతమైనది
క్రీస్తురాజా నీ కృపయే శాశ్వతమైనది
నీ కృపలో నిరంతరం
నన్ను నడిపించుమా
నీ కృప... నీ కృప... నీ కృప... నీ కృప... ॥యేసు॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 178. స్తోత్రము చెల్లింతునయ్యా

1 vol

ప. స్తోత్రము చెల్లింతునయ్యా
నా స్తుతులకు పాత్రుడా - యేసయ్యా ॥స్తోత్రము॥

1. దరిలేని వాగును నేనై
దారి తప్పి పారుచుంటిని
నా దరి నీవై అద్దరి చేర్చిన... యేసయ్యా
పరిశుద్ధుడవు నీవయ్యా ॥స్తోత్రము॥

2. పందిరిలేని తీగను నేనై
పలువిధములుగా ప్రాకుచుంటిని
పరమున నుండి కల్వరిగిరిపై... యేసయ్యా
పందిరి వేసిన దేవుడవయ్యా ॥స్తోత్రము॥

3. ప్రార్థన తెలియని పాపిని నేనై
పక్షిలాగనే తిరుగుచుంటిని
సురక్షితముగా నీ సన్నిధిలోన... యేసయ్యా
కన్నీటి ప్రార్థన నేర్పితివయ్యా ॥స్తోత్రము॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 179. మరుచునా ఎన్నడైన నిన్ను

1 vol

ప. మరుచునా ఎన్నడైన నిన్ను
విడచునా ఏనాడైనా నిన్ను
నా యేసుడు - నా దేవుడు
నిన్ను ఎడబాయడు ఎన్నడూ
ఎడబాయడు ఎన్నడు ॥మరుచునా॥

1. చంటి బిడ్డను తల్లి మరచునా!
మరచిన గానీ మరువని దేవుడు
ఇశ్రాయేలును గాచువాడు
కునుకడు నిదురపోడు ॥మరుచునా॥

2. సింహాపు పిల్లలు లేమిగలవై
ఆకలితో అలమటించినా
తన భక్తులకు పక్షులచేత
ఆహారమును పంపిన దేవుడు ॥మరుచునా॥

3. పట్టబడెను పాపముచేత
రాళ్ళతో కొట్టి చంపబడుటకు
అట్టి పాపిని అమ్మని పిలిచి
ఆదరించి రక్షణ నిచ్చెను ॥మరుచునా॥

4. బలియాయెనుగా కలువరి సిలువలో
సకల మానవ రక్షణ కొరకై
మరణము గెలిచి తిరిగి లేచెను
మహిమలో నిన్ను చేర్చుట కొరకై ॥మరుచునా॥

రచన, స్వరపద కల్పన: బ్రదర్ అందనం సుధాకర్

# 180. కొండలలో - కోనలలో

1 vol

ప. కొండలలో కోనలలో
నా అండనీవయ్యా నా కోట నీవయ్యా
కష్టాలలో కన్నీళ్లలో
నా తోడు నీవయ్యా - నా నీడ నీవయ్యా
యేసయ్యా యేసయ్య యేసయ్య దయామయా
॥కొండలలో॥

1. దానియేలును సింహపు బోనులో
ఆదుకొన్న నాధుడవయ్య
అబెద్నగోలతో అగ్ని గుండములో
తోడైయున్న దేవుడవయ్యా
నాతో నీవు ఉన్నావయ్యా
నన్ను నీవు విడువవయ్యా ॥కొండలలో॥

2. మార్త మరియల ప్రార్థనలు విని
లాజరును బ్రతికించావయ్యా
హన్నా ప్రార్థన ఆలకించి
ఉన్నత సమూయేలు నిచ్చావయ్యా
ఈ దీనుని మొర ఆలకించి
పాపులనెల్లా మార్చవయ్యా ॥కొండలలో॥

3. పాపములతో చచ్చియుండగ
పరమును విడిచి వచ్చావయ్యా
పలుబాధలను పొంది సిలువలో
రక్తమునే చిందించావయ్యా
నీ రక్తముతో నన్ను కడిగి
పరిశుద్ధులతో చేర్చితివయ్యా ॥కొండలలో॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 181. నీ ఊట చోటున

1 vol

ప. నీ ఊట చోటున నను నాటినావు
నీ తోటలో నన్ను స్థిరపరచినావు
నీ సిలువ చాటునా నన్ను దాచినావు
నా రక్షణ ఆధారమా ॥నీ ఊట॥

1. చిగురించెనయ్యా నా - మోడు హృదయము
పరిమళించెనయ్యా నా - మనస్సు కమలము
ఫలము నిచ్చెనయ్యా నా - ఆత్మ కొమ్మలు
నా రక్షణా ఆధారమా ॥నీ ఊట॥

2. నా మనస్సు మకరంధం - స్తుతి గీతమే
నా హృదయ తైలం నీ - అభిషేకమే
నా ఆత్మ ఫల మధురం - ఆరాధనే
నా రక్షణా ఆధారమా ॥నీ ఊట॥

3. నా హృదయ తీగపైన - వీణ మ్రోగెనే
నా మనస్సు పువ్వులన్నీ - స్తుతులు పాడెనే
నా ఆత్మ కొమ్మలన్నీ - నాట్యమాడెనే
నా రక్షణా ఆధారమా ॥నీ ఊట॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 182. ఎదురు గాలికి నా నావా

1 vol

ప. ఎదురు గాలికి నా నావా
కదలీ కదలక సాగుచుండగా
కరుణామయా కనిపించితివి
కలవరమే తొలగించితివి
ఆహాహా....ఆహాహా... ॥ఎదురు॥

1. ఒంటరి పయనం ఏమౌనోయనీ
కంటనీటితో కలవరపడుచుంటీ
నా వెంటనే వున్నావూ
కంటిపాపలా గాచుచున్నావు ॥ఎదురు॥

2. అలల తాకిడికి అలసిపోతినీ
ఆవేదనతో అలమటించితినీ
నా యెదుటనే నిలిచావూ
ఆదరించి అద్దరి చేర్చావు ॥ఎదురు॥.

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 183. ఒక దినము నీ సన్నిధిలో

1 vol

ప. ఒక దినము నీ సన్నిధిలో -
గడుపుటే శ్రేష్టము
వేయినాళ్ల బ్రతుకుకన్నా - నీ సన్నిధానం
దేవా - ఎంత మధురము

॥ఒక॥

1. తోడులేని మాకు నీవు - సిలువ నీడ నిచ్చినావు
మోడులైనా మాదు బ్రతుకు - చిగిరింపజేసినావు
నీ జీవ ఊటలే - ఆత్మ ఫలము నిచ్చెను

॥ఒక॥

2. చెడినవారమైన మమ్ము - చేరదీసి బ్రోచినావు
పడిన మాదు గోతినుండి - పైకి లేవనెత్తినావు
నీ రెక్కల నీడలో - నిరతము వసియించెద ॥ఒక॥

3. మాదు చింతలన్ని దీర్చి - సిలువ శ్రమలు నొందినావు
నీదు చెంత మమ్ము చేర్చి - నిత్య శాంతి నిచ్చినావు
నీ ప్రేమ బాటలో - నిరతము నడిపించుమా

॥ఒక॥

4. పిచ్చుకలకు దొరికె స్థలము ముచ్చట బలిపీఠమెదుట
వానకోవెలకును దొరికె - నీదు మందిరంబు స్థలము
నీ ఆవరణములో బ్రతుకుటే ధన్యము ॥ఒక॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 184. నను పిలిచిన నీ స్వరము

1 vol

ప. నను పిలిచిన నీ స్వరమున్
మరువలేను నా ప్రభువా
కొండ కోనలలో ఎండ వానలలో
కారు చీకటి వేళలో నన్ను విడువని నా దేవా
॥నను॥

1. పగలు ఎండ దెబ్బయినా
రాత్రి వెన్నెల దెబ్బయినా
తగులకుండా కాపాడినావు
తల్లి కన్న మిన్నయిన ప్రేమతో ॥నను॥

2. పగలు మేఘ స్థంబములో
రాత్రి అగ్ని స్థంబములో
ఇశ్రాయేలుకు నీవు తోడై
వాగ్ధాన భూమిలో చేర్చినావు ॥నను॥

3. నా తల్లి నన్ను మరచినా
ఎన్నడు నన్ను మరువని దేవా
కలకాలం నీ సిలువ నీడలో
సాక్షిగా నను నిలుపుము ప్రభువా ॥నను।

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం సుధాకర్

# 185. యేసయ్యా నా జీవిత నావకు

ప. యేసయ్యా నా జీవిత నావకు
నావికుడవు నీవేనయ్యా
నా గమ్యానికి
నాయకుడవు నీవేనయ్యా ॥యేసయ్యా॥

1. నడిపించగలవు - నా చెయ్యి పట్టుకొని
నడిసంద్రముపై - నా యేసయ్యా
నేను కోరుకొనిన ఆ రేవునకే
నన్ను నడిపించే నా యేసయ్యా
నాకు భయమేలనయ్యా
నాకు దిగులేలయ్యా ॥యేసయ్యా॥

2. గాలి తుఫానును - గద్దించి నీవు
నిమ్మళ పరిచే - నా యేసయ్యా
నేను నడువ వలసినా మార్గము ఏదో
నాకుపదేశించే నా యేసయ్యా
నాకు కలతేలనయ్యా
నాకు కలవర మేలనయ్యా ॥యేసయ్యా॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 186. ఎందుకో నీకు

ప. ఎందుకో నీకు ఈ పేదవానిపై
ఇంత ప్రేమ యేసయ్యా
ఎందుకో నీకు ఈ పామరునిపై
ఇంత కరుణ యేసయ్యా

॥ఎందుకో॥

1. ఏమి చూసి నన్ను - ప్రేమించినావయ్యా
ఏమి లేనివాడను - వెట్టివాడనయ్యా
ఏమి ఇచ్చి ఋణం - తీర్చుకోగలనయ్యా

॥ఎందుకో॥

2. పేదవాని ఇంటికి - నడిచివచ్చినావయ్యా
నీ ప్రేమనంతయూ -పంచి పెట్టినావయ్యా
ఎంత కరుణ శీలివయ్యా -
ఎంత దయా మూర్తివయ్యా

॥ఎందుకో॥

రచన, స్వరపద కల్పన:
**బ్రదర్ అందనం సుధాకర్**

# 187. అది కల్వరి పురము

ప. అది కల్వరి పురము -క్రీస్తేసు ప్రాణత్యాగ స్థలము
అది గొల్గొతా కొండ - క్రీస్తు శిలువ సందేశమున్నది
॥అది॥

1. గెత్సెమనె తోటయది
క్రీస్తేసు చివరి ప్రార్థనిచటే
చిందించెనె రక్తధారలు
అప్పగించెనె యూదా ఇచట ॥అది॥

2. ప్రేతోర్యరాజమందిరం
క్రీస్తేసు బంధింపబడెను
దూషించిరి - కొరడాలతో కొట్టిరి
మోము మీద ఉమ్మివేసిరి ॥అది॥

3. కపాలమనబడిన స్థలము
సిలువలో క్రీస్తేసు అదిగో
కాళ్ళలో చేతుల్లో గాయాలు పొందె
తలమీద ముళ్ళకిరీటం ॥అది॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సొలొమోన్**

# 188. కుమ్మరించు ఆత్మాభిషేకము

ప. కుమ్మరించు ఆత్మాభిషేకము
కుమ్మరించు పరిశుద్ధాత్మ అభిషేకము
హల్లేలూయా - మా యేసయ్యా
హల్లేలూయా - మా యేసయ్యా ॥కుమ్మ॥

1. హోరేబు నందు నిలిచి
మోషేను నీవు పిలిచి
కుమ్మరించిన ఆత్మాభిషేకం
నేడు మాపై కుమ్మరించు ॥కుమ్మ॥

2. పెంతెకోస్తు పండుగనాడు
అపోస్తులందరిపైన
కుమ్మరించిన ఆత్మాభిషేకం
నేడు మాపై కుమ్మరించు ॥కుమ్మ॥

3. అంత్య దినములయందున
మనుష్యులందరిపైనా
కుమ్మరింతునని వాగ్దానము చేసిన
ఆత్మాభిషేకం కుమ్మరించు ॥కుమ్మ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 189. కలువరి గిరిలో

ప. కలవరి గిరిలో వ్రేలాడెను నా యేసుడు
సిలువ మ్రానులో బలియాయెను నా యేసుడు
యేసయ్యా నా హృదయారాధన నీవే
ఆరాధన స్తుతి ఆరాధన - సిలువ నాధుడా ఆరాధన
ఆరాధన స్తుతి ఆరాధన - ప్రాణ నాధుడా ఆరాధన
॥ఆరాధన॥

1. నా పాపభారం మోసి - ఘోరమైన శిక్ష పొందెను
నా దోష క్రియలందు నిలిచి - తానే నలిగిపోయెను
బాధింపబడియు బదులు పలుకలేదు
నా కోసమే యేసు నా కోసమే ॥ఆరాధన॥

2. నా శాపమంత బాపి - సిలువలో వ్రేలాడెను
నా రోగములందు నిలిచి - తానే స్వస్థపరచెను
దౌర్జన్యము నొందియు నోరు తెరువలేదు
నా కోసమే యేసు నా కోసమే ॥ఆరాధన॥

3. నా స్థాన మందు నిలిచి - అన్యాయపు తీర్పుపొందెను
నా నేరములన్ భరించి తానే గాయపరచబడెను
వ్యసనక్రాంతుడై తృణీకరింపబడెను
నా కోసమే - యేసు నా కోసమే ॥ఆరాధన॥

రచన, స్వరపద కల్పన:

**బ్రదర్ అందనం మనోహర్**

# 190. నా ప్రభువా నా ప్రభువా

ప. నా ప్రభువా నా ప్రభువా
నిన్నే ఆరాధింతున్ నీ కొరకే జీవింతును
॥నా ప్రభువా॥

1. అమూల్యమైన నీ రక్తము - ఆదరణనిచ్చే నీ రక్తము
అపరాధినైన నన్ను కడిగి - నిరపరాధిగా నన్ను మార్చెనే
నన్ను కడిగెనే యేసురక్తము
నన్ను మార్చెనే యేసు రక్తము
॥నా ప్రభువా॥

2. నిర్దోషమైన నీ రక్తము - నిష్కళంకమైన నీ రక్తము
దోషినైన నన్ను కడిగి - నిర్దోషిగా నన్ను మార్చెనే
నన్ను కడిగినే యేసురక్తము
నన్ను మార్చెనే యేసు రక్తము
॥నా ప్రభువా॥

3. పరిశుద్ధమైన నీ రక్తము - పావనమైన నీ రక్తము
పాపినైన నన్ను కడిగి - పరిశుద్ధునిగా నన్ను మార్చెనే
నన్ను కడిగినే యేసురక్తము
నన్ను మార్చెనే యేసు రక్తము
॥నా ప్రభువా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం మనోహర్**

# 191. నీవాడనే యేసయ్యా

ప.	నీవాడనే యేసయ్యా
నేను నీవాడనే యేసయ్యా
నిరతము నన్ను ఏలుకొనుమా
నీ రాకడకై వేచియుందునూ.... ॥నీ వాడనే॥

1.	నా కృప నీకు చాలునంటివే
నా కృప నిన్ను విడువదంటివే
తల్లి మరిచినా - తండ్రి విడిచినా
నేను నిన్ను విడువనంటివే ॥నీ వాడనే॥

2.	నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తు
చావైతే నా కెంతో లాభం
మరణమైనా జీవమైనా
నీ నుండి నను వేరుచేయకు ॥నీ వాడనే॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం మనోహర్**

# 192. నా ప్రభువా యేసయ్యా

ప. నా ప్రభువా యేసయ్యా
నిత్యము నీ సన్నిధిలో నేను పచ్చని ఒలీవనై
నీతోనే జీవించెదా నేను నీలోనే ఫలియించెదా
నీతోనే ..నీలోనే...నేను జీవించి ఫలియించెదా

॥నా ప్రభువా॥

1. నిందల అవమాన వలయాలలో
కన్నీటి వేదన రోదనలో
కరుణించిన యేసుకృపయే
నన్ను పిలిచి బలపరచెనే

॥నా ప్రభువా॥

2. నిరుపేద చీకటి వలయాలలో
ఆకలి బాధ ఆవేదనలో
ఆదరించిన యేసుకృపయే
నాలో నిలిచి నడపించెనే

॥నా ప్రభువా॥

3. మరణ రోగ వ్యాధి వలయాలలో
మతి స్థితి లేని వేళలో
మితిలేని యేసుకృపయే
నన్ను పిలిచి స్వస్థపరచెనే ॥నా ప్రభువా॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం ఏసన్న

# 193. ఆదరణకర్త

ప. ఆదరణకర్త నా పరిశుద్ధాత్ముడా
నా అంతరంగములో - ఆనంద సంగీతమై
నా ఆరాధన నీవే - నా ఆరాధనీయుడా ॥ఆదరణ॥

1. నీ దీర్ఘ శాంతమే నీసేవకై పిలిచెనే
నీ దయాదాక్షిణ్యమే నీ రెక్కల క్రింద దాచెనే
నా ఆరాధన నీవే - నా ఆరాధన నీవే ॥ఆదరణ॥

2. నీ కరుణ వాత్సల్యమే ఆత్మాభిషేకమై
నీకృపా కనికరాలే నా ఆశలన్నీ తీర్చెనే
నా ఆరాధన నీవే - నా ఆరాధన నీవే ॥ఆదరణ॥

3. నీ స్వరూప దర్శనమే - నా జీవితం మార్చెనే
నీ అడుగు జాడలే - నన్ను నడిపించుచున్నవి
నా ఆరాధన నీవే - నా ఆరాధన నీవే ॥ఆదరణ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం ఏసన్న**

# 194. యేసయ్యా ఆ.. ఆ..

ప. యేసయ్యా ఆ.. ఆ..
నీవే నా ఆశ్రయమయ్యా
యేసయ్యా ఆ.. ఆ..
నీవే నా ఆధారము

అ.ప. నీకే స్తుతి పాడెదన్
నిన్నే కీర్తించెదన్ ॥ ॥

1. ఆరిపోయిన నా దీపమును
వెలుగైన నీవు వెలిగించినావు
అన్యజనులకు వెలుగా నుండుటకై
నీ సాక్షిగా వెలిగించుచున్నావు

2. పగిలిపోయిన ఈ పాత్రను
పరమ కుమ్మరివై సరిచేసినావు
యుక్తమైన పాత్రగా నన్ను నీవు మలిచి
ఆశీర్వాదముగా వాడుచున్నావు

3. నిస్సారమైన నా జీవితమును
మంచి వ్యవసాయకుడై సాగు చేసినావు
నీ రక్తముతో నన్ను తడికట్టినావు
నూరంతల ఫలములతో నడుపుచున్నావు

రచన, స్వరపద కల్పన:

**సిస్టర్ అందనం మేరీ సౌమ్య**

# 195. నా పూర్ణ హృదయముతో

ప. నా పూర్ణ హృదయముతో స్తుతియించెద
నా పూర్ణ మనస్సుతో కీర్తించెద
నా జీవితం నీ సేవలో
స్తుతియించెద నా యేసయ్యా
నా యేసయ్య నా యేసయ్య ॥నా పూర్ణ॥

1. చీకటి నా జీవితములో
వెలుగిచ్చిన యేసయ్యతో
నే సాగి వెళ్లెదను
సీయోను శిఖరమునకు ॥నా పూర్ణ॥

2. ఎడారి నాప్రయాణములో
ఎదురైనా యేసయ్యతో
నే సాగి వెళ్లెదను
సువార్త ప్రకటించుచు ॥నా పూర్ణ॥

రచన, స్వరపద కల్పన :
బ్రదర్ అందనం ఏసన్న

# 196. ఆశ్చర్యకరుడా

ప. ఆశ్చర్యకరుడా - యేసయ్యా
అనుదినం నీ - వాత్సల్యమును
నాపై కురిపించుచున్న - కృపామయుడా

అ.ప. ఆరాధనా...నీకే ఆరాధనా
ఆరాధనా...మహిమ ఆరాధనా

1. శోధన కాలములన్నిటిలో
ఆదరించిన ఆత్మస్వరూపుడా
కడవరి కాలములో
కాచుచున్న కరుణామయుడా
॥ఆరాధనా॥

2. ఆపత్కాలములన్నిటిలో
ఆదుకొనుచున్న అభిషిక్తుడా
సదా కాలము
నాతోవున్న మహనీయుడా ॥ఆరాధనా॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**

# 197. నన్ను నింపుమయా

ప. నన్ను నింపుమయా - నీ ఆత్మ వరములతో
నన్ను తడుపుమయా - నీ ఆత్మ వర్షములో
హల్లెలూయా - మా యేసయ్యా
ఆరాధింతుము - మా యేసయ్యా

1. బలమైన నీ ఆత్మతో
నన్ను నింపుమయా
బలహీనతలు తొలగించుమయా
నీ బలముతో నింపుమయా ॥ నన్ను ॥

2. కృపగల నీ ఆత్మతో
నన్ను నింపుమయా
శోధనలన్నియు తరలించుమయా
నీ కృపతో నింపుమయా ॥ నన్ను ॥

3. మహిమగల నీ ఆత్మతో
నన్ను నింపుమయా
వేదనలన్నియు తొలగించుమయా
నీ మహిమతో నింపుమయా

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం మనోహర్**

# 198. భూలోకమా ఆకాశమా

ప. భూలోకమా ఆకాశమా
నా జీవిత చరితం మీకు తెలియును
బాల్యదశ నాటినుండి బ్రతికిన బ్రతుకంత
భద్రముగా ముద్రింపగా యున్నారుగా...
॥భూలోకమా॥

1. ఎవరు చూడలేదని ఏమేమో చేసితిని
మీరిరువురు చూస్తున్నారని కానక
కఠినాత్ముడను నేను కామాంధుడను నేను
కరుణించుమని నన్ను యేసయ్యకు తెలుపుడి
॥భూలోకమా॥

2. లెక్కలేని పాపములు ఒక్కొక్కటి కావులే
సముద్రములో ఇసుక కన్న తక్కువేమి లేవులే
ఒక్కసారి మనసు మారి ప్రభుకృప లో చేరానని
మరణము తొలగించిన యేసయ్యకు తెలుపుడి
॥భూలోకమా॥

3. నింగినేల మీరై యేసయ్యకు లోబడగా
తిరుగుబాట చేసిన వాడను నేనేగా
సిలువపైన నా కొరకు విజ్ఞాపన చేసిన
కరుణగల యేసు కృపలో కలకాలం నిలుపుడి
॥భూలోకమా॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సుధాకర్**

# 199. నన్ను నీవలె మార్చితివి

ప. నన్ను నీవలె మార్చితివి
నీ కొరకే ప్రతిష్టించితివి
నీలో నన్ను జీవింపజేసి
నీ రూపమునే నాకిచ్చితివి ॥నన్ను॥

1. ఎడారిలాంటి నా బ్రతుకుపై
ప్రవహింపజేసితివి జీవజలముల్
ఎండిన నాదు బ్రతుకును
చిగిరింపజేసి పోషించితివి ॥నన్ను॥

2. నీ యందు నేను నిలుచునట్లు
నీవే నిలిచితివి ఆ సిల్వలో
ఘోర పాపినైన నా కొరకు
చిందించినావు నీ రక్తము ॥నన్ను॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సాలోమోన్**

# 200. కృప చాలును

ప. కృప చాలును - నీ కృప చాలును
కృప గల రాజా యేసయ్యా
నీ కృప లేనిదే బ్రతుకలేను

1. ఆకర్షించెను నీ కృప
ఆదరించెను నీ కృప
ఆశలు పెంచెనే నీ కృప
ఆధారం నీ కృప ॥ కృప ॥

2. మరువనన్నది నీ కృప
విడువనన్నది నీ కృప
మనసు దోచెనే కృప
అతి మధురం నీ కృప ॥ కృప ॥

3. విమోచించెను నీ కృప
విస్తరించెను నీ కృప
విందులు చేసెనే నీ కృప
విశ్వ రక్షణ నీ కృప ॥ కృప ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం మనోహర్**

# 201. యేసయ్యా నా ప్రాణ నాధుడు

ప. యేసయ్యా నా ప్రాణ నాధుడు
యేసయ్యా నా సిలువ నాధుడు
ద్వేషించినా ప్రేమించెను
సిలువేసినా క్షమించెను

1. నా పాపమున్ పరిహారించెను
నా పాప భారం మోసినాడు
పాపుల కొరకై ప్రాణమర్పించెను
ఇదే ఇదే యేసు ప్రేమ

2. నా దోషములను లెక్కించలేదు
నా దోష శిక్షను భరియించెను
దోషుల కొరకై ధారపోసెను
ఇదే ఇదే సిలువ ప్రేమ

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం మనోహర్**

# 202. అభిషేకించును నా దేవుడు

ప. అభిషేకించును నా దేవుడు
ఆత్మతో నింపును నా దేవుడు
సర్వసత్యములో నడిపించును
సర్వశక్తితో నింపును

1. దేవుని పొదలో మండిన ఆత్మ
ఇప్పుడే నీలో మండును గాక !
పరిశుద్ధాత్మ నిన్ను దర్శించును
పరిశుద్ధాత్మ నిన్ను రక్షించును ॥అభిషేకించు॥

2. అపోస్తులులపై దిగిన ఆత్మ
ఇప్పుడే నీపై దిగును గాక !
పరిశుద్ధాత్మ నిన్ను వెలిగించును
పరిశుద్ధాత్మ వరములు పొందుము ॥అభిషేకించు॥

3. మేడ గదిలో నిండిన ఆత్మ
ఇప్పుడే నీలో నిండును గాక !
పరిశుద్ధాత్మలో ఆనందించుము
పరిశుద్ధాత్మలో పరవసించుము ॥అభిషేకించు॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం మనోహర్**

# 203. నా శరీరం నా ఆత్మ నీకే

ప. నా శరీరం నా ఆత్మ నీకే సమర్పణ
నా మనస్సు నా హృదయం నీకే సమర్పణ
నా ప్రాణం నా జీవం నీకే సమర్పణ
నీకే సమర్పణ... నీకే సమర్పణ...

1. నా దోష క్రియలన్నియూ
నీవే భరియించినావు
నా అతిక్రమములకై
నీవే నలిగిపోయావు
కొరడా దెబ్బలనే భరియించినావు
సిలువలో నీవు బలియైనావు (2) ॥ నా శరీరం ॥

2. నా పాపముల కొరకై
బంధింపబడినావు
నా వ్యసనములన్నింటికై
బాధింపబడినావు
ముళ్ళ కిరీటమును ధరియించినావు
తులువల మధ్యలో వ్రేలాడినావు (2) ॥ నా శరీరం ॥

రచన, స్వరపద కల్పన :

**బ్రదర్ అందనం సొలోమోన్**

## 204. యేసుకృప ఎంతో

ప. యేసుకృప ఎంతో మధురమైనది
యేసుకృప ఎంతో శ్రేష్టమైనది
॥ యేసుకృప ॥

1. అంధుల కన్నులను వెలిగించుచున్నది
అంధకారమునే తొలగించుచున్నది
అందరి బంధకాలను - విడుదల చేయుచున్నది
అందుకో సోదరా - అందుకో సోదరీ
ఆరిపోని అమరజ్యోతి - యేసయ్య కృపనందుకో
॥ యేసుకృప ॥

2. పాపుల నందరిని క్షమియించుచున్నది
రోగులందరినీ స్వస్థపరచుచున్నది
పక్షపాతమేమియు లేనిది -
ప్రభువైన యేసయ్య నీ కృప
అందుకో సోదరా అందుకో సోదరీ
ఆరిపోని అమరజ్యోతి - యేసయ్య కృపనందుకో
॥ యేసుకృప ॥

రచన, స్వరపద కల్పన :
**బ్రదర్ అందనం సుధాకర్**